ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక



'అలల నురుగు'


23-3-49 ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY వెల 4 అణాలు






పశు ప్రదర్శన సందర్భంలో ఉపన్యాసములు చేసిన మోతే[illegible], [illegible]. రామకృష్ణారావు గార్లు.

గత ఆదివారం ఢిల్లీలో ఆహారశాఖ మంత్రి [illegible] అధ్యక్షతను జరిగిన అఖిల భారతీయ ప్రదర్శనం సందర్భంలో దర్శించిన [illegible], చైనా రాయబారిలో దంపతులు ఒకరకం గిత్తను పరిశీలిస్తున్న దృశ్యం.



పశ్చిమగోదావరి జిల్లా [illegible]పురంలో జరిగిన పశు ప్రదర్శనంలో ప్రథమ బహుమానము పొందిన గిత్త.

గోపన్నపాలెంలో జరిగిన పశ్చిమగోదావరి జిల్లా పశుప్రదర్శనంలో ప్రథమ బహుమతి అందుకొన్న ఎడ్లజత. (స్వ. వి.) →




ప్రపంచ పశు సంపద

ఇంగ్లండ్ రాయల్ కౌం[illegible] వ్యవసాయ ప్రదర్శనంలో ప్రథమ బహుమానము నందుకొన్న "వి[illegible] లక్" అన్న వృషభము.





గోపన్న పాలెంలో క్రిందటి నెల 21 తేదీన జరిగిన ప. గోదావరి జిల్లా పశుప్రదర్శనంలో ప్రథమ బహుమతి నందుకొనిన వృషభరాజము.



గుంటూరు హిందూకళాశాల వసతిగృహములో నివసించుచున్న రాయలసీమ విద్యార్థులు శ్రీ నాగయ్యగారికి సన్మానపత్రము సమర్పించి, తేనీటి విందు ఏర్పాటుచేసినప్పటి దృశ్యము.



[illegible] ఆర్థికసంఘము (ఎకనమిక్ కమిటీ) [illegible] అంతంలో [illegible]లో స్వాగత మందుకొన్నప్పటి [illegible]. ఇండియా ప్రభుత్వం తరఫున [illegible] గారు [illegible].

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా రు. 12-0-0

విడిపత్రిక అణాలు 0-4-0

ప్రతిబుధవారమున ప్రకటింపబడును


సంపుటము 41

సంచిక 27

ఒరు లేయవి యొనరించిన నరవర! యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మ పథముల కెల్లన్.(మహాభారతము)

Founder : K. NAGESWARA RAO

సర్వధారి సంవత్సర ఫాల్గున బహుళ నవమి బుధవారము



పెలోరస్

అబర్డీన్ వృషభరాజము "పెలోరస్". ఈజాతిని వృద్ధిచేయటానికై ఇప్పుడీ వృషభాన్ని ఆర్జెంటీనా పంపారు.

ఆంధ్రపత్రిక

1949-వ సం॥ మార్చినెల 23-వ తేది బుధవారము

ద్విభాషాప్రాంతంలో తెలుగువిద్య

ఆంధ్రరాష్ట్రవాంఛ నాయకుల ప్రచారసాధనముగానే మిగిలినది తప్ప, ఆంధ్రప్రజల అభీష్టము సిద్ధించు సమయ మింకను అట్లే వాయిదా పడుచున్నది. ఈ కాలములోగా మద్రాసు మంత్రులు ఆంధ్రరాష్ట్ర మని విభజనయే సాగించిన ప్రమాదము రాగలదను నెహ్రూ, పటేలుల భయమును, యధార్థ మొనరించుటకు కావలసిన వాతావరణ మంతయు కల్పించుచున్నారు రాష్ట్రములు సిద్ధించినను ద్విభాషాప్రాంతము లట్లే యుండక తప్పదు ఆ ద్విభాషా ప్రాంతములలో మద్రాసు మంత్రివర్గము ముందెట్టి విధానము లవలంబించగలదో వాటికి ఈ రెండేండ్లబట్టి విద్య, పునర్నిర్మాణ కార్యక్రమములు, ప్రాజెక్టులు, మొదలైన విషయములలో మద్రాసు మంత్రివర్గము అవలంబించుచు వచ్చిన విధానములే వరవడియై నిలచిపోయిన, రాష్ట్ర ప్రజలలో అశాంతికి వలసిన విషబీజములను, ముందువెనుక లాలోచించుకొను ఓపికయేని లేక, వెదజల్లినవారవుదురు

చెన్నపట్నము, తెలుగువారిదో, అరవవారిదో తేలుట యెట్లున్నను, తేలిన తర్వాత మైనారిటీ అనుటకెంత మాత్రము ఆస్కారము లేని, ఒక విస్తృత భాషా సంఘము ఇక్కడ స్థిరనివాస మేర్పరచుకొనియుండక తప్పదు. వీరిదైనను వారిదైనను, 5 లక్షలమంది, తెలుగువారో, తమిళులో రెండవవారి ప్రాంతమున నుండక తప్పదు. అట్టితరి, ప్రాంతీయభాష పేరిట, చిత్తూరు, చెంగల్పట్టు, చెన్నపట్నం జిల్లాలలో, విద్యామంత్రి గత మూడేండ్లుగా అవలంబించుచు వచ్చిన విధానమే, ఆనాటి ప్రభుత్వముకూడ అవలంబించిన, శతాబ్దములుగా నీ ప్రాంతముల భాషాభేదము లేక సంఘసామరస్యముతో నున్న ప్రజను, బలవంతముగ ఇట్టి విషమవిధానములవలన చీల్చివైచి ఎడతెగని విద్వేషములతో సతమతమయి పీడితు లగునట్లు చేసినవారగుదురు విద్యామంత్రి అవలంబించిన సంకుచిత విధానములు, తాత్కాలికముగ ఆంధ్రుల కపకారము లట్లు కనపడినను, అట్టి అపకారవేదనతో స్థిరనివాసులై ఇచటనే యుండవలసిన 5 లక్షల ఆంధ్రులతో సామరస్యము సడలి తమిళులకును, అంతకన్న దీర్ఘాపచారముగనే పరిణమింపగలదు 12 తెలుగు విద్యాపాఠశాలలను, ప్రాథమిక, తదనంతర విద్యాభ్యాసములకు ప్రాతిపదికలైనవానిని, ఎత్తివేయుటలో, విద్యామంత్రి, తెలుగుల కపకారము చేసి, అకారణముగ తమిళు లందరిపై వారి కీర్ష్య గల్గించెను తప్ప, తమిళులకు చేసిన ఉపకార మేదియు లేదు.

రాష్ట్ర ద్విభాషా ప్రాంతములలో, తెలుగు పాఠశాలలు మూసివేయుటయందును, తెలుగు బోధనా సౌకర్యములు తొలగించుటయందును విద్యామంత్రి ఉద్దేశపూర్వకముగ, విపరీతముగ ప్రవర్తించుచుండె నని ఇదివరకనేకమారులు విమర్శనలు వచ్చినవి కాని ఎప్పటికప్పుడు విద్యామంత్రి తనయందే కల్మషము లేదనియు, అట్టి అపోహ కెట్టి ఆస్కారముకు లేదనియు ప్రత్యుత్తర మిచ్చుచువచ్చెను కాని గత గురువారమునాడు సత్యనారాయణరాజుగారి ప్రశ్న కిచ్చిన సమాధానములో, బయల్పడిన సత్యములు ఆ నిష్కల్మషత్వముతో పొంతకుదురునవిగ లేవు 1946 ఏప్రిల్నుండి చెన్నపట్నంలో రెండు ప్రాథమిక పాఠశాలలు ఎత్తివేయబడినవి. చిత్తూరులో ప్రారంభింపబడిన 7 సెకండరీ పాఠశాలలు, 123 ప్రాథమిక పాఠశాలలలో, 99 మూసివేయబడినవి ఈ లెక్కలు ప్రచారకు లెవరో కాక, విద్యామంత్రియే స్వయముగ తెల్పవలసివచ్చుట విద్యామంత్రినే నిశ్చేష్టునిగ చేసియుండక తప్పదు

చెన్నపట్నము పాఠశాలలో తెలుగు బోధన దాంతయదే నిలువనీడలేక నశించుచున్నది తప్ప, ప్రభుత్వము ఉద్దేశపూర్వకముగ తగ్గించుచున్న దనుటకు ఎంతమాత్రము ఆస్కారము లేదనుచు విద్యామంత్రి వాదించుచు వచ్చెను. కాని ఈ లెక్కలు బయటపెట్టిననాటి సభాసమావేశములోనే, ఆ విషయములో కూడ ప్రభుత్వము తరఫున తన అభిప్రాయ మెట్లున్నదో మంత్రిగారు వివరించిరి.

“చెన్నపట్నంలో పెట్టిన బి టి కోర్సు మోడల్ స్కూళ్లలో తమిళమే పెట్టి తమిళేతరులకు స్థానము లేకుండ చేసిన సంగతి మంత్రిగారెరుగుదురా ?” అన్న ప్రశ్నకు, “తెలుగువారికి రాజమహేంద్రవరములో స్కూలు ఉన్నది” అన్న సమాధాన మొసంగిరి. శ్రీ అవినాశలింగంగారను వ్యక్తి “మద్రాసు తమిళులదే, ఇక్కడ తెలుగువారు చదువుకొన నక్కరలే”దని అభిప్రాయపడినను కొరత లేదు మద్రాసు విషయమున ఆయన భావములు ఆయన తన స్వాంతమున కుంచుకొనవచ్చును కాని అవిభక్తముగా ఉన్న స్థితిలోని మద్రాసు రాష్ట్రమున కంతకు ప్రభుత్వమైన ప్రభుత్వములోని విద్యామంత్రి, “సంకుచితకుల, భాషా, వర్గ, ద్వేషము లేమాత్రము పనికిరా”వను ఆదర్శముతో, నినాదముతో అధికారములోనికి వచ్చిన కాంగ్రెస్ మంత్రివర్గములోని మంత్రి, కాంగ్రెస్ ఆదర్శములకు విరుద్ధముగ, భాషా విభేద మనస్కుడై, తన కలితమైన పట్టణసమస్యను, తానే పరిష్కరించి వైచిన నిబ్బరముతో, కేవలము ప్రజల దృష్టికి రాలేని ప్రభుత్వపు వ్యవహారపు చేతలలోనే కాక, ప్రభుత్వ శాసనసభలో అభిభాషణములలో కూడ వ్యవహరించి విహరించుట శోచనీయము

వెంకటస్వామినాయుడు కమిటీ ఏర్పడుటకే విద్యామంత్రి, అంతంతమాత్రము సుముఖుడుగా నుండెను ఆ కమిటీ నివేదికపట్లకూడ శాసనసభాసభ్యులకు చూపుటలోనూ, వారి ప్రశ్నలకు జవాబొసంగుటలోనూ అంతటి లక్ష్యమునూ, ఋజుత్వమునే చూపగలైను. నేటికీ కమిటీనివేదిక శాసనసభాసభ్యులకు వెల్లడి కాలేదు ఇది కేవలము సభ్యుల కీ విషయమున గల నిర్లక్ష్యమో, తాత్సారమో, లేక సభ్యులపట్ల మంత్రులకుగల ఆదరణయో, తెలుగు శాసనసభ్యులే గ్రహించుకోవలసియున్నది ఈ నివేదికలో సూచించినమాత్రముగానైన తెలుగు చదువుల విషయమై శాసనసభ్యులు శ్రద్ధ వహించి అమలుజరుపలేకపోయిన, ఈనాడు అనాలోచితముగ ప్రజకు జరుగుచున్న కీడును సరిదిద్దుకొనుటకు మరల కొన్ని దశాబ్దములు కూడ చాలకపోవచ్చును

అట్లాంటిక్ ఒడంబడిక

పశ్చిమ యూరప్, ఉత్తరఅమెరికా ప్రాంతాలలో ఏ దేశముపైనైననుసరియే దాడి జరిగినచో సమిష్టిగా ప్రతిఘటించుటకుగాను ఏడు దేశములు ఒక ఒడంబడిక చేసికొని మార్చి 17 వ తేదీన పత్రముపై సంతకము చేసినవి. ఈ ఒప్పందములో చేరుటకు ఆహ్వానింపబడిన నార్వే, డెన్మార్క్, ఐస్లండ్, ఇటలి దేశములుకూడ, చేరుట కంగీకరించినవి పోర్చుగల్ కూడ ఆహ్వానింపబడినది దీనితో కమ్యూనిస్టు పాలితములుగాని యూరోపియన్ దేశములలో, స్విట్జర్లెండ్ స్వీడన్లు తప్ప, తదితర యూరోపియన్ దేశము లన్నియు నిందులో చేరినట్లే

ఈ ఒప్పందముతో రష్యా విస్తరణను నిరోధించుటకు ఆయా దేశములు దృఢనిశ్చయము చేసికొన్న వన్నమాట. ఈ ఒప్పందపు ప్రసక్తియే రాజుకొనుచు నుండకుండిన, కొలదిదినముల క్రితము నార్వే దేశమును రష్యా బెదరించినప్పుడు, నార్వే ప్రతిఘటింపజాలక పోయెడిదే కాని ఈ ఒప్పందముతో, పశ్చిమ యూరప్ రాజ్యములు రష్యాను నిరోధించుటకుగాక, కమ్యూనిస్టులపై చర్య తీసికొనుటకుగాని వెరువనవసరము తీరిపోయినది

ఇట్టి సమిష్టి దేశరక్షణ కార్యక్రమము లింకను జరుగనున్నవి పసిఫిక్, మధ్యధరాప్రాంతముల దేశములు ఇట్టి ఒప్పందములు చేసికొనుటకు రాయబారములు సాగించుచున్నవి.

ఇట్టి ప్రాంతీయ రక్షణోద్దేశము అమెరికాకు ద్వితీయ ప్రపంచసంగ్రామమయిన వెనువెంటనే తట్టిన దని చెప్పవచ్చును చినా, కొరియాలలోను, మధ్యయూరప్ దేశములలోను తమ ప్రాబల్యమును స్థాపించుకొనుటకు రష్యా అమెరికాలు అప్పటినుండియు పోటీ చేయుచునే యున్నవి ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యమున ఆర్థిక పునరావాస కార్యక్రమము పూర్తి కాగానే పశ్చిమయూరప్ ప్రాంత దేశములలో ఆర్థిక పునర్నిర్మాణమునకు అమెరికా మార్షల్ ప్రణాళికను ప్రవేశపెట్టినది. అప్పుడు ఆ దేశములమధ్య సహకారవిధాన మవసర మని అమెరికా నిర్బంధించుటలో అమెరికా ఆంతర్యము బయల్పడినది ప్రతీకారముగా, రష్యా అంతర్జాతీయ కమ్యూనిస్టు సమాచారసంస్థను (కొమిన్ ఫారమ్) స్థాపించినది.

అందువల్ల యూరప్లో ఇప్పు డేర్పడిన రెండు వర్గములకును పునాది మార్షల్ ప్రణాళికనాడే యేర్పడిన దన వచ్చును

అయిన, ఈ ఒప్పందము ఆ దేశముల కెంతవర కుపయోగపడునో చూడవలసి యున్నది. రష్యా విస్తరణ విధానము దురాక్రమణ రూపమున జరుగదు ఆయా దేశముల అంతరంగిక కమ్యూనిస్టు బలములద్వారా, రష్యా తన ప్రాబల్యమును విస్తరించుకొనును. ఆ దేశములలో కమ్యూనిస్టు విప్లవముల నణచుటకు ఈ ఒప్పందము ఎంతవరకు సహాయపడునో ఇంకను స్పష్టపడలేదు ఈ విషయమై ముందు చర్చించగల రని అమెరికా విదేశాంగమంత్రి ఆఛిసన్ ప్రకటించెను. పశ్చిమయూరప్ దేశములకు అట్లాంటిక్ ఒప్పందము వలని ప్రయోజనము ప్రధానముగా ఈ విషయముపైనే ఆధారపడియుండును.

భారతదేశ విషయాలు :

ఆంధ్రుల అవసరాలపట్ల అరవమంత్రుల వైఖరి :

విద్యామంత్రి విపరీత వర్తన

ఆంధ్రదేశానికి అరవమంత్రులు అన్నివిధాలా అపకారం చేస్తుంటేగా మన శాసనసభ్యులు మిన్నకుండా ఊరుకుంటున్నారు. తెలిసే మిన్నకున్నారా, లేక తెలియక మిన్నకున్నారా అని ప్రజల్లో సందేహం పుట్టకమానదు. ఏమైనా వారు బాధ్యత నిర్వర్తించలేదని అందరికీ తెల్లమయింది.

మంత్రి అవినాశలింగంగారు చెన్నపట్నంలోనూ, చెంగల్పట్టు, చిత్తూరు జిల్లాల్లోనూ పాఠశాలల్లో తెలుగు రద్దుపరచి తమ మాతృభాషను అక్కడ ప్రవేశపెట్టుతున్నారని ఆంధ్రపత్రికలో రెండు సంవత్సరాలనుంచి వార్తలు ప్రచురించబడుతున్నాయి. ఈ ద్విభాషా ప్రాంతంలో తెలుగువారు దీన్ని గురించి అనేక లేఖలు వ్రాశారు. చెంగల్పట్టు జిల్లాకు చెందిన శాసనసభ్యులు శ్రీ సుబ్బయ్యగారు, శ్రీ వేణుగోపాల రెడ్డిగారు, గత సంవత్సరం ఈ విషయమై ప్రభుత్వం చేస్తున్న అన్యాయాల్ని బయటపెట్టారు. చెన్నపట్నంలో ఒక తెలుగు ఉపాధ్యాయిని, ఆమె తండ్రి తల్లిదండ్రుల సంఘం తరఫున శ్రీ జి రాజమన్నార్ చెట్టిగారి సహాయంతో ఈ విషయమై విద్యాశాఖా మంత్రి వద్దకు రాయబారం వెళ్లారు.

చెన్నపట్నంలో ఏయే పాఠశాలల్లో ఎప్పటెప్పుడు తెలుగు తరగతుల్ని రద్దుపరచిందీ వరుసగా అనేకదినాలు, ఆంధ్రపత్రిక గత సంవత్సరం ప్రచురించింది. ఈ విధముగా తెలుగువారికి చెన్నపట్నంలోనూ, చెంగల్పట్టు, చిత్తూరు జిల్లాల్లోనూ మాతృభాషా వ్యాసానికి అవకాశం లేకుండా చెయ్యడానికి మంత్రి అవినాశలింగం గారి కుట్రే ముఖ్యకారణమని అప్పుడు ఆంధ్రపత్రిక బహిరంగపరిచింది.

చెన్నపట్నంలోని సి యం యస్ స్కూలులోనూ, కోరల్‌మర్చంట్ వీధిలోని హైయ్యర్ ఎలిమెంటరీ స్కూల్‌లోనూ తెలుగు తరగతులు తీసివేయవలసిందని మంత్రిగారే స్వయంగా ప్రోత్సహించారనీ, పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ కార్యాలయోద్యోగి ఒకరితో మంత్రిగారు టెలిఫోన్ ద్వారా చెప్పినారని నిశ్చయంగా తెలిసినమీదట ఆ వార్తను పత్రిక ప్రచురించింది. విల్లివాకంలో ఎంతమంది కోరినా అక్కడ ఎలిమెంటరీ పాఠశాలలో తెలుగు తరగతులు పెట్టలేదు. అక్కడ తెలుగువారు వేరే పాఠశాల పెట్టుకోవలసి రాగా వారిని తిప్పలు పెట్టడానికి యత్నాలు జరిగాయి.

ఈ విషయాలన్నిటినీ బహిరంగపరచగా మంత్రి అవినాశలింగంగారు తాము నిర్దోషులని ప్రకటించారు. అంతేకాదు ఏ పాఠశాలలోనూ తెలుగుతరగతులు రద్దుపరచలేదని చెప్పారు.

తరువాత చెన్నపట్నంలో దాదాపు డజను పాఠశాలల్లో తెలుగు రద్దుపరచినట్లు పేర్లతో సహా వివరాలన్నీ ప్రచురించగా, అక్కడక్కడ కొన్ని పాఠశాలల్లో రద్దుపరచిన మాట నిజమే గాని, వానిని తొలగించడంలో తాము బాధ్యులు కారనీ, ప్రైవేట్ పాఠశాలలు చేసిన వానిని తిరిగి ప్రవేశపెట్టవలెనని ఉత్తరువు చేసే హక్కు తమకు లేదనీ చెప్పారు.

చెన్నపట్నంలో పాఠశాలల్లో తెలుగు రద్దుపరచడానికి చక్కని పన్నాగం పన్నారు. తెలుగు ఉపాధ్యాయులున్న పాఠశాలల్లో తెలుగువిద్యార్థులు రావడం లేదనీ, తెలుగు విద్యార్థులు ప్రవేశం కోరినప్పుడు ఉపాధ్యాయులు లేరనీ చెప్తూ వచ్చారు. తెలుగు విద్యార్థులు చాలినంతమంది లేరని పదేపదే పాఠశాలాధికారులు చెప్పారు. ఇవాళ నలుగురు విద్యార్థులు చేరవస్తే, "మీనలుగురికోసం ప్రత్యేక తరగతి పెట్టలేం" అని చెప్పి పంపివేసేవారు. తెలుగు వచ్చిన నలుగురికీ ఇదే సమాధానం, ఎల్లుండి వచ్చినవారికీ ఇదే సమాధానం. ఈవిధముగా చేస్తే ఒకే ఒక్కరోజుని 15 మంది విద్యార్థులెక్కడనుండి వస్తారు! నాలుగురోజులు పట్టుమని నిలిచి వచ్చినవారి పేర్లు రిజిస్టర్ చేసుకుంటే పదిరోజుల్లో పదిహేనుమంది కాదు ఎంతమంది కావలసవస్తే అంతమంది వస్తారు. ఇది తెలిసే పైకుట్ర పన్ని చాలినంత విద్యార్థులు రాకుంటే లేదని చెప్తూ త్రోసిపుచ్చారు.

తెలుగు ఉపాధ్యాయులున్నచోట్ల వారిని ఏకారణం లేకుండా పాఠశాలోద్యోగంనుంచి తొలగించేవారు. అన్యాయంగా తెలుగు ఉపాధ్యాయుల్ని తొలగించిన సమాచారాలు చాలా చేరాయి.

ఇంతేకాదు. తెలుగుతరగతులున్నచోట తెలుగువిద్యార్థులకి అరవంలో పాఠాలుబోధించేవారు. గణితం మొదలైన వివిధ విద్యలు తెలుగులిపిలో అరవభాషలో వ్రాసుకోవలసి వచ్చేది. క్రమక్రమంగా తెలుగు రాకుండా అరవం రాకుండా అనేకమంది విద్యార్థులు చెన్నపట్నం విడిచి సర్కారుజిల్లాలు, రాయలసీమ జిల్లాలు వెళ్లి చదువుకోవలసివచ్చింది. ఇప్పుడు తల్లిదండ్రులు చెన్నపట్నంలో ఉండగా బిడ్డలు జిల్లాల్లో స్కూళ్లలో విద్య నభ్యసిస్తున్నవారనేకమంది ఉన్నారు.

చెన్నపట్నంలో స్థిరంగా తెలుగు తరగతులుంచుతారనీ, తీసివేయరనీ నమ్మకం కలిగితే గాని ఈ విద్యార్థులెవ్వరూ తిరిగి చెన్నపట్నం రారు. తెలుగువారు కనీసం రెండులక్షలమందైనా ఉన్నారని అంగీకరించే భక్తవత్సలంగారు అవినాశలింగంగారు వారికైనా తెలుగులో విద్యాబోధ గరిపే సౌకర్యం కలిగించడం తమ ధర్మమనుకోలేదు. రాజకీయాల్ని విద్యావిషయంలోకి తెచ్చి, పురవాసుల కనీస ప్రధాన హక్కుల్నికూడా భంగపరచడానికి యత్నించారు.

ఈ కుట్రనంతనీ బయటపెట్టినందువల్ల కోపమొచ్చి ఆ యిద్దరు మంత్రులూ తెలుగువారి "భాషావైషమ్యబుద్ధినీచత"ను చాలా తీవ్రంగా విమర్శించారు.

కాని కాంగ్రెస్‌పార్టీ నాయకుని ఎన్నిక దగ్గర పడేసరికి ఈ ఆందోళనను చల్లబరచాలని ప్రధాని రామస్వామిరెడ్డిగారికి తోచింది. విద్యామంత్రి అవినాశలింగంగారిని మందలించారు. వెంటనే ఏదో ఒక చర్య తీసుకుని తెలుగువారిని తృప్తిపరచాలన్నారు. గత మార్చిలో కాంగ్రెస్ పార్టీ నాయకునిఎన్నికకు ముందు జరిగింది.

అప్పుడు అవినాశలింగంగారు ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులవద్దనుండీ, పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ కార్యాలయోద్యోగివద్దనుంచీ లేఖలు అడిగి వ్రాసితెప్పించుకొన్నారు. ఏ పాఠశాలలోనూ తమ ప్రోత్సాహంపై తెలుగు తరగతులు తీసివేయలేదని నిరూపించుకోడానికి మంత్రిగారీ లేఖలద్వారా యత్నించారు. ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖోద్యోగి వ్రాసిన లేఖల్ని ప్రచురించమని మంత్రిగారు ఆంధ్రపత్రికను కోరారు. "ఈ లేఖల్ని మంత్రిగారు మాకు అందచేశారు" అని వ్రాసి తరువాత లేఖలు ప్రచురించగలమని సమాధానం చెప్పగా, మంత్రిగారు చాలా అసంతృప్తి చెందారు. ఈఅసంతృప్తికి హేతువు సుస్పష్టమే.

ప్రధాని ఒత్తిడిపైన మంత్రిగారు ఒక విచారణ కమిటీని నియమిస్తున్నట్లు మార్చిలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు. విచారణ కమిటీ సభ్యులుగా శ్రీ వెంకటస్వామి నాయుడుగారినీ, శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమ రావుగారినీ, శ్రీ పట్టాభి రామారావుగారినీ నియమించినట్లు అప్పుడు ప్రకటించారు. కాని మే మూడోవారంవరకూ ఆ సభ్యులకు కమిటీలో సభ్యత్వనియామకం సంగతి తెలుపనేలేదు. జూన్‌లో ఎవరికీ తెలియకుండా రహస్యంగా శ్రీ మీనాక్షీసుందరంపిళ్లేగారిని కూడా సభ్యులుగా నియమించారు. ఈ విషయం నిజమేనా అని మంత్రిగారిని తరువాత ఆంధ్ర పత్రిక ప్రశ్నించింది. నియమించాం గాని సభ్యులుగా కాదని మొదట సమాధానమిచ్చారు. తరువాత సభ్యులుగానే నియమించినటు తెలిపారు. అప్పటికి పాఠశాలల్లో విద్యార్థులను ప్రవేశపెట్టే పుణ్యకాలం దాటించేశారు. ఆపైన విచారణ జరిగింది. ఫలితాలు ఈ వారం శాసనసభలో ప్రశ్నోత్తరసమయంలో మంత్రిగారు బయటపెట్టవలసివచ్చింది. మొత్తం 102 పాఠశాలల్లో తెలుగు తరగతులు రద్దుపరిచారు.

ఈసందర్భంలో శాసనసభలో ప్రశ్నలకు మంత్రిగారు విరుద్ధమైన సమాధానాలుకూడా ఇచ్చారు. తెలుగు తరగతులు తొలగించినందువల్ల దానిపైన ప్రభుత్వం ఏమి చర్యతీసుకుందని ఒకరు ప్రశ్నించగా ఇంకా వెంకటస్వామినాయుడు కమిటీ నివేదిక ప్రభుత్వానికిఅందలేదని సమాధానమిచ్చారు. రెండు నిమిషాల్లోనే మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆ కమిటీ నివేదికను ఇదివరకే శాసనసభ్యులకు అందచేశామని సమాధానం చెప్పారు. వాస్తవానికి మంత్రిగారు శాసనసభ్యులికి అందచెయ్యలేదు సరిగదా, కమిటీ నివేదికను చర్చించనే లేదు. మంత్రిగారు డ్రాయర్లో దాచిపెట్టుకుని కూచున్నారు. తమకు నివేదిక అందచేయలేదే అని ఒక్క శాసనసభ్యుడు అడిగిన పాపాన పోలేదు. అది వారికి తెలియదని భావించాలా? లేక తెలిసే ఊరుకున్నారని భావించాలా? ప్రజల్లో సత్యధర్మజ్ఞానాల్ని ప్రబోధం చేసే పవిత్రవిద్యావ్యాప్తి కార్యనిర్వహణను పైనిడుకున్న మంత్రిగారు అసత్యవాది కావడంకంటె వైపరీత్యం లేదు. చిత్తూరు జిల్లాలో 99 తెలుగు పాఠశాలలు మూసివేస్తే మన శాసనసభ్యులు మిన్నకున్నారు.

కృష్ణా - పెన్నా ప్రాజెక్టు

కృష్ణా - పెన్నా నదులను కాలువలతో కలిపి సంగమేశ్వరంవద్ద రిజర్వాయిర్ నిర్మించే ప్రాజెక్టు విషయమై ఆందోళన ఆరంభమైనది. నెల్లూరుజిల్లాలో రామపాదసాగర ప్రాజెక్టు ఆందోళన భగ్నం చెయ్యాలనే ఉద్దేశంతో ఇది ప్రారంభించబడినట్లు ప్రజలకు తెలుసును. కాని పెద్ద ప్రాజెక్టు సర్కారుజిల్లాలకు ముందవసరమా, రాయలసీమజిల్లాలకు ముందవసరమా అనే పోటీ లేదీశారు. రామపాదసాగరానికి ప్రభుత్వం అంగీకరించిందంటే రాయలసీమకు అత్యవసరమైన సంగమేశ్వరం ప్రాజెక్టు, అభివృద్ధికార్యక్రమం నిలిపివేయవలసివస్తుందని మంత్రులు కూడా శాసనసభ్యుల మధ్య ప్రచారం చేశారు. రాయలసీమ వాసుల్లో సర్కారు జిల్లావాసులపై అనుమానం ప్రేరేపించడానికి కృషి జరుగుతున్నది ఈనాడు కాదు. మొదటి కాంగ్రెస్ ప్రభుత్వం రోజులనుంచీ జరుగుతోంది. రామపాదసాగరంగురించి ప్రభుత్వంపైన ఆంధ్రదేశంలో అసంతృప్తి ప్రబలగలదనే భయంచేత ఇటువంటి పన్నాగం పన్నారు. నెల్లూరురాజధానిగా రాయలసీమ నేలి రెడ్డి ప్రభ వెలిగించాలని కొందరు కలలు గంటున్నారు. వారే ఈఆందోళనకీ, రాయలసీమలో సర్కారు వారిపట్ల విరోధభావం వ్యాప్తిచేయడానికీ, రాయలసీమవిద్యాలయా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చేర్చకుండా వారించడానికీ కారకులు.

సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మిస్తే రాయలసీమ రత్నాలసీమ అవుతుందని పైవర్గంవారు ప్రచారం చేశారు. దీని అంతర్యం రాయలసీమ ప్రజలు గ్రహించనేలేదు.

శాసనసభ్యులలో కొందరు గ్రహించినా పైవారితో కుట్రలో చేరారు. రంగాగారివంటి నాయకులు మోసపోయారు.

సంగమేశ్వరం ప్రాజెక్టువల్ల లబ్ధి పొందేది రాయలసీమవాసులు కాదు. నెల్లూరు, చెంగల్పట్టు, ఉత్తరార్కాడు జిల్లాలు మాత్రమే. కర్నూలు కడపజిల్లాల్లో కొద్దిప్రాంతంమాత్రమే దీనివల్ల సాగవుతుంది. పోగా రాయలసీమలో ఉన్న కొత్త పల్లపుప్రాంతం మునిగిపోతుంది. అంటే కడపజిల్లాలోని సిద్ధవటం రాజంపేట కడప బద్వేలి తాలూకాలలో సారవంతమైన భూములు, కుందనదీప్రాంతంలో పండ్లతోటలు అన్నీ మునిగిపోతాయి. ఈ ప్రాజెక్టువల్ల రాయలసీమలో సాగుకాగల భూమికి మూడురెట్లు ఇతర జిల్లాల్లో సాగవుతుందని మంత్రి భక్తవత్సలంగారే చెప్పారు. కృష్ణనుంచి కాలువలు తవ్వి, ఏకొద్దిమాసాలో తప్ప ఎప్పుడూ ఎండిపోయి నీరు లేకుండే పెన్నానదికి నీరు సప్లై చేసి, అక్కడనుంచి ఉత్తరార్కాడులో కొలన్‌వరకూ కాలువలు తవ్వి కృష్ణానదీనీటిని అక్కడకూడా సప్లై చెయ్యాలని మంత్రి భక్తవత్సలంగారు ఆలోచించారు. పెన్ననుంచి తవ్వే కాలువద్వారానే చెన్నపట్నం కార్పొరేషన్‌కి కావలసిన నీటిని కూడా సప్లై చెయ్యాలని సంకల్పించారు. ఈ రీతిగా అయితే కృష్ణానదీనీటిని నెల్లూరు, చెంగల్పట్టు జిల్లాలు ఉపయోగించవచ్చునని నెల్లూరువాసులైన గోపాలరెడ్డిగారు, చెంగల్పట్టుజిల్లావాసులైన భక్తవత్సలంగారు వాదించారు. తద్వారా నెల్లూరుజిల్లాను రాయలసీమ జిల్లాలతో జోడించి సర్కారుజిల్లాలనుంచి విభజించవచ్చును. ఇంక ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, విశాఖజిల్లాలతో ఆంధ్రరాష్ట్రం నిర్మించేమి, నిర్మించకేమి? రాయలసీమ నాయకుల్లో కొందరిచేత ఆంధ్రరాష్ట్రం అక్కరలేదని అనిపించారు.

ఈ ప్రాజెక్టు విషయమై ఇంత కుట్ర ఉందని సర్కారువారు చెప్పినా నమ్మే స్థితిలో లేరు రాయలసీమ నాయకులు. రైతుల హితాన్ని కోరే నాయకులే ఈ విషయాన్ని గ్రహించారు. నంద్యాలలో ఇటీవల జరిగిన కడపజిల్లా రాయలసీమ ఆర్థికాభివృద్ధిమహాసభ ఈ విషయమై సుస్పష్టమైన తీర్మానం చేసింది. తుంగభద్ర ప్రాజెక్టు మిట్టకాలువగురించి మంత్రి భక్తవత్సలం గారు ఇంతవరకూ తలపెట్టనేలేదు. మన శాసనసభ్యులెన్నిమార్లడిగినా మంత్రిగారు తృప్తికరమైన సమాధానం ఇవ్వలేదు. మిట్టకాలువ తవ్వితేగాని తుంగభద్ర ప్రాజెక్టు వలన రాయలసీమకు సరిగా ఉపయోగం కలుగదు.

విద్యుచ్ఛక్తి సరఫరా

విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో కూడా ప్రభుత్వ వైఖరి ఆంధ్రులకు అసంతృప్తిగానే ఉంది. రాయలసీమకు మైసూరు జోగ్‌పాల్స్ నుండి విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యడానికి వీలున్నప్పటికీ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదు. శాసనసభ్యులు కూడా జోత్తిగా అశ్రద్ధ వహించారు. చెన్నరాష్ట్రం ఎలక్ట్రిక్ పటం చూస్తే నూరింట 80వంతులు తమిళ్నాడులోకే విద్యుచ్ఛక్తిసరఫరా అవుతోందని తెలుస్తుంది. మైసూరు జోగ్‌పాల్స్ నుంచి తమిళజిల్లాలకే గాని తెలుగుజిల్లాలకు సరఫరా చెయ్యడంలేదు.

చిన్న ప్రాజెక్టులు

చిన్నప్రాజెక్టుల విషయంలో చూసినా తెలుగుజిల్లాల్లో ఒక్కటిగూడా ప్రారంభించడంలేదు. మచ్‌ఖండ్, తుంగభద్రా ప్రాజెక్టులు పెద్దవి రెండూ. వెంటనే ఉపకరించేవి కావు. వంశధార నాగావళి, గండికోట మొదలైన ప్రాజెక్టులన్నీ బుట్టదాఖలైనాయి. గండికోట గురించి ఇంకా పరిశోధన జరుపుతున్నాం అనడమే గాని, అసలు ఆ ప్రాజెక్టును నిర్మించడానికి విముఖంగా ఉన్నట్లు శాసనసభ్యులకు కూడా తెలిసిన విషయమే.

తెలుగుదేశంలో, ముఖ్యంగా రాయలసీమలో పంటచెరువులు మరమ్మతు కావలసినవి వేలాదిగా ఉన్నాయి. ప్రభుత్వం ఒక్కటికూడా మరమ్మతు చేయించలేదు. పెద్దప్రాజెక్టుల మాటటుంచి చిన్నచిన్న ఇరిగేషన్ స్కీములు నిర్వహిస్తే రాయలసీమలో సాలీనా వచ్చే కరువును నివారించవచ్చును. భారతదేశంలో చిన్న ఇరిగేషన్‌స్కీములు, పంటబావులు, పంటచెరువులు నిర్వహిస్తే చాలు ఆహారలోపం తీరిపోతుందని నిపుణులు చెప్తున్నారు. మన రాష్ట్రంలో చిన్న స్కీముల్ని సక్రమంగా నిర్వహిస్తే ఆహారం కొరత చాలావరకు తీరిపోతుంది. కాని పెద్ద ప్రాజెక్టుల పేరు చెప్పి, చిన్నప్రాజెక్టుల్ని బుట్టదాఖలు చేస్తున్నారు. పెద్ద ప్రాజెక్టుల్లో ఒకదానికొకటి పోటీపెట్టి మొత్తాని కన్నిటినీ బుట్టదాఖలు చేశారు.

రాయలసీమ ఆర్థికాభివృద్ధికి కమీషనర్ని నియమించారన్నమాటే గాని ఆయనని వేదికను ఇంకా ప్రభుత్వం చర్చించనేలేదు. రాయలసీమపట్ల ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో ఈవారం శాసనసభలో మంత్రి గోపాలరెడ్డిగారి సమాధానాలే స్పష్టపరుస్తున్నాయి.

(20-వ పేజీ చూడుడు)

రామపాద సాగర ప్రాజెక్ట్

ప్రభుత్వ నివేదికలో విశేషాలు II

[రామపాదసాగర ప్రాజెక్టు గురించి మద్రాసుమంత్రి వర్గం ఆజ్ఞానుసారం పబ్లిక్ వర్క్సు శాఖాకార్యదర్శి వర్ఘీస్ గారు తయారు చేసిన నివేదికలో 1. ప్రస్తుత పరిస్థితుల్లో రామపాద సాగర నిర్మాణం సాధ్యం కాదని వ్రాసిన అధ్యాయం, 2 పునాది వెయ్యడానికీ, ప్రవాహం మరల్చడానికీ గల కష్టాలు అనే రెండో అధ్యాయంలో గతవారం ఆంధ్రవారపత్రికలో ప్రచురించబడినాయి ఈ వారం మిగతా రెండు అధ్యాయాలు ప్రచురిస్తున్నాం.

ఇక్కడ చెప్పబడిన కష్టాలన్నిటినీ గట్టెక్కడం కష్టమో సులువో, కష్టమే అయితే భారతప్రభుత్వం సహాయంతో గట్టెక్కడం సులువవునో కాదో గమనించాలి ప్రస్తుత పరిస్థితిలో ఇరిగేషన్ అభివృద్ధి అవసరాల్ని బట్టి కూడా ఈ విషయం గమనించ తగ్గది

ఇటీవల కేంద్ర పార్లమెంట్‌లో గాడ్గిల్, చెన్న రాష్ట్రశాసన సభలో ప్రధాని రామస్వామిరెడ్డిగారు చేసిన ప్రకటనల ప్రకారం సిమెంటు, ఉక్కు మొదలయినవి దేశంయావత్తు ఉత్పత్తినీ దీనికే వినియోగించవలసివస్తుంది కాని ఈ నివేదికను గమనిస్తే సిమెంటు మన రాష్ట్రంలో ఉత్పత్తే సరిపోతుం దని తెలుస్తోంది ఇతరవస్తువుల్ని గురించి కూడా ఇందులో వర్ఘీస్‌గారు తెలిపిన వివరాలు తుద నిర్ణయానికి ఆధారపడతాయో లేదో కూడా గమనించదగినది]

నిర్వాహకశాఖ దృష్ట్యా ప్రతిబంధకాలు

రామపాదసాగర నిర్మాణానికి నిర్వాహకశాఖ అసంఖ్యాకమైన ప్రతిబంధకాలను గడవాలి అయితే ఇవి ఇంజనీర్ల కష్టాలంత దుర్ఘటమైనవి కావు

ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తరువివ్వగానే కంట్రాక్టర్‌ని నియమించాలి ఇంజనీరింగు శాఖ ఎంత కఠినసమస్యలు పరిష్కరించాలో గ్రహిస్తే, కంట్రాక్టర్‌ని ఎంచడంలో ఎంత జాగ్రత్త అవసరమో గ్రహించవచ్చును ఆనకట్టలు కట్టడంలో కొత్తకొత్త పద్ధతుల్ని అనుసరిస్తున్న అమెరికానుంచి మాత్రమే కంట్రాక్టర్ రావాలి అసలు మెస్సర్స్ మారిసన్ అండ్ నడ్సన్ కంపెనీ ఆధ్వర్యంకింద చాలామంది కంట్రాక్టర్లని నియమించవలసివస్తుంది ఈకంపెనీవారంతా చాలా ఖర్చుదార్లు ప్రతి పనీ ఎంత సులువుగా వీలైతే అంత సులువుగా ఖర్చు అధికం అవుతుం దనైనా తలచకుండా చెయ్యాలంటారు ఉదాహరణకి కాఫర్‌డాం నిర్మించడంలో ఒక పాయపై ఉపయోగించిన ఉక్కుకడ్డీల్ని రెండోపాయకు కూడా ఉపయోగించడానికి వాడ్నపడకపోవచ్చును ఈ పెద్దమనుషులు ఏ ఆచారాలూ చవాకులూ చెప్పినా మనం నోరెత్తడానికి వీల్లేదు వారిచిత్తం వచ్చినట్లు మనం నడుచుకోకపోతే వీల్లేదు వారు చెప్పింది సరి అవునో కాదో నిశ్చయంగా తెలియని స్థితిలో ఉన్నాం

రు 51 కోట్లు ఖర్చు

కంట్రాక్టర్లకోసం పత్రికల్లో ప్రకటించడం తతంగంఅంతా ఎప్పుడో ముగిసింది కంట్రాక్టర్లుగా ఆకంపెనీనే ఎంచడం నిశ్చయ మనకోవచ్చును ఆ కంపెనీకూడా-వారి షరతుల ప్రకారమే నగకొండి, అంగీకరించినట్లే ఆనకట్ట నిర్మాణం ఒక్కదానికే రు 51 కోట్లు ఖర్చు అవుతుం దని అంచనా వెయ్యబడింది ఆ కంపెనీ దురాశకొద్దీ ఈ అంచనా పెంచరనే మనం నమ్మాలి కంట్రాక్టర్లు యంత్రాల్నీ, నిపుణుల్నీ వారే తీసుకొస్తారని అనుకుంటున్నాం ఒక ఛీఫ్ ఇంజనీరుతోసహా మొత్తం 200 మంది ముఖ్యులైన నిపుణుల్ని అమెరికానుంచి తీసుకురావలసి ఉంటుం దని మా జాబితా ప్రకారం అనుకున్నాం ఒక్క ఆనకట్టకోసమే రు 5 కోట్లు విలువగల (15 మిలియన్ల డాలర్లు) యంత్రసామగ్రిని అమెరికానుంచి దిగుమతి చెయ్యవలసి ఉంటుంది ఇవి నేల త్రవ్వే మోనిఘన్ యంత్రాలు, మన్ను తోడిపొయ్యడానికి బెల్టుల సహాయంతో నడిచే చక్రాలు, వాని ఇతర యంత్రాలు, నీరు తోడి పోసే పంపులు, కాంక్రీట్ పోతపోసే యంత్రాలు మొదలైనవి ప్రత్యేకంగా అక్కడే తయారవుతాయి కాని మన దేశంలో లేవు

మోనిఘన్ యంత్రాలవంటివి దొరకడం మంచిమాటవల్లకాని డబ్బు చూపినాకాని చాలా కష్టంకాని కంట్రాక్టర్లకి పని ఒప్పగిస్తున్నందువల్ల, వారికి అమెరికాలో భారీయంత్రసామగ్రి సప్లైచేసేవారితో లావాదేవీ లుంటాయికాబట్టి, వారి ద్వారా దొరకవచ్చును.

కాలువ త్రవ్వే పని స్వయంగా నిర్వహించుకోవాలని నిశ్చయించుకున్నాం వానికికూడా భారీయంత్రసామగ్రి చాలా కావలసిఉంటుంది కాని కాలువలపని ఇప్పుడే ప్రారంభించదలచలేదు కుడిపాయలో పునాది దిట్టంగా పడినతరువాత ప్రారంభించవచ్చును ఇక్కడ నేల త్రవ్వడానికి ఉపయోగించే యంత్రాల్నే కాలువలపైన కూడా ఉపయోగించవచ్చును

రైల్వే రవాణా మొదలైన సదుపాయాలు

కొవ్వూరునుంచిగాని, నిడదవోలునుంచిగాని పోలవరానికి రైలుపట్టాలు వెంటనే వెయ్యవలసిన అవసరం ఉంటుంది ఈ లైన్‌గురించి మార్గాన్ని ఇంకా పరిశీలించనేలేదు 30 లక్షల టన్నుల సామగ్రిని రవాణా చెయ్యడం లారీల్లో సాధ్యం కాదు ఇక్కడ రైలుదారిపనిని భారతప్రభుత్వం ప్రథమావసరంగా పరిగణించి, మొదటి సంవత్సరంలోనే పూర్తిచెయ్యాలి

ప్రభుత్వపు ఉత్తరువు అయిన మొదటి సంవత్సరంలోనే కోటి రూపాయలపైగా ఖర్చుతో నివాసాలు, భవనాలు నిర్మించవలసివస్తుంది మనం దేశం తీసుకొచ్చే అమెరికన్లకి నివాసం మొదలైన సుఖసదుపాయాలు సరిగా అమర్చకపోతే పని తృప్తికరంగా నడవదు, పోలవరంవద్ద రాజమహేంద్రవరంతో సమానమైన పెద్దపట్టణాన్ని నిర్మించాలి ప్రజారోగ్య సూత్రాలకి అనుగుణంగా పట్టణానికి ప్లాను వేసి జాగ్రత్తగా అన్నిహంగుల్తో కట్టాలి

సిమెంటు, ఉక్కు, కలప, పెట్రోల్ ఆహారం వంటి పదార్థాలు, అంటే ప్రభుత్వం కంట్రోల్సు విధించిన ఈ వస్తువులు చాలినన్ని సరఫరా చెయ్యడానికి ముందే జాగ్రత్తపడాలి

దక్షిణ భారతదేశంలో హైదరాబాదు కూడా కలుపుకుని, మొత్తం తయారయ్యే సిమెంటు రోజుకి వెయ్యిటన్నులు ప్రాజెక్టు నిర్మాణానికంతకీ కావలసిన సిమెంటు మొత్తం 15 లక్షల టన్నులు నిర్మాణంలో కొన్ని రోజులపాటు రోజుకు 1500 టన్నులు సప్లయి కావలసి ఉంటుంది అందువలన పోలవరానికి సమీపంలో రోజుకి వెయ్యి టన్నులు ఉత్పత్తి చెయ్యగల ఫ్యాక్టరీని కొత్తగా స్థాపించవలసి ఉంటుం దని తెలుస్తోంది

తాతా కంపెనీవారు వంటనే కాఫర్‌డాంకు కావలసిన షీట్ పైల్స్ ఉత్పత్తిని ఆరంభించాలి భారత ప్రభుత్వం దీన్ని కూడా ప్రథమావసరంగా పరిగణించాలి ప్రాజెక్టుకు కావలసిన ఉక్కు మొత్తం దాదాపు 5 లక్షల టన్నులుంటుంది ఇందులో కాఫర్‌డాంకు కావలసిన షీట్ పైల్స్ ఆరంభంలో చాలా కావలసి ఉంటాయి

పోలవరం వద్ద నిర్మించవలసిన కర్మాగారానికి చెన్నపట్నంలో ఉన్న కర్మాగారంలో ఉన్నవానికంటె ఎక్కువ యంత్రాలు, మేలైన పరికరాలు కావలసి ఉంటాయి అమెరికానుంచి దిగుమతి అయ్యే కొత్తరకం యంత్రాల్ని కూడా మరమ్మతు చెయ్యకలిగినదై ఉండాలి కొత్తరకం యంత్రభాగాల్ని ఎప్పటికప్పుడు తయారు చెయ్యవలసి వస్తుంది వరదలు వస్తూన్నకొద్దీ రకరకాల అవసరాలు వస్తుంటాయి అన్నిటికీ ఈ కర్మాగారం తట్టుకోగలిగి ఉండాలి

ఇంత పెద్ద ప్రాజెక్టుకి అయ్యే ఖర్చుని సరిగా నిర్వహించడం తనిఖీ చెయ్యడం దూరాన ఉన్న సెంట్‌జార్జి కోటనుంచి అయితే అసంభవం కాఫర్‌డాంలో ఎక్కడనుంచైనా నీరు లోపలికి కారుతోందను కోండి ప్రపంచంలోకెల్ల గొప్ప నిపుణుల్ని నియమించవలసివస్తుంది అపార ధనవ్యయంతో ఉన్నపట్టున వస్తువుల్ని సప్లై చేయవలసి వస్తుంది పనిఅంతా ట్రంక్ టెలిఫోన్ ద్వారా జరగవలసి ఉంటుంది కాఫర్‌డాంలో తెగిన గట్లు పూడ్చడానికి చెన్నపట్నంనించి ఖర్చుకు మంజూరు రావాలంటూ కూర్చోడానికి వీల్లేదు అందువల్ల ప్రత్యేకంగా ఒకశాసనం చేయించి, కర్మాగారంవద్ద ఒక నిర్వాహక వర్గాన్ని సర్వాధికారా లిచ్చి నెలకొల్పాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే అధికారా లిచ్చి అనుభవజ్ఞులైన ఒక ప్రభుత్వోద్యోగిని, ఒక ఇంజనీరును, ఒక ఆర్థిక శాఖోద్యోగిని నియమించాలి పని చురుగ్గా జరగుతున్నప్పుడు, అంటే పునాది పడిన తరవాత, ఈ క్రింది ఉద్యోగుల్ని ప్రభుత్వం నియమించవలసి ఉంటుంది ఇద్దరు ఛీఫ్ ఇంజనీర్లు, (ఒకరు ఆనకట్టవద్ద పనికి, మరొకరు కాలువలపనికి) 8 మంది సూపరింటెండింగ్ ఇంజనీర్లు, 27 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 100 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు, 400 మంది సూపర్‌వైజర్లు, అంటే ఇప్పుడు పబ్లిక్ వర్క్సు శాఖలో ఉన్నంతమంది ఉద్యోగు లన్నమాట, అందరూ ఉన్న ఉద్యోగుల్లోకెల్ల మెరికలవంటివారై ఉండాలి ఇంతమందినీ నియమించగల మని తృప్తిపడదా మనుకుంటే ఇంక పబ్లిక్ వర్క్సుశాఖకి అంత సమర్థులుకానివారు మిగులుతారు ఇంక ఆ శాఖ దినకృత్యాలు తప్ప ఇతర కార్యా లేవీ నిర్వహించడానికి అవకాశం ఉండదు ఈ మధ్యనే ఇంజనీరింగ్ కాలేజీల్లో చేర్చుకునే విద్యార్థుల సంఖ్య రెట్టింపు చెయ్యడం మనం అదృష్టం అనుకోవాలి కాలువల పని అయిదు జిల్లాల్లోనూ చెయ్యవలసివచ్చే సమయానికి ఇంజనీర్లకొరత ఉండదు

ముంపు భూములు

రిజర్వాయిర్‌వల్ల చెన్నరాష్ట్రంలో 316 చ॥ మైళ్లు, హైదరాబాద్‌లో 181 చ॥ మైళ్లు బస్తర్ సంస్థానంలో (ఇప్పుడు మధ్యపరగణాలలో చేరింది) 16 చ॥ మైళ్లు, జయపూర్ జమీందారిలో (ఒరిస్సాలో) 14 చ॥ మైళ్లు మునిగిపోతుంది మొత్తం 527 చ॥ మైళ్లలో 366 గ్రామా లున్నాయి

ఏజన్సీ పట్టణాలు భద్రాచలం కూనవరం మునిగిపోతాయి భద్రాచలశ్రీరామదేవాలయం మాత్రం మునిగిపోదు హైదరాబాదు సంస్థానం ఆ భూమినంతా స్వాధీనపర్చుకొని మనకు ఒప్పగించవలసి ఉంటుంది

ఈ ప్రాజెక్టు నిర్మించడానికి తమ అభ్యంతరం లేదని హైదరాబాద్ ప్రభుత్వం తెలిపింది దీనిపైన 1946 లో ఒడంబడికకూడా కుదిరింది అక్కడ స్థానభ్రష్టులైనవారికి వేరే చోటు జీవనాధారం చూపించవలసిన కర్తవ్యం ఈ ప్రభుత్వం పైన ఉంటుంది ఈ ప్రజల పునరావాసంనిమిత్తం కలెక్టరుహోదాలో ఒక ఉద్యోగిని నియమించి తగు కార్యక్రమం నిర్ణయించాలి అయితే దీనికి చాలా వ్యవధి ఉంటుంది నిర్మాణం ప్రారంభమైన ఆరు సంవత్సరాలకు గాని ముంపు ప్రారంభం కాదు కాలువలు పూర్తి చేసుకొనే సమయానికి పునరావాస కార్యక్రమం ప్రారంభించవచ్చును

ఆనకట్ట స్లూయిస్‌లలోనుండి వరదనీరు కూడా ప్రవహించటానికి వీలుంటుంది కాబట్టి, వీలును బట్టి సరస్సు నిర్మించి నింపుకోవచ్చును అప్పటికి ఈనీరు ఇరిగేషన్‌కి ఉపయోగపడుతుంది. అది 12 సంవత్సరాలనాటి మాట

స్థానభ్రష్టత్వం పొందినవారిని చేర్చడానికి కూడా బోలెడంత ప్రదేశం ఉంటుంది ఈ ప్రాజెక్ట్‌వల్ల ఏర్పడే 15 లక్షల ఎకరాల డెల్టా భూమిలోనూ జనం లేక అవసరపడవలసివస్తుంది విద్యుచ్ఛక్తి చౌకగా లభ్యం కావడంతో ప్రాజెక్ట్ ప్రాంతంలో కొత్త పరిశ్రమలు అనేకం వెలుస్తాయి అక్కడ వారంతా చేరకోవచ్చును

ఆర్థిక సమస్య

స్పెషల్ ఇంజనీర్ ఇటీవల వేసిన అంచనాప్రకారం ప్రస్తుత ధరల ప్రకారమే ఖర్చు రు 129 కోట్లు వచ్చే సంవత్సరాల్లో ధరలు తగ్గుతా యని అనుకున్నా ఆరుకోట్లరూపాయలకంటె ఇందులో ఖర్చు తగ్గదు

ఆనకట్ట నిర్మించడానికి 8 సంవత్సరాలు, కాలువలు త్రవ్వడానికి 12 సంవత్సరాలు, పట్టుతుంది ఆనకట్ట పునాదులు పడి ఇంక [illegible] దం లేదని నిశ్చయమైన తరవాత మూడో [illegible] త్సరంలో కాలువలు త్రవ్వడం ప్రారంభించాలి ప్రాజెక్ట్ ప్రాంతం అభివృద్ధి చెయ్యడానికి కార్యక్రమం నిర్మాణం పూర్తి అయిన 17 సంవత్సరాల తరవాతనే వీలు పడుతుంది అంటే ప్రభుత్వపు ఉత్తరువు అయిన 19 సంవత్సరాలకి

ప్రాజెక్ట్ పనులకి ఖర్చులు మొదటి సంవత్సరం రు 2 కోట్లు, 83 లక్షలు, రెండోసంవత్సరం రు 8 కోట్ల 74 లక్షలు, మూడో సంవత్సరం రు 14 కోట్ల 16 లక్షలు, నాలుగోసంవత్సరం రు 16 కోట్ల 40 లక్షలు, అయిదో సంవత్సరం (అన్ని సంవత్సరాల్లో అధిక వ్యయం) 18 కోట్ల 18 లక్షలు ఆ తరువాతి కొన్ని సంవత్సరాలు ఆ రీతిగానే ఉండి, తరవాత క్రమంగా తగ్గుతూ 12 వ సంవత్సరానికి రు 2 కోట్ల 44 లక్షలకు తగ్గుతుంది 17 వ సంవత్సరం రు 80 లక్షలే ఖర్చవుతుంది 21 వ సంవత్సరం, 25 వ సంవత్సరం అదనంగా విద్యుచ్ఛక్తియంత్రాలు నెలకొల్పడానికి మరికొంత ఖర్చు అవుతుంది

పెట్టుబడి

భారత ప్రభుత్వం ఖండితంగా సబ్సిడీ అనగా ఖర్చులో కొంతభాగం ధనరూపేణా మనకు ఇస్తుందో లేదో ఇంకా చూడాలి బ్లాక్ గ్రాంట్లు ఇచ్చేసమయంలో రు 10 కోట్లు ఈ ప్రాజెక్టుపరంగా ఇస్తున్నట్లు ఎకౌంట్‌లో వేసుకోగల రని ఒకప్పుడు ఆశ కనిపించింది. కాని ఆ ఆశలు ఇప్పుడు అంతరించాయి కేంద్రప్రభుత్వం గ్రాంట్ ఇచ్చినా ఇవ్వకపోయినా రామపాద సాగరనిర్మాణానికి కేవలం ఋణంపైనే ఆధారపడాలి కేంద్ర ప్రభుత్వం ఆదాయాన్ని ఖర్చుకు సరిపెట్టుకోకుండా ఉంది అందువల్ల గ్రాంటు ఎంతయిచ్చినా మార్కెట్‌లో ఋణాలు తీసుకొని మనకు ఇవ్వవలసిందే ఇంక కేంద్ర ప్రభుత్వసహాయం లేకుండా మన రాష్ట్రప్రభుత్వం మార్కెట్‌లో ఋణాలు తీసుకోవడం దుర్ఘటం అవుతుంది మనకు కావలసిన ఋణం అంతా మార్కెట్‌లో ఋణం తీసి ఇవ్వగలరు కేంద్ర ప్రభుత్వం మనకు గారంటీ ఇవ్వవలె!

(22-వ పేజి చూడుడు)

సర్దార్ భగత్ సింగ్

శ్రీ విజయకుమార్ సింహా

[1931, మార్చి 23 వ తారీఖున, సరిగ్గా 18 ఏళ్లక్రితం ఈనాడు, భగత్ సింగ్, రాజగురు సుఖ్ దేవులు లాహోరు జైలులో ఉరికంబము ఎక్కారు. ఈ వ్యాసరచయిత చాలా సంవత్సరాలతరబడి భగత్ సింగ్‌కు సన్నిహిత పరిచయుడు. 1929 లో లాహోరు కుట్రకేసులో, ఆజన్మాంతప్రవాస శిక్ష విధింపబడి అండమాన్సులో గడిపాడు. వీరభగత్సింగ్ జీవితంలోని కొన్ని సన్నివేశాలను, ఈవ్యాసంలో రచయిత వివరించాడు.]

సరిగ్గా 18 ఏళ్లక్రితం ఈనాడు 23, మార్చి 1931 న, భగత్ సింగు, తన యిద్దరు మిత్రులతో, లాహోరుజైలులో ఉరికంబం ఎక్కాడు (ఆనాడు లాహోరు ఒక పాకిస్థాన్ రాష్ట్రానికి ముఖ్య పట్టణము) ఆనాటినుంచీ ప్రతిసంవత్సరమూ, ఈనాడు, భారతదేశంలో ప్రతిచోటా వేలాదిజనులు సమావేశమయి, దేశమునకై తన అసువుల ధారవోసి, పురాణపురుషుడైన ఇమ్మహావీరుని సంస్మరణలు జరుపుకొంటున్నారు భగత్ సింగుపేరు భారతదేశంలో ఇంటింటా తెలిసిన పేరు భారత రాష్ట్రభాషలన్నిటిలోనూ భగత్సింగ్‌నుగూర్చిన గీతాలు ఆలపింపబడుతున్నాయి ఎన్నో కుటుంబాలలో ఆ పేరు బిడ్డలకు పెట్టుకొన్నారు కాని ఈనాటికీ, అతని జీవిత ఘట్టాలనుగూర్చి, సామాన్యప్రజకు బహుకొద్దిపాటి పరిచయం మాత్రమే ఉంది

రెండు దశాబ్దాల పూర్వకథ ఆనాడు ఇద్దరం కలిసిమెలసిఉన్న రోజులన్నీ జ్ఞాపకం తెచ్చుకొంటూంటే, ఆనాటి అనేకవిషయాలు, అతని జీవితపథంలోనివి, అతని వీరత్వాన్ని అచ్చుగుద్దినట్లు రూపొందించుకొన్నవి. అనేకం, నాస్మృతిపథంలోకి ముమ్మరంగా ముంచెత్తుకొస్తున్నాయి.

డిసెంబరు 1930 లో, అతనికి ఉరిశిక్ష విధించిన తర్వాత, కారాగారంలో, ఉరిశిక్ష పడ్డవాళ్లను ఉంచే కటకటాల ఇరుకుకొట్టులో బందీగా ఉన్నప్పుడు అతన్ని చూచాను. అతనికి, అతని మిత్రులు—రాజగురు, సుఖదేవ్‌లకు, ఆ క్రిందటి నెలలోనే ఉరిశిక్ష విధించారు. లాహోరు సెంట్రల్ జైలులో ముగ్గురిని మూడు విడి, విడి, కండెమ్నుడుసెల్సు (ఉరిశిక్షితులను ఉంచే కొట్టు)లో ఉంచారు. లాహోరు కుట్రకేసులో అతనితోపాటు ముద్దాయిలముగా నిల్చిన మమ్మల్ని మరి ఎనమండుగురిని యావజ్జీవద్వీపాంతరవాసశిక్ష విధించి అతని కొట్టుకు పక్కదొడ్డిలో ఉన్న ఖానాలలోనే ఉంచారు. నడి సీతాకాలపు ఉదయం. చలితో ఒళ్లంతా కొంకర్లుపోతూంది. అల్లాంటి సమయంలో ఛీఫ్ జైలరు నన్ను భగత్ సింగ్ సెల్లుకు నడిపించుకుపోయాడు. అతనిని ఒక్కసారి కలుసుకోనీయవలసిందనీ ప్రీవీకౌన్సిలుకు అప్పీలు పెట్టుకోవలసిన విషయంలో సంప్రదించుకోవలసిఉందనీ అధికారులకు పెట్టుకొన్న దరఖాస్తు మంజూరు అయిందని, నన్ను నడిపించుకువెళ్తూన్న జైలరు దారి దోవలో విశదీకరించాడు. గుండె ఆవేగంతో జైలరువెంట నడిచాను: శిక్షలు విధించబడ్డనాడు, ఒకరి కొకరము చెప్పుకొన్న వీడ్కోలు జ్ఞప్తికి వచ్చింది. మళ్ల ఒకసారి కలుసుకొనే, —బహుశా ఇది తుదిసారేమో — అవకాశం కలిగిందనుకొంటూ ఏదో ఆలోచనల మైకంలో ఉన్నాను. "బిజ్, తలం ఆగయే" (బిజయ్. వచ్చావా?)అంటూ సంతోషంతో అతను వేసిన కేక ఆ మైకంలోనుంచి తెలివిని తెప్పించింది. ఎదుట భగత్ సింగ్, తన నిత్యమందస్మితవదనంతో నిలిచిఉన్నాడు. ఏమీ మాట్లాడేందుకు నాకు నోట మాట రావటం లేదు ఏదో వింత అనుభూతిలో మునిగిపోయి ఉన్నాను. ఏ మిత్రునితో కలిసిమెలసి, ఎండలో వానలో, కష్టాలలో, సంవత్సరాల తరబడి పోరాడుతూ తిరిగానో, అంత సామీప్యంలో అతి దగ్గరిగా ఎదురెదుట నిలుచున్నా, అతను, ఏదో మరో ప్రపంచంలోనించివచ్చి పలుకుతూన్నట్లయింది అల్లాగే మాట పెకల్లేక నిలబడిపోయాను అతని కన్నులు ఆర్ద్రంగా అల్లాగే చూస్తున్నాయి నా మనస్సులోని సంక్షోభాన్నంతా అవగతం చేసుకొన్నానని ఆ హృదయం ఆకన్నులలోనుంచి పలుకుతూంది వెంటనే అతి సామాన్య ధోరణిలో, ఏ మాత్రం తొణకకుండా, అతను నా అప్పీలువిషయం మాట ఎత్తి, ఆ విషాదభావాన్ని కత్తిరించినట్లు తెగగొట్టాడు తేరుకొని తేలికగా అప్పీలు విషయం చర్చలోకి దిగగలిగాను సిమ్లాలో జబ్బుపడి, మంచంమీద ఉన్న, పండిట్ మోతీలాల్ నెహ్రూ, రాజకీయశిక్షితుల నందరినీ విడుదలచేయించగలిగేందుకు వ్యవధి దేశానికి చిక్కటం కోసరము ముందు అప్పీలు పడవేయవలసిందని మమ్మల్ని కోరాడు భగత్ సింగ్ మాటలు ఇంకా నాచెవుల్లో మోగుతున్నాయి "భాయీ, ఐసా నహోకీ, ఫంసీ రుక్ జాయ్" (భాయీ, ఉరిశిక్ష ఆగటం, జరగకపోవచ్చును) అన్నాడు

రాజకీయ ఖైదీలనందరిని వదిలేస్తారనే యద్విసమైన భ్రమ ఆతనికి లేదు కాని, ప్రాసిక్యూషన్‌వాదము నీరసంగా ఉండబట్టే, ముద్దాయీలు కోర్టులో లేకుండా పరోక్షాన్న విచారణ జరిపి శిక్షలు విధించబట్టీ, మృత్యుదండన తగ్గిస్తారేమో, అంతతో, విప్లవం నీరసపడి చితికిపోతుందేమో నని అతని భయం తను మృతి నంపటంవల్లనే, తన ఉద్యమానికి ఆ క్షణాన ఎక్కువ సేవ చేయగల్గినవాడనౌతానని నాకు విశదీకరించాడు నేను కూడా అతనితో ఏకీభవించాను. అందుకని, మామీద పెట్టిన లాహోరు కుట్రకేసు, చట్టబద్ధము గాదని శాస్త్రరీత్యా చెల్లదనీ మాత్రమే జనరల్‌గా అప్పీలు దాఖలుచేసేందుకే నిశ్చయించుకొన్నాము. అల్లాంటి అప్పీలు నెగ్గబోదని అతనికి పూర్తిగా తెలుసును అందుకని అప్పీలు కారణంగా చిక్కే వ్యవధిని, దేశమంతటా విప్లవోద్యమం వ్యాపింపచేయటానికి ప్రచారం చేయటానికి పరిపూర్తిగా ఉపకరించాలని అతని కోరిక మా చర్చలు ముగిశాక అమనస్కంగా జైలరు ఇక నేను బయలుదేరి నా సెల్లు చేరవలసిందని బహుమర్యాదగా చెప్పాడు క్షణకాలం ఒకరినొకరం గాఢంగా కౌగలించుకొన్నాము ఆ సెల్లులోనుంచి ఊబికి వస్తూన్న ఏదో ఉప్పెన, అతికష్టంతో కంటి కొలుకుల్లోనే ఆపుకోగలిగాను బరువెక్కిన పాదాలతో మళ్ళీ నా కొట్టు చేరుకున్నాను

దేశమంతా అతని ప్రాణం రక్షింపకోరుకొన్నప్పుడు, భగత్ సింగ్ మరణించాలనే కోరుకొన్నాడు తన విప్లవోద్యమం జీవించి ఉండగలందులకై తాను మరణించాలని కోరుకొన్నాడు ఉరితీయబోయేముందు, తన తమ్ముడు కులతారసింగ్‌కు వ్రాసిన ఉత్తరంలో ఇల్లా వ్రాశాడు.

"ఈ ఉషఃకాంతిలో ప్రకాశితుడయి, విధి నాపగలవా డెవడు?" - ప్రపంచము యావత్తూ మన కెదురై నిలిస్తే మాత్రం, వచ్చిన అపాయ మేముంది?—

"ప్రియమిత్రులారా, నేను జీవించవలసిన దినాలు సమాప్తమయాయి తెల్లవారుగట్ల ఉషఃకాంతిలో, చిన్న దీపపుకాంతి అంతరించిపోయినట్లు, నేను తెల్లవారగట్లనే అంతరించిపోతున్నాను మన విశ్వాసాలు, మన భావాలూ కూడా, మెరుపుకాంతిలా మెరిసి, ప్రపంచాన్ని వెలిగించగలవు ఈ సమయంలో ఈ పిడికెడు దుమ్ము, రూపరిపోతే, వచ్చిన నష్టమేమిటి?"

భగత్ సింగ్, శీలవిశిష్టతను, వీరత్వాన్ని తెలిపే, అనేక గాథసన్నివేశాలిల్లాంటివే అతని జీవితంలో చాలా ఉన్నాయి నిశితమైన తెలివితేటలు ఉన్నవాడు విప్లవకారుడయ్యాడు వస్తుత కళాశీలి సన్యాసితత్వం మనిషిలో లేదు ఒక విషయం జ్ఞప్తికి వస్తోంది "అసెంబ్లీ బాంబు కేసు"కి వారంరోజుల పూర్వం న్యూఢిల్లీ పార్కులో ఇద్దరం నిల్చుని కొందరు పిల్లలు సంతోషంగా ఆడుకొంటూంటే చూస్తున్నాం ఉండేఉండి భగత్ సింగ్ ఒక్క నిట్టూర్పు విడిచాడు ఈ విపదుర్వ్యదగ్ధసాంఘిక సంస్థలో, మనలాంటి యువకులు, బ్రతకటం కంటే, చావటమే మేలని కోరుకోవలసిన దుస్థితి కలిగిందంటే, ఆ దౌర్భాగ్యం ఏమని చెప్పను!"



సర్దార్ భగత్ సింగ్

అంటూ నిట్టూర్చాడు. భగత్ సింగ్‌కు సంగీతమంటే అతి ప్రీతి. సారస్వత మన్నా అంతే జీవితంలో అవే అతని విరామాలకు ఆటపట్టులు.

ప్రభుత్వాన్ని భగత్ సింగ్ కోరుకొన్న దొక్కటే. తనని, తనమిత్రుల్ని యుద్ధఖైదీలలాగా, తుపాకికాల్పుతో చంపమని కోరాడు. కాని ఆనాటి పరాయిప్రభుత్వం ఆ కోర్కెను నిరాకరించింది. చివరికి పగ తీరక, అడావుడిగా ఉరి తీసి, ఆ దేహాలనైనా దేశానికి అప్పచెప్పటానికి నిరాకరించింది. ఆదేహాలను ముక్కలు ముక్కలుగా నరికి కుప్పలు పోసి, చితుకుల మంటలలో కిరసనాయిలుపోసి దహనంచేసింది. దేశము కోపంతో కుమిలిపోయింది. ఆనాడు నెహ్రూ అన్నాడు: "అతను లేకపోవచ్చును. కాని అతన్ని తలచుకొని గర్వపడుతాము. ఇంగ్లండు మాతో రాజీబేరాలు తెచ్చినప్పుడల్లావాళ్లకి మనకీ మధ్యభగత్ సింగ్ శవము అట్టే ఉండనే ఉంటుంది."

విదేశపరిపాలన క్షోభ అంతరించింది. కానీ, వర్గరహితమైన ఏ సంఘాన్ని ఊహించుకొని కలలు కని భగత్ సింగ్ తదర్థమై తన ప్రాణాలు అర్పించాడో, ఆ స్థితి ఇంకా చేకూరలేదు. తన ఆశయమదేనని, దేశం చెప్పకొంది. కాని ఆ మార్గం కరుకురాళ్లతో, కష్టభూయిష్ఠమై ఉంది. ఆ నడకలో మన కాళ్లు నొప్పిపెట్టి అడుగులు తడబడినపుడు, భగత్ సింగ్, అకుంఠిత దేశభక్తి, అతని సాహసమూ జ్ఞప్తికి వచ్చి, పునరుత్సాహం మనలో రేకెత్తించి, ప్రయాణం పూర్తి అయేదాకా మనకు తోడ్పడగలవు.

ఆచార్య వినోబాభావే

శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి



వినోబా ఋషిపుంగవుల్లో గణింపదగినవాడు. 1940 వ సంవత్సరంలో జరిగిన వ్యక్తిసత్యాగ్రహంలో ప్రథమ ఆదర్శ సత్యాగ్రహిగ గాంధీజీ వినోబాను నిర్ణయించారు. అప్పటి నుండి అసాధారణమైన ఖ్యాతి లభించింది వినోబాకు. కాని మొదటినుండి నిర్లిప్తంగ ఉండవలె ననే ప్రవృత్తి గలవాడు వినోబా. గొప్ప సంస్కృత పండితుడు. దాదాపు 16, 17 భాషలు వినోబాకు వచ్చును. ఆయన స్మరణశక్తి అమోఘం. అన్ని మతముల ధర్మగ్రంథాల్ని బాగా అధ్యయనంచేసి జాగ్రత్తగా పరిశీలించిన వ్యక్తి. కేవలం అభ్యసించడమేగాక ఆచరణలో పెట్టి సాఫల్యం బొందినవాడు. మంచి ఉపాధ్యాయుడు. నైష్ఠికబ్రహ్మచారి. నిజంగా వినోబా జీవితాన్ని ధార్మికజీవిత మని చెప్పవచ్చు. ఆయన జీవితపు కాంతికిరణాలు రోజురోజుకు ప్రపంచంలోని నలుదిక్కులా ప్రసరించుతూ ఉన్నాయి.

మహారాష్ట్రంలోని పేరా తాలూకా గాగోద అను గ్రామంలో 11-9-1895 న వినోబాజన్మించాడు. తండ్రిపేరు నరహరి శంభురావు. తల్లి పేరు రుక్మిణి. ఆమెకు వివాహం తొమ్మిదవ ఏటనే అయిపోయింది. ఆమె 24-10-1918న తన నలుబదియవఏట చనిపోయింది. ఇంటర్మీడియట్ వరకు శంభురావు చదువు సాగింది. 1902నుండి 1930వరకు బరోడా సంస్థానంలో నౌకరీ చేస్తూ ఉన్నాడు. సంగీతంలో మంచి నిధి. సంగీతానికి సంబంధించిన కొన్ని పుస్తకాలు మరాఠీలో శంభురావు రచించాడు. 30-10-1947లో శంభురావు చనిపోయాడు.

వినోబా తల్లి బలంగా ఉండేది. పనులన్నీ తానే చేసుకుంటూ ఉండేది. ఆమెకు ఎనిమిది మంది మగపిల్లలు, ఒక ఆడపిల్ల జన్మించారు. వారిలో వినోబాజీ, బాలకోబాజీ, శివాజీ మాత్రం ఇప్పుడు జీవించియున్నారు. మిగతా వారంతా చిన్నతనంలోనే చనిపోయారు.

వినోబా రెండవ తమ్ముని పేరు బాలకృష్ణ. సాబర్మతి ఆశ్రమంలో చేరినప్పటినుండి ఆయన పేరు బాలకోబాగా మారింది. మరాఠీ, ఇంగ్లీషు, సంగీతంలో మంచి పండితుడు. 1919లో బాలకోబా సాబర్మతి ఆశ్రమంలో చేరాడు. మూడవవాడు జీవంతభాయ్ శివాజీ. 1921లో ఇల్లు వదలి ఆశ్రమంలో చేరాడు. వీరిద్దరూ కూడ వినోబాతో సమానంగఆశ్రమంలో బ్రహ్మచర్యజీవితం గడుపుతూ ఉన్నారు. ఇద్దరూ గాంధీజీకి అనుచరులే.

వినోబా తాత పేరు శంభురావు శివాజీ. వినోబా బాల్యంలో తన తాతవద్దనే ఉండి చదువుకొన్నాడు. తాతగారు ధర్మనిష్ఠ గలిగినవాడు. తల్లి దండ్రితో వినోబాకూడ బరోడా చేరాడు. బరోడాలో గవర్నమెంటు స్కూలులో 6వ తరగతివరకు చదివాడు. హైస్కూలులో చేరి ఫ్రెంచిభాష అభ్యసించాడు. తరువాత ఇంగ్లీషుకూడా నేర్చాడు. 1901లో ఉపనయనం చేశారు. 1909లో డ్రాయింగుపరీక్షలో ఉత్తీర్ణుడై 1916లో ఇంటర్మీడియట్ పరీక్షలో కూర్చునేందుకు బొంబాయి బయలుదేరాడు. వెంట వేడేకర్, తాగ్రే మొదలైన మిత్రులుకూడా ఉన్నారు. అంతా కలిసి బొంబాయి వెళ్లడం మాని కాశీ వెళ్లుదామనే ఉద్దేశ్యంతో సూరత్ చేరారు. కాశీనుండి హిమాలయాలకు వెళ్లి కొంతకాలం తపస్సు చేయాల్నని నిశ్చయం చేసుకొన్నారు.

కాశీలో ఒక జాతీయపాఠశాలలో ఉపాధ్యాయుడుగ చేరి రోజు రెండు గంటలుమాత్రం చదువు చెప్పడం ప్రారంభించాడు. మిగతా

(18 వ పేజీ చూడుడు)

వ్యవసాయం, ఆహారంగురించి తెలుసుకోవలసిన విషయాలు

యంత్రపరికరాల నుపయోగిస్తే భూమి సారహీనం కాగలదని ఐన్‌స్టీన్ హెచ్చరిక

[ఈ క్రింది వివరాలను గుజరాతీ గ్రామసంఘం తరఫున శ్రీ రామారాయి గారు కేంద్రపార్లమెంట్ సభ్యులకు కరపత్రాల ద్వారా అందచేశారు]

వ్యవసాయానికి ట్రాక్టర్లు మొదలైన పెద్ద యంత్ర పరికరాలు రసాయనిక ఎరువులు ఉపయోగిస్తే తాత్కాలికంగా పంటలు అధికంగా పండినా, భూమి సారం అతి శీఘ్రంగా క్షీణించిపోయి దేశానికి తీరని హాని కలుగుతుం దని ప్రపంచఖ్యాతి పొందిన విజ్ఞాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఐన్‌స్టీన్ ఇటీవల డా॥ అమరనాద్ ఝాతో చెప్పారు ప్రొఫెసర్ ఐన్‌స్టీన్‌ను కాశీ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సెలర్ డా॥ ఝా క్విబెక్‌లో అంతర్జాతీయ రోటరీ సమావేశంలో కలుసుకున్నారట ఐన్‌స్టీన్‌కు భారతదేశవిషయాల్లో చాలా శ్రద్ధ భారతదేశంలో రైతులకి ఈ హెచ్చరిక ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు

ఐక్యరాజ్యసమితియొక్క ప్రాచ్యదేశ ఆర్థిక సంస్థ గతడిసెంబర్‌లో ఆస్ట్రేలియాలో సమావేశమైనప్పుడు ఆసియా ప్రతినిధులు చాలామంది కూడా ఈ విషయమై హెచ్చరించారు

ప్రపంచఆహారవిషయసమావేశం వ్యవసాయంలో యంత్రపరికరాల్ని అధికంగా ఉపయోగించి పంటలు వృద్ధి పరచాలని చేసిన సూచనల్ని పై సమావేశంలో తీవ్రంగా విమర్శించారు

ఈ సందర్భంలో ఆస్ట్రేలియాసమావేశంలో ఫిలిప్పైన్స్ ప్రతినిధి ఈ క్రింది రీతిగా చెప్పాడు

"ఆహారోత్పత్తిసమస్య యంత్రపరికరాల నుపయోగిస్తే పరిష్కారంకాదు దక్షిణఅమెరికాలో కాఫీ, అన్నిదేశాల్లోనూ పంచదార ఈపద్ధతులపైన అత్యధికంగా ఉత్పత్తి చేసినందువల్ల ఎటువంటి దుష్ఫలితాలు కలిగాయో మనకు తెలుసును

"అమెరికానుంచి యంత్రపరికరాల్ని దిగుమతిచేసుకోడానికి ఫిలిప్పైన్స్‌లో అపారధనం ధారపోశారు జనాభా అధికంగా ఉండి వ్యవసాయవృత్తి ప్రధానంగాఉన్న ప్రాంతాల్లో యంత్ర పరికరాల్ని ప్రవేశపెట్టకూడదు"

యంత్రపరికరాల నుపయోగించినందువల్ల నిరుద్యోగం దారిద్ర్యం ప్రబలంగా వ్యాపిస్తాయి యంత్రపరికరాల వినియోగాల్ని ప్రచారంచేసేముందు సాంఘికసమస్యల్ని కూడా పరిశీలించి నిర్ణయాలు చేయాలని ఆస్ట్రేలియా ప్రతినిధి హెచ్చరించాడు

ట్రాక్టర్ల దిగుమతికి ఋణం

వెయ్యిపెద్ద ట్రాక్టర్లు, 14 వేల చిన్న ట్రాక్టర్లు విదేశాలలో కొని దిగుమతి చేసుకోవడానికిగాను, భారతప్రభుత్వం ప్రపంచబాంక్ వద్దనుండి రు 150 కోట్లు ఋణం కావాలని దరఖాస్తు పెట్టింది వీనిని ఉపయోగించి పంటవ్యాధుల వ్యాప్తివల్ల బీడుగా ఉంచేసిన 42 లక్షల ఎకరాల భూమినీ, ఊరికే బీడుగా పడిఉన్న 20 లక్షల ఎకరాల భూమినీ సాగులోకి తేవాలని ప్రభుత్వం స్కీములు తయారుచేస్తోంది

అంటే మన దేశంలో సాగుచేయతగిన మొత్తం భూమిలో పదింట ఒకవంతును కొత్తగా సాగులోకి తేవాలని ప్రయత్నిస్తున్నారన్నమాట దీనివల్ల ఉత్పత్తిచేయగలపంట మొత్తం 20 లక్షల టన్నులని అంచనా వేశారు

ఆహారం ఉత్పత్తి, దిగుమతి

1949 లో దిగుమతి చేసుకోవలసిన ఆహారం మొత్తం ముప్పై మొదలు నలభై లక్షల టన్నులు 1948 లో విదేశాలనుంచి దిగుమతి చేసుకొన్న ఆహారపదార్థాలకు ఖర్చు రు 110 కోట్లు 1949 ల దిగుమతి చేసుకోగలమని అంచనా వేసిన ఆహారధాన్యాల మొత్తాలు ఆస్ట్రేలియానుంచి గోధుమ ఏడులక్షల టన్నులు, రష్యానుంచి గోధుమ పదిలక్షల టన్నులు అంతర్జాతీయఆహారవిషయనిర్ణయసంస్థ మన దేశానికి నిర్ణయించగల కోటా 9 లక్షల 62 వేల టన్నుల బియ్యం

పోగా ఇంకా కావలసిన 12 లక్షల మొదలు 22 లక్షల టన్నుల ఆహారపదార్థాల్ని మన ఎగుమతులద్వారా కష్టంగా ఆర్జించుకునే డాలర్లు ఇచ్చి కొనాలి అంటే ఇవి అమెరికా అర్జెంటైనా మొదలైన దేశాలనుంచి అన్నమాట

1949 ఫిబ్రవరి 15 వ తేదీని భారత ప్రభుత్వ ఆహార శాఖా మంత్రి జైరాందాస్ దౌలత్‌రాంగారు దాదాపు రు 133 కోట్ల విలువగల ఆహారపదార్థాల్ని మనం దిగుమతిచేసుకోవలసి ఉంటుం దని పార్లమెంటులో చెప్పారు కొత్తగా ఎరువులువేసి పెంచినచోట్ల ఆహారం అదనంగా 55 లక్షల టన్నులు పండుతుందన్నారు ఇది 1949 జూన్ 30 వ తేదీకి సిద్ధంగా ఉంటుంది

అయితే ఇంతవరకూ గతసంవత్సరం దిగుమతి చేసిన 28 లక్షల టన్నుల ఆహారపదార్థాల్లో అయిదున్నర లక్షలటన్నులు పాడైపోయిందట చాలాకాలం నిలవఉండిపోయి, పంపకం ఆలస్యం అయినందువల్ల ఇదీవిధంగా పాడైందిట

భారతదేశ విభజనవల్ల మన అధినివేశంలో నూటికి 80 వంతుల ప్రజలు మన పాల పడ్డారు నూటికి 65 వంతులు గోధుమపంట, 69 వంతులు బియ్యంమాత్రం మిగిలాయి మొత్తం సాగయ్యే భూమిలో నూటికి 66 వంతు లుంది మనకు గోధుమసాగయ్యే భూమిలో నూటికి 54 వంతులే

రైతులకు 200 కోట్లు ఋణ మిస్తే కొరత తీరిపోతుంది

మన ఇరిగేషన్ స్కీములు, పెద్దప్రాజెక్టులు పది సంవత్సరాలకికాని ఫలించవు అప్పటి వరకూ ఆహారం దిగుమతి చేసుకోవలసిందే అంటే రు 1,300 కోట్లు ఖర్చన్నమాట

ట్రాక్టర్లు ఉపయోగిస్తే భూమి నిస్సారమైపోతుంది ఇప్పుడు పంట అధికంగా కనిపించినా క్రమక్రమంగా క్షీణించిపోతుంది

మంచి విత్తనాల నుపయోగిస్తే, చిన్న చిన్న పంట చెరువులు త్రవ్వించి సాగుకు ఉపయోగిస్తే, పంటబావులుకూడా తవ్విస్తే పంట రెండురెట్లు పెరుగుతుం దని విజ్ఞానశాస్త్రవేత్తలు, వ్యవసాయ శాస్త్రనిపుణులు చెప్పుతున్నారు

వ్యవసాయవిధానాల్ని గురించి ప్రచారం చెయ్యడానికీ, శిక్షణ నివ్వడానికీ సమాచారం ఎప్పటికప్పుడు తెలపడానికీ రు 10 కోట్లు ఖర్చుపెట్టితే ఎంతవరకూ ఫలిస్తుంది?

రైతులికి వ్యవసాయంగురించి చెప్పవలసిన విషయా లున్నవనేవా రున్నారు అనుభవం ఉన్న రైతులికి చెప్పతగిం దేముం దనేవా రున్నారు

కాని రైతులికి కావలసింది ఇప్పుడు పెట్టుబడి డబ్బు నాణ్యమైన విత్తనాలు కొనడానికీ, పంట చెరువులు, పంటబావులు తవ్వడానికీ బోదెలు కట్టి నీరు నిలవరించుకోడానికీ రైతులికి కావలసింది డబ్బు సర్కారు ధనసహాయం చెయ్యడంలో జరుగుతున్న జాప్యంవల్ల ఆ ధనం రైతులికి సకాలంలో ఉపయోగపడటంలేదు

అమెరికాలోనూ మనదేశంలోనూ కూడా వ్యవసాయశాస్త్రనిపుణు లేమి చెప్తున్నా రంటే

విత్తనాలు మేలుగాఉంటే పంట నూటికి 15 వంతులు వృద్ధి అవుతుంది అంటే 10 లక్షల టన్నులు అధికోత్పత్తి అన్నమాట

ఒక్కొక్కటి రు 2000 కు మించని ఖర్చుతో నిర్మించగల పంటబావులవల్ల యిరవయ్యేసి ఎకరాలు చొ॥ సాగు చేస్తే పంట రెట్టింపవుతుంది అంటే ఒక్కొక్క పంటబావివల్ల మూడు మొదలు అయిగుటన్నులవరకూ అదనంగా పండించవచ్చును కోటిరూపాయలు ఖర్చుపెట్టితే 5000 బావులు త్రవ్వొచ్చును 20 వేల టన్నులు ఆహారం అధికంగా పండించవచ్చును.

ఈలెక్కని నూరుకోట్లరూపాయలు ఖర్చుపెట్టితే 20 లక్షల టన్నులు అధికంగా పండించవచ్చును

అంటే పెద్ద ప్రాజెక్టుల అవసరం లేకుండానే మనదేశంలో ఆహారంకొరతను దాదాపు భర్తీ చెయ్యవచ్చును

నూరుకోట్ల రూపాయలు పెద్ద కష్టం కాదు మన రైతులు, పది, పదిహేను, లేక 20 సంవత్సరాల వాయిదాల్లో తీర్చగలుగుతారు

సంవత్సరానికి 130 కోట్లు చొ॥ నిత్యం ఆహారం దిగుమతిచేసుకోవడంకంటె రు 200 కోట్లు వెచ్చించి రైతులకు సహాయ మిస్తే సాలీనా 40 లక్షల టన్నులు ఆహారం మూడు సంవత్సరాల్లో అధికంగా పండించడం ఆరంభించవచ్చును

అట్లాంటిక్ సంధి నిబంధనలు

ఈ 8 మాసములనుండియూ రహస్య సంప్రదింపులు సాగి తత్ఫలితముగా రూపొందిన అట్లాంటిక్ ఒడంబడిక గ్రంథపాఠం మార్చి 18 న, 7 రాజధానులలోనూ ప్రకటింపబడినది ఈ ఒడంబడిక ప్రకారము, దానిపై చేవ్రాలు చేసిన ప్రతిదేశముమా, ఈకూటమిలోని మరి యే యితరదేశముపై రెట్టి దండయాత్రచేసినను, ఆ దేశమునకు ఆయుధచాలనముతో సహా, అవసరమని తోచిన సర్వచర్యలను తీసుకొని సహాయపడవలసియున్నది ప్రాంతీయసుస్థిరతకు ప్రమాదం వాటిలినను, ఆయాసభ్యత్వదేశముల రాజకీయ స్వాతంత్ర్య భద్రతలకు ప్రమాదము సంభవించినను, ఈకూటమియందలి దేశములన్నియూ సంయుక్తముగా సంప్రదింపులు జరుపునట్లుగా కూడ ఆ ఒడంబడికయందు అంగీకరింపబడినది

20 సం॥ పాటు అమలులో నుండగల ఈ ఒడంబడికపైన ఏప్రియల్ నాలుగవ తేదీన, వాషింగ్‌టన్‌లో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, బెల్జియం, కెనడా, లగ్జెంబర్గు, హాలండు దేశములు సంతకము చేయగలవు నార్వే, డెన్మార్కు, ఐస్‌లండ్, పోర్చుగల్, ఇటలీ— ఈ అన్ని దేశములూకూడ యీఒడంబడికయందు చేరవలసినదిగా ఆహ్వానింపబడినవి

దండయాత్రల నెదుర్కొను విషయమున తీసుకొనవలసిన చర్యలనుగూర్చి ఒడంబడికయందలి అయిదవ నిబంధనలో విస్పష్టముచేయబడినది ఇందు లెక్కింపబడిన సైనికచర్యల విషయమున, ఇటీవల అమెరికన్ కాంగ్రెస్‌లో తీవ్రగతిని వాదప్రతివాదములు చెలరేగినవి

ఆ నిబంధనయందు ఇట్లున్నది 'ఉత్తర అట్లాంటిక్ ప్రాంతముపై ఎట్టి దండయాత్ర జరిగినను, అట్టి దండయాత్రవిషయమున, దానిని ఎదుర్కొనటకుగాను తీసుకొన్న అవసరచర్యలనూ భద్రతామండలికి నివేదింపవలయును

ఈ ఒడంబడికను ఆచరణలోనికి తెచ్చుటకు వివిధదేశముల ప్రతినిధులతోనూ ఒక ప్రతినిధి మండలి యేర్పాటుచేయబడును ఈ మండలి యెప్పుడు సమావేశము కావలసినను వెంటనే సమావేశమగుటకు వీలుగా యేర్పాటుచేయబడును

ఈ మండలి తక్కిన రక్షణకార్యక్రమము నంతయూ యేర్పాటు చేయగలదు ఈ సంధిపై అధికారయుతములైన అంగీకారములు అమలు జరుగుటకు పూర్వమే, రష్యా తనకునూ తన అనుచరదేశములకునూ మధ్యగల రక్షణ సంబంధములను మరింత బలపరచుకొని, ఎదురెత్తులకు దిగవచ్చునని తలంపబడుచున్నది

'సాయుధదండయాత్ర' అను పదమునకు ఆ ఒడంబడికయందు ఈ దిగువ నిర్వచనము చెప్పబడుచున్నది

'ఇందు సభ్యత్వముగల ప్రభుత్వములకు సంబంధించిన భూభాగములపైగాని, యూరప్‌నందున్న ఆయా ఆక్రమణసైన్యముల యాధిపత్యమునందున్న ప్రాంతములపై గాని, అట్లాంటిక్ మహాసముద్రమునందు, మకరరేఖకునూ, ఫ్రెంచి అల్జీరియాకునూ నడుమ నున్న ఆయా ప్రభుత్వముల ఆధిపత్యములోని ద్వీపములపై గాని, ఆయా దేశముల నౌకావిమానబలములపై గాని సైనికచర్యల నెరపుట' - ఈ నిబంధన మూలముగా పశ్చిమ జర్మనీకి సంపూర్ణమైన రక్షణ యొసంగబడుచున్నది బెర్లిన్‌కు సరఫరాల నొసంగు విమానములకుగూడ రక్షణ కల్పింపబడినది

ఈ కూటమిలోని, అధికసంఖ్యాకుల అధికారయుతమైన అంగీకారము వెలువడగానే ఈ ఒడంబడిక అమలులోనికి వచ్చును అమలులోనికి వచ్చిన 10 సంవత్సరముల అనంతరం, ఈ ఒడంబడికను పునః పరిశీలింపవలసిన దని యే సభ్యత్వ దేశమైననూ కోరవచ్చును 20 సంవత్సరముల అనంతరం యే దేశమైనను, ఒక సంవత్సరం ముందుగా తెలియపరచి, తన సభ్యత్వమునకు రాజీనామా పెట్టవచ్చును

10 వ నిబంధనప్రకారము యితరదేశములను సహితము ఇందు పాల్గొనవలయు నని ఆహ్వానించుటకు అవకాశము కల్పింపబడినది

ఉపోద్ఘాతము

ప్రవేశిక ఇందలి సభ్యులు ఐక్యరాజసమితియందు సంపూర్ణవిశ్వాసమును ప్రకటించుచున్నారు అన్ని ప్రభుత్వములతోనూ, అందరు ప్రజలతోనూ కలసిమెలసి శాంతిగా బ్రతుకదలచుచున్నారు

వ్యక్తిస్వాతంత్ర్యము, న్యాయపరిపాలనముల సక్రమమై ప్రజాస్వామికముగల ప్రజల అందరి స్వాతంత్ర్య సాంప్రదాయ, నాగరికతలనూ రక్షించుటకు కృతనిశ్చయులై యున్నారు

ఉత్తర అట్లాంటిక్, ప్రాంతభద్రతాభివృద్ధులకు దోహదము చేయ సంకల్పించియున్నారు శాంతి భద్రతలు కాపాడుటకు సంయుక్తముగా పోరాడుటకు కృతనిశ్చయులై యున్నారు

నిబంధనలు

(1) ఐక్యరాజ్యసమితి ప్రాథమిక సూత్రములకు అనువర్తనముగా, పరస్పరము గల అంతః కల్లోలముల నన్నింటినీ, శాంతియుతముగా పరిష్కరించుకొనటకు అంగీకరించుచున్నారు ఐక్యరాజ్యసమితిఆశయములకు విరుద్ధమగురీతిని ఎట్టి ఆయుధచాలనమునకు గడంగకుండుటకు నిర్ణయించున్నారు

(1) తమ తమ స్వతంత్రసంస్థల నన్నింటినీ పెంపొందించుకొని, అంతర్జాతీయముగా శాంతి మైత్రులను పెంపొందించుటకు ప్రయత్నింతురు అంతర్జాతీయ ఆర్థిక విధానములలో గల సంఘర్షణను తొలగించి, ఆర్థిక సహకారములను పెంపొందజేయుదురు

(3) సాయుధ దండయాత్రలనుండి కాపాడబడుటకుగాను, వ్యక్తిగతముగానూ, సంయుక్తముగానూ కూడ బలసంపన్నతలను పెంపొందించుకొందురు

(4) ఇందు సభ్యత్వము గల యే దేశము యొక్క శాంతి స్వాతంత్ర్యములకైననూ ప్రమాదము సంభవించినప్పుడు అందరూ కలిసి సంయుక్తముగా యోజించి తగిన కార్యక్రమము నిర్ణయించెద

(20 వ పేజి చూడుడు)

కొత్త కాంగ్రెసును ప్రజాసంస్థగా చేయండి

శ్రీ శంకరరావ్‌దేవ్

కాంగ్రెసు మహాసభయొక్క కొత్త నిబంధనావళి ప్రకారముగా కాంగ్రెసు మెంబర్లను చేర్పించవలెనని రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీలను కోరడమైనది కాంగ్రెసు మెంబర్లను చేర్పించుట 1-5-49 తేదీ నాటికి ప్రారంభించి 31-8-49 తేదీ వరకు సాగించుచుండవలెను అటుపిమ్మట గ్రామ కాంగ్రెసు పంచాయితీ మొదలుకొని అఖిలభారత కాంగ్రెసు కమిటీవరకు ఎన్నికలు జరుగవలెను వర్కింగు కమిటీ తయారుచేసెడి కార్యక్రమము ప్రకారము గాయీ ఎన్నికలన్నియు జరుగును అప్పుడు కొత్త కాంగ్రెసుసంస్థ యొకటి అవతరించును

కొత్త నిబంధనావళి ప్రకారముగా 21 సం॥లు గాని అంతకంటె ఎక్కువ వయస్సుగాని కలవారందరును కాంగ్రెసు మూల సిద్ధాంతమును ఆమోదించుచు ప్రమాణ పత్రముమీద సంతకము చేసినయెడల ప్రాథమిక సభ్యులు కావచ్చును కాంగ్రెసు మహాసభయందు వయోజన వోటింగు పద్ధతిని అనుసరించినట్లయినది కాబట్టి కాంగ్రెసు సంస్థలో అత్యధిక సంఖ్యాకులు చేరుటకు వీలుగా దానిని విస్తరించినట్లయినది అంతేకాదు నిర్మాణ కార్యక్రమము సాగింపగల సమస్థలకు యిది ఆటపట్టుగా నుండగలదు అయితే, యీ రీతిగా యీ సంస్థ వికాసమును పొందుటకు వీలుగా కాంగ్రెసువాదులు కృషి చేయవలెను ఎందువల్లననగా, కాంగ్రెసు సంఘములను నిర్వహించెడి సమర్థులైన కార్యకర్తలే కాంగ్రెసుకు ప్రాణాధారమై యున్నారు కార్యకర్తగా నుండెడి కాంగ్రెసు వ్యవహర్త ఎవడైనను నికరమైన ఖద్దరుగా ధృవపరచబడిన ఖద్దరువస్త్రములనే ధరించవలెను అస్పృశ్యతను ఏవిధంగానైనను పాటించకూడదు భిన్నవతి సంఘ సామరస్యమునకు అయికమత్యము అవసరమనే నమ్మకము అతనికి ఉండవలెను ఇతర మతములవారిని గౌరవించవలెను జాతి మత కుల విభేదములతో నిమిత్తము లేకుండా అందరికి సమానావకాశము లుండవలెనను ధర్మసూత్రమునందు నమ్మకము కలవాడై యుండవలెను అంతేగాక, సదరు కాంగ్రెసు వ్యవహర్త ఏదైన జాతీయోద్యమమునందుగాని, నిర్మాణకార్యక్రమమునందుగాని కొంతకాలమును వినియోగించి పనిచేయుచున్నవాడై యుండవలెను గ్రామపంచాయితీ కాంగ్రెసు కమిటీకి గాక, దానికి పైన ఉండే కాంగ్రెసు కమిటీల వ్యవహర్తలందరును పైనచెప్పిన యోగ్యతార్హతలు కలవారై యుండవలెను భారతదేశమంతటను కాంగ్రెసు కమిటీలు వెలిసిన యెడల అటువంటి సమర్థులైన వ్యవహార్తలు వేలకొలదిగా సిద్ధముగుదురు కాంగ్రెసు సభ్యులందరును సక్యంగా కాంగ్రెసులో చేరినవారైనయెడల కాంగ్రెసు మహాసంస్థయొక్క స్వరూప స్వభావమే పూర్తిగా మారిపోవుచు దాని వ్యవహార లక్షణము తీవ్ర పరివర్తనము పొందగలదు అప్పుడు గాంధిమహాత్ముని సంకల్పానుసారముగా అహింసాత్మకమైన సాంఘిక ఆర్థిక విప్లవము సంభవించి న్యూనతాధిక్యతలు లేని అగ్రనీచ వ్యత్యాసములు లేని సాంఘిక సమత్వము సిద్ధింపగలదు కాని, యీ సంకల్ప మీడేరుటకు కాంగ్రెసు నాయకులు త్రికరణశుద్ధిగా కృషిచేయవలెను కాంగ్రెసువాదులు యీ విషమ పరిస్థితిలో ఉన్నత నీతి నియమములతో ప్రవర్తించనియెడల వారు దేశానికి గొప్ప అపకారమును చేసినవారగుదురు కాంగ్రెసు సజీవమై యుంటేనే భారతదేశము సజీవముగా వర్ధిల్లును

భారతదేశ మిప్పుడు యుగసంధిలో నున్నది కొత్త రాజ్యాంగపద్ధతి ప్రకారముగా జీవిత వ్యవహారము ఒక స్థిరమైన మార్గములోనికి రాలేదు మన రాజకీయ వ్యవహారముల క్లిష్టావస్థ ఇంకను తొలగిపోలేదు ముమ్మందింకను పెద్ద తుపానుల నెదుర్కొనవలసియున్నది చాలామంది యీ సంగతి గ్రహించుటలేదు ఏ కొద్దిమంది మాత్రమో తప్ప కాంగ్రెసు పెద్దలు కూడా చాలామంది ముందున్న ఉపద్రవములను గమనించుటలేదు యీ దేశ భవిష్యత్తు కాంగ్రెసు సంస్థయొక్క భవిష్యత్తుపై ఆధారపడి యున్నదని వారికి నచ్చజెప్పట చాలా కష్టసాధ్యము కాంగ్రెసు జెండా చేతబట్టి ప్రజలు స్వాతంత్ర్యమునకై పోరాడిరి ఈ పోరాటంలో జయించినది కాంగ్రెసు అయినప్పటికీ, కాంగ్రెసు యెడల ప్రజలకు యీ కృతజ్ఞతాభావము కలుగలేదు నేటికిన్నీ మన స్వాతంత్ర్యమునకు పట్టుగొమ్మ కాంగ్రెసు — మన ప్రాతసంప్రదాయములను అకస్మాత్తుగ ఒక్కసారిగా ఛేదించకుండా ప్రజాభిప్రాయ స్వాతంత్ర్యము ననుసరించి క్రమశః ప్రశాంతముగా మనము పురోభివృద్ధి చెందవలెను మన నూతన రాజ్యాంగ విధానమును తయారుచేయుచున్న రాజ్యాంగపరిషత్తు కూడా కాంగ్రెసు సంస్థచే కల్పింపబడినది విద్యాధికులు కూడా ఈవిషయములను గ్రహింపకపోవుట శోచనీయము మన కాంగ్రెసుయొక్క భవిష్యత్తునుగూర్చి శ్రద్ధగా ఆలోచించుటకు కూడా మన నాయకులకు వ్యవధిగాని తీరికగాని లభించుటలేదు స్వరాజ్యం లభించిన తర్వాతను, ప్రజాప్రభుత్వములు ఏర్పడినతర్వాతను కాంగ్రెసు సంస్థ అనేది ఉండ నవసరములేదనియు దానిని రద్దు చేయవచ్చుననియు కూడా కొందరువాదింప సాగిరి

కాని అటువంటి బుద్ధిజాడ్యము తొలగిపోయినది కాని ఇంకా అక్కడక్కడ ఒకరిద్దరు అటువంటి ఆలాపన చేస్తూనే ఉన్నారు ఈ దేశంలో నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వవిధానము ఏర్పడి మన స్వాతంత్ర్యఫలమును మనము భుక్తపరచుకో వలెనంటే కాంగ్రెసు స్థిరస్థాయిగా ఉండవలెనని ఇప్పుడు అందరూ అంగీకరిస్తూనే ఉన్నారు ప్రజలు ప్రతివిషయంలోను ప్రభుత్వసహాయమునే కోరుతూ దానినే ఆశ్రయించుకొని యుండుటకు అలవాటు పడేయెడల ప్రజలలో స్వప్రయోజకత్వము స్వయంసహాయము నశించగలవు ప్రజలు స్వీయశక్తిమీద ఆధారపడి సహజనైజ సామర్థ్యము కలవారై యుండుటకు సాధకము చేయవలెను స్వయంసామర్థ్యమే ప్రజాస్వామ్యమునకు మూలకందము

కొత్తగా ప్రభుత్వాధికారము మనకు లభించగానే కొంత ఉత్సాహం వ్యామోహం కలుగుతుంది స్వలాభాతిశయం కోసం కాకపోయినను దేశానికి సేవచేయవలెననే ఉత్సాహంతో నైనను అధికారపదవులకై ఆశ కలుగుతుంది కాని ప్రజలయందున్న దుర్గుణములేగాని సద్గుణములేగాని ఆ ప్రజాప్రభుత్వంలో ప్రతిబింబితమగుచుండును ప్రజలకు చిత్తసంస్కారమును కలుగజేయవలెనంటే, మనము వారియెడల అనురాగముతో, వారికి సేవచేయవలెను త్యాగబుద్ధిగ చూపవలెను అట్టి త్యాగబుద్ధితో కూడిన పరోపకార సేవను అనధికార సంస్థయైన కాంగ్రెసు సంస్థయే చేయగల్గినదై యున్నది అనేక ఏండ్లనుండియు దేశభక్తిని, ప్రజల ఆత్మప్రబోధమునకును, ప్రజాసేవకును త్యాగమునకును కాంగ్రెసు సంస్థయే ముఖ్యపీఠముగా నున్నది

భారతదేశము అనేక క్లిష్టసమస్యలను ఎదుర్కొనుచున్నది సంపూర్ణమైన ప్రజాప్రభుత్వమే యీ క్లిష్టసమస్యలను పరిష్కరింపగల్గును కొత్తగా తయారుకానున్న రాజ్యాంగ విధానములో యుక్తవయస్సు వచ్చిన ప్రతి స్త్రీకి పురుషునకు వోటు కలదు

మన దేశభవితవ్యము పదిహేను ఇరవై కోట్ల ప్రజల వోట్లపై ఆధారపడియున్నది వోటర్లు విద్యాహీనులని, సకల సమాచారమూ తెలియనివారనీ మన మెరుగుదుము ఈ ప్రజాకోటికి విద్య గంపి ప్రాతినిధ్య పరిపాలనావిధానములు సక్రమముగా కొనసాగించుట, వారిలో ఆత్మవిశ్వాసము కర్తవ్యజ్ఞానము కలిగించి వారి హక్కులను వారెరుగునట్లు చేయుట మహాకార్యమే గాని భారతరమైనది వారికి విద్యావాసన కలిగించుటలో విశేషము లేదు కేవల అక్షరజ్ఞానము వారికి రాజకీయజ్ఞానముగాని విలేచనగాని కలిగించ జాలదు అయోమయములో పడియున్న ఈ ప్రజాసముదాయానికి ఆధ్యాత్మిక నైతికబలము నివ్వవలసియున్నది

దీనికిగాను, వారిలో మానవులలోని మానవత్వముపట్లను మానవజాతి పరమార్థము పట్లను దృఢవిశ్వాసము కలుగజేయవలసియున్నది మనము మాట్లాడునది ప్రజాస్వామ్యవాదమే గాని ఆచరణలో నియంతృత్వ ముట్టిపడుచున్నది ప్రజాస్వామ్య మీనాడు నామమాత్రముగానే యున్నది ప్రాతినిధ్య పరిపాలనాసూత్రములు సుస్పష్టముగా వాస్తవముగా పాటించబడినప్పుడే మన దేశమున పార్లమెంటరి విధాన ప్రభుత్వము సుస్థిరము కాగలదు దక్షతతో నిర్వహించబడగల యవకాశము అప్పుడే కల్గును ఈ విషయమున మనలో కనీసజ్ఞానము కూడ లోపించినదని యంగీకరించిన మాత్రమున అది మన జాతీయత కవమానము కాజాలదు

ఇటీవల రాజ్యాంగపరిషత్సభలో రచిత రాజ్యాంగమును ప్రవేశపెట్టుచు డా॥ అంబేద్కర్ గారు మనలో రాజ్యాంగనియమబద్ధ నీతి లోపించినదని చెప్పినారు ప్రఖ్యాత గ్రీక్ చరిత్రకారుడు గ్రోట్ వాక్యములను డా॥ అంబేద్కర్ ఇట్లు పునర్వచించెను

"ఏ వర్గములోనూ జనాధిక్యతలో మాత్రమే గాన యావజ్జనసామాన్యమునందునూ నియమబద్ధ వర్తన క్షీణించినచో అప్పుడే ఏ ప్రభుత్వమైనా స్వేచ్ఛగా నిశ్చింతగా ప్రవర్తించుట కను వగును"

(అంగ్లంలో గ్రోట్ ఇక్కడ కాన్స్టిట్యూషనల్ మొరాలిటీ (*Consitutional morality*) అనే మాట వాడాడు)—అంటే ఆమాటకు గ్రోటు ఇచ్చిన అర్థ మిది "రాజ్యాంగ వివిధస్వరూపముల పట్ల అశేషగౌరవము కలిగి ఉంటూ, రాజ్యాంగబద్ధమైన సర్వస్వరూపముల అధికారములకు సుశిక్షితముగా లోగి ఉంటూ ఉండాలి అల్లా ఉంటూనే వాక్స్వాతంత్ర్యమును జారిపోనీకుండా అలవర్చుకోవాలి నిర్ణీతమైన చట్టములకు లోగిఉండే ప్రతి పౌరుని ప్రవర్తనమూ ఉండాలి అయితే ప్రభుత్వాధికారులు ప్రజావసరార్థం చేయవలసిన చేస్తూన్న ప్రతి పనిని బాహాటంగా చర్చించి విమర్శించే సత్తా ప్రజలకుండాలి ప్రతి పౌరుని హృదయంలోనూ, ఏపక్షసభ్యుడుగా ఉన్నప్పటికీ, ఎన్ని పక్షాలమధ్య ఎన్నిలుకలుక లున్నప్పటికీ, రాజ్యాంగ వివిధస్వరూపములూ, తన కెంత పూజనీయములో ప్రతి కక్షికి కూడా అంతటి పూజనీయములే అన్నట్టి గట్టి గుండెనమ్మకము ఉండగల్గిన స్థితి ఉండాలి"

నైతికంగా ఈ రాజ్యాంగధర్మం ప్రజలలో జీర్ణించిఉండటంమీదే "ప్రజాస్వామ్యంయొక్క ఉనికి ఆధారపడిఉంది అందుచేత, ఒక్క రోజులో, "ప్రజాస్వామ్యాన్ని" నిర్మించుకోవటం కష్టం నెలలు కాదు ఏళ్లు కాదు. కొన్నితరాల తరబడికూడా ఈ నిర్మాణం సాగించుకొని రావలసి ఉంటుంది కొత్త అలవాట్లు, ఒక్కసారిగా రావాలంటే కష్టం ప్రజాస్వామ్యం ఒక రాజకీయవాదం కాదు—మనస్సుకు పట్టవలసిన ఒక అలవాటు-జీవించవలసిన ఒక విధానము

ఈ దేశంలో, ఈ శైశవస్థితిలో ఉన్న ఈ ప్రజాస్వామ్యాన్ని ఎవరు పోషించాలి?—ఎవరు పోషిస్తారు?

కాంగ్రెసును మినహాయిస్తే, ప్రజాస్వామ్య తత్వం జీర్ణించుకొని, బలీయంగా సమర్థనీయంగా పనిచేయగల మరో సంస్థగాని, తత్వంగాని, రాజకీయపక్షంగాని మనకు లేదు మనదేశం భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉండవలెననుకొని కృషిచేస్తూన్నవారి కందరికీ, కాంగ్రెసుభవిష్యత్తు ఎల్లా ఉంటుంద అనేది చాలా ముఖ్యమైన విషయము

కాంగ్రెసు పూనుకొన్న మహాత్కార్యం జరగాలంటే, కేవలం ఉన్నతాదర్శాలు, ఉత్తమ ప్రణాళికలు అలంబనగా చేసుకొన్నంత మాత్రాన చాలదు ఆ మాటకి చూసుకొంటే, ఏ రాజకీయపక్షానికైనా కాంగ్రెసుకున్న ఆదర్శాలకంటే ఉత్తమ ఆదర్శాలు ఏమి ఉండగలవు? జయపురం కాంగ్రెస్ తీర్మానములలో ఒక తీర్మానము ఈ విధంగా ఉంది "గాంధీజీ నాయకత్వాన అహింసావిధానంలో రాజకీయ స్వాతంత్ర్యము సాధించుకోగలిగింది గాన, ఇక కాంగ్రెస్, సంఘస్వాతంత్ర్యాన్ని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించుకొని, తత్ఫలితంగా, భారతదేశప్రజలలో ప్రతిఒక్కరికీ కూడా, కుల, మత, వర్గ, వర్ణ వివక్షత లెట్టివీ లేకుండా, అభ్యుదయగతిలో నడిచేందుకు సంపూర్ణావకాశమియ్యగలగాలి"

ఈ వాక్యాలు నిజంగా మహత్తరమైనవి కాంగ్రెసు గర్భశత్రువులుకూడా, ఈ మాటలు, కాంగ్రెస్ పూర్వసంప్రదాయానికి తగినట్టుగా లేవనిగాని, మహాత్యాగాలకు, ఉత్తమవీరత్వాలకు ఈ మాటలు ప్రోద్బలకంగా ఉండవనిగానీ, అనలేరే! ప్రజలకు కలిగిన అనుమానమల్లా ఒకటే! కాంగ్రెస్‌లో తగినంత నైతికఉత్సాహముందా? కేవలం మాటలేనా, చేతలకుకూడా తగినంత శక్తిచైతన్యా లున్నాయా? లేక యివి వట్టి గాలికబుర్లేనా?—ఇదీ అనుమానము

అందుచేత, ఇప్పుడు, కాంగ్రెసుకున్న సమస్య, ఈ నైతికశక్తిని తగినంతగా తనలో పునరుజ్జీవితం చేసుకొని ప్రబలపై మరొకసారి నైతికనాయకత్వం వహించగల్గడం ఎల్లాగా అనేదే

కాంగ్రెస్ అధికారం స్వీకరించింది అందుచేత, అధికారాన్ని అంటిపెట్టుకొని వస్తూ, కనరాకుండా పనిచేసే అవినీతికీ, మాలిన్యానికీ, బలి అయిపోయే ప్రమాదం ఉంది అధికారం అనగానే, ధనము, వైభవమూ వెంటబడతాయి ధనవైభవాలు, మదోన్మత్తత తెస్తాయి ప్రజల విమర్శనను భరించగల ఓర్మి నశిస్తుంది అధికారములో ఉన్న వ్యక్తులు, ప్రజలకు కొంత భద్రత్వము చేకూర్చి, ఐహికంగా, నైతికంగాకూడా ప్రజను కొంత బాగుచేయ కలుగుతారేమో! కాని ఆ బాగుచేయటంలో చివరికి అవలంబించుకొనేది, అధికారయుతమైన పశుబలప్రయోగం తప్ప, కేవలం నైతికశక్తి కాదు పశుబలప్రభావం వలన, ప్రజలు పునీతులు కారు ఒక ఆదర్శం కోసం చేసిన త్యాగం, అనుభవించిన కష్టం, ప్రేమ హృదయంతో చేసిన ప్రజాసేవ, ఇవే ప్రజలను త్తేజితులను చేయగల్గినవి, ప్రజల జీవితానికి నైతికబలం చేకూర్చగలిగినవి-అదే గాంధీయ విధానము అతిసామాన్యమైన నిస్సంగజీవితం గడుపుతూ - సేవార్థమై జీవితాన్నంకితం చేసి, వ్యక్తిలోగాని, వర్గంలోగాని, సంఘములోగాని మార్పు తేవాలనుకుంటే, పశుబలంమీద కాక నైతికబలంమీద ఆధారపడటం ముఖ్యం

అధికారంలో ఉన్న వ్యక్తులు ఆమాదిరి జీవితం గడపాలంటే సహజంగా ఒక పరిమితిని

(20-వ పేజీ చూడుడు)

యూదురాజ్యస్థాపనతో తారుమారైన మధ్యప్రాచ్య రాజకీయాలు

[పాలస్తీనా యుద్ధంనుంచీ, ప్రస్తుత సంధిరాయబారాలనుంచీ మధ్య ప్రాచ్యం నూతనరూపం పొందుతున్నది ఇప్పుడిప్పుడే జన్మించిన రాజ్యంలో విజయగర్వంతో స్థిర నివాస మేర్పరుచుకుంటున్న ఏడులక్షల మంది యూదులు అరబ్ ప్రపంచంలోనే కాక తదావరణ నతిక్రమించి తమ ప్రభావాన్ని ప్రదర్శించగలరు]

[డేవిడ్ మార్టిన్]

బెన్‌గురియన్ ప్రభుత్వాన్ని ఇప్పటికైనా బెవిన్ గుర్తించాడు అయినా ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని తలెత్తకుండా చేయాలని అరబ్బులకంటె బ్రిటిష్‌వారే ఎక్కువ యత్నిస్తున్నట్లు కనిపిస్తున్నది యూదులు ఈజిప్టుయన్లు సంధి రాయబారాలు ప్రారంభించనున్న సమయానికి బ్రిటిష్ మిలిటరి విమానాలు నెగెవ్ ఎడారిపైకి వచ్చాయంటే అది కేవలం ప్రమాదంవల్లనే నన్నారు కాని అది కేవలం ప్రమాదమే అయితే చాలా వింతైన విషయం ట్రాన్స్‌జోర్డన్ ఓడరేవుల్లో బ్రిటిష్ సైన్యాలు దిగాయి బ్రిటిష్ ప్రభుత్వంమాదిరిగానే డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక అభిప్రాయాలుకూడా ఉంటాయని అంగీకరిస్తే, మధ్యప్రాచ్య దేశాలలో బ్రిటన్ కౌలుదారుగా కాక, యజమాని హోదాలో ఉన్నట్లు లోకం నమ్మాలన్నమాట

అక్కడి సంఘటనల్ని మరోరీతిగా చెప్పాలంటే? బ్రిటన్‌కు ఆయువుపట్టువంటి మార్గాలను సమీపంలో బలీయమైన రాజ్యమేది, అరబ్ రాజ్యంకాని యూదురాజ్యంకాని స్థిరపడకూడదని బ్రిటన్ తాపత్రయం అంతవరకూ బ్రిటన్ విధానం అర్థంఅవుతూనే ఉంది పూర్వం ఈజిప్టుపట్ల ఎటువంటి పద్ధతి అవలంబించిందో బ్రిటన్ ఆ పద్ధతినే ఇజ్రాయల్‌పట్లకూడా అవలంబిస్తోందనుకోవచ్చును బ్రిటిష్ పూర్వ రాజకీయ తంత్రాలు గమనిస్తే ఈ సంగతి స్పష్టంగా బోధపడుతుంది స్పెయిన్ దేశం మొరాకో ప్రాంతాన్ని బలపరుచుకోకుండా (జిబ్రాల్టర్‌కు పోటీ లేకుండా) చెయ్యడానికి "టాంజియర్ నిబంధన" విధించింది ఇటలీ బలీయమైన నావాదళం నిర్మించుకుని బ్రిటన్‌తో పోటీ చెయ్యకుండా ఇటలీపట్ల బ్రిటన్ నెరపుతోంది గ్రీస్‌లో ప్రభుత్వమేదీ స్థిరమైనది ఏర్పడకుండా చేసి నిత్యం లండన్‌పైన గ్రీస్ ఆధారపడేటట్లు చేసింది స్పెయిన్‌లో ప్రజాప్రభుత్వం వస్తే ఫ్రాంకో ఎంత చెడ్డవాడైనా అతని ప్రభుత్వంకంటె కూడా గట్టిగా బ్రిటన్ చెప్పినమాట వినదేమోనని భయపడి, ఫ్రాంకో-రిపబ్లికన్ పోరాటంలోనే, తదనంతరం స్పెయిన్ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా ఉంది అక్కడి బ్రిటన్ విధాన మేమిటంటే మధ్యధరా సముద్ర ప్రాంతంలో ప్రభుత్వాలు గట్టిగా చెప్పినట్లు వినకుండాఉంటే బ్రిటన్‌కు మిలిటరీ దృష్ట్యా మేలు కాదు

సత్తువచూస్తే ఇజ్రాయల్ రాజ్యం బలహీనమైనదే కాని నైసర్గిక ప్రాధాన్యం చాలాఉంది బ్రిటిష్ సైన్యాలే లేకుంటె సూయజ్ కాలువ ప్రాంతాన్ని యూదుసైన్యాలు ఇట్టే ఆక్రమించుకోగల స్థితిలో ఉంది మూడో ప్రపంచ యుద్ధంలో ఇజ్రాయల్ ఏపక్షాన ఉంటుందో చాలా ప్రాధాన్యత కలిగి ఉంటుంది ఈవిషయాన్ని బ్రిటన్ ఇదివరలో గ్రహించే ప్రయోజనం పొందగలిగింది జర్మనీకి ప్రతిగా నిలబెట్టడానికి యూదుసైన్యాలు చక్కగా పనికి వచ్చాయి అప్పుడు యూదులే అరబ్బులకంటె అధికంగా పనికి వచ్చారు యూదులతో బ్రిటన్ సహకారం ఎంత దూరం వెళ్ళిందంటే, ఇప్పుడు బ్రిటన్ ఎవరినిచూస్తే బెదిరిపోతుందో ఆ హగానాదళాలు జర్మన్ యూదు జాతికి చెందినవారు కాబట్టి నాజీదుస్తులతో నాజీదళాల వెనక ఉండి బ్రిటన్‌కు సహాయపడ్డారు

బ్రిటన్‌దూరంగా ఉన్నప్పటికీ ఇజ్రాయల్ కంటె ఉన్నతతరమైన స్థితిలో ఉందని తలచినంతవరకూ, అరబ్బులు తమకోరికలకు బ్రిటిష్‌వారు ప్రతిబంధకం కారుగదా అనుకున్నంతవరకూ, యూదులపైన బ్రిటన్‌ను ప్రయోగించడానికి వారు వెనుకాడలేదు

ఇప్పుడు రెండువిధాలా, అరబ్బులకు సంగ్రామం కలిగింది ఇటాలియన్లపైన వేవెల్ ప్రయోగించిన మిలిటరి తంత్రాలనే యూదుసైన్యాలు నెగెవ్ ఎడారిలో అనుసరించి నాలుగు అరబ్ దళాలను ధ్వంసంచేసి అయిదోదళాన్ని నిలిపివేశాయి ఇంతకంటె ముఖ్యమైన విషయం మరొకటున్నది బెవిన్, అస్లేల ఉత్తరువుల ప్రకారం సైన్యాలను పంపి యుద్ధానికి కవ్వించడంకంటె యూదునాయకులైన వీజ్‌మన్, గురియన్ల పోరుగు మంచిదేమో ననే అభిప్రాయం రియాదునుంచి కైరోవరకూ క్రమక్రమంగా వ్యాపిస్తున్నది

ఈ సఖ్యభావం కొత్తగాను మొదట ప్రపంచయుద్ధం తీవ్రంగా చెలరేగుతున్న రోజుల్లో అమీర్ ఫైజల్‌తో వీజ్‌మన్ సంధి చేసుకున్నాడు అంతకుపూర్వం యూదు ఉద్యమకారుడు థియోడర్ హెర్జల్ బాల్ఫర్ ప్రకటనవంటిది చేయాలనే ఉద్దేశంతో ఆ టర్కీ ప్రభుత్వంతో రాయబారాలు జరిపాడు కార్డోబా ఖలీఫాల దినాలలోనూ, మైమోనిడస్ కాలంలోనూ యూదులు అరబ్బులు తమతమ జాతీయ నాగరికతలను సమిష్టి సహకారాలతో వికసింపచేసుకున్నారు ఆ చరిత్ర ఇంకా వారి హృదయాలనుండి మాసిపోలేదు ఇస్మాయిల్, ఇజ్రాయిల్ సోదరులే

పాలస్తీనాలో అరబ్బుల జీవిత విధానాన్ని సంస్కరించడంలో యూదులు కృతకృత్యులైనారు ఆరవ్‌లో నివసించే అరబ్బీకంటె నబ్లస్‌లో నివసించే అరబ్బీ మేలైన నాగరికతలో ఉన్నాడు యూదుల పాలస్తీనాలో పరిస్థితి ఇంకా మేలుగా ఉంది అక్కడ ఒక జాతీయత కనపడుతుంది బలవత్తర రాజ్యాల సంఘర్షణలో నడిపించబడుతున్న ఆ జాతీయభావం ఇప్పుడిప్పుడే తిరిగి ఉద్ధరించబడుతోంది

తూర్పు అరబ్‌లో సహజంగా కనిపించే విప్లవ లక్షణాలు, సామ్యవాద లక్షణాలు ప్రబలంగా ఉన్న యూదులకంటె భూమియజమానుల ప్రాబల్యం అధికంగా ఉన్నంతవరకూ వారికి బ్రిటన్ మైత్రి బలంగా ఉంటుంది కాని ఇప్పుడా దేశాలలో, ముఖ్యంగా ఈజిప్టు సిరియాలలో భూస్వామ్యం ప్రాబల్యం తగ్గి, మధ్యతరగతులవారి ప్రాబల్యం అధికమౌతున్నది అరబ్ దేశాల ఆర్థికస్థితిని అవకాశం తీసుకుని కొల్లగొట్టగలరనే భయం వారికి ఇజ్రాయల్‌పైన ఉండవలసిన అగత్యం లేదు వారి అభ్యుదయానికి ఇజ్రాయల్ తోడ్పడుతుంది కూడా అంటే యూదులపట్ల విరోధంవృద్ధ విరోధకులలోమాత్రమే ఉన్నదనడం లేదు కాని ఇప్పుడు ఆ దేశాలలో తలెత్తుతున్న జాతీయవాదులకు యూదులపట్ల విరోధం ఉండే అవకాశం తక్కువ

మరోవిధంగా చెప్పాలంటే, ఇజ్రాయల్‌ను జయించడం సులువు గాదని నిరూపించబడింది గాబట్టి, ఇప్పుడు బ్రిటన్ నాటకం ఆడిస్తున్నట్లు ఇజ్రాయల్‌కు విరుద్ధం కాకుండా, బ్రిటన్‌కు విరుద్ధంగా ఇజ్రాయిల్‌ను ప్రయోగించడానికి అరబ్బులు ప్రయత్నిస్తే వారికి లాభదాయకంగా ఉంటుంది

అరబ్ రాజుల్లోకెల్ల విదేశాల సహాయం అత్యధికంగా కావలసి ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లా పట్ల బ్రిటన్ రోజురోజుకీ మొగ్గుతుండడం చాలా అర్థవంతమైనది కాని ఇతర అరబ్ దేశాలతో యూదులు సంధిచేసుకోగలిగినప్పుడు ఇంక అబ్దుల్లా ఒక్కడూ అట్టే కాలం నిలవలేడని గ్రహించి బ్రిటన్ చాలా చింత పడుతూ ఉండాలి

ఈ ప్రశ్నపైన డొమినియన్లు స్వతంత్రంగా వ్యవహరించడం బ్రిటన్ తలనెప్పికి మరో కారణం దక్షిణాఫ్రికా, కెనడా ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని గుర్తించడం బ్రిటన్‌కు గొంతులో వెలక్కాయ పడినట్లుంది

మృతసముద్రంలో పొటాష్‌తప్ప పాలస్తీనాలో సహజసంపద చాలా లోటు దీనివల్ల ముందుముందు చాలా చిక్కులుంటాయి కాని ప్రజలు చాలా చైతన్యవంతులు పోలండ్, చెకోస్లొవాకియాలవంటి పారిశ్రామిక దేశాలతోనేకాక రష్యాతోకూడా కిరికతి సన్నిహిత సంబంధం ఉండి పొరుగుదేశాలకు పెట్టుబడి ఇవ్వగలదు శాస్త్రవిజ్ఞాననిపుణుల్ని సహాయానికి పంపగలదు ఈ ముఖ్యప్రాంతంలో బ్రిటన్ పరపతి తగ్గడానికి ఇదొక ముఖ్యకారణం కాగలదు దీనికి తోడు ఇజ్రాయల్ అందరినీ ఎదిరించి నిలిచి విజయం సాధించింది బ్రిటిష్‌వారిని కాదని త్రోసిపుచ్చి ఈజిప్టు మనసారా ఇజ్రాయిల్‌తో సంధి చేసుకుంది సూడాన్‌వంటి సమస్యల్లో బ్రిటన్‌తో ఈపాటి సౌజన్యం చూపడం ఈజిప్టుకు కష్టం

అరబ్‌లీగ్ సాధించజాలకపోయిన మధ్యప్రాచ్యదేశాలమధ్య సహకారాన్ని ఇజ్రాయల్ పెంపొందింపచేయగలదు మధ్యప్రాచ్యంలో వివిధ జాతీయోద్యమాల్ని సమ్మేళనచేసి, అగ్రరాజ్య తంత్రాలనుండి ముక్తినిచ్చి, ఇజ్రాయల్ శాంతిస్థాపనకీ, ఆసియా దేశాల సముద్ధరణకీ ప్రధానపాత్ర నిర్వహించగలదు అవిధంగా చేయగల సమర్థత యూదునాయకులపైన ఉంది. ఇదివరలో యూదునాయకులు ఎక్కడా పాలనానిర్వహణలో గాని, యుద్ధరంగంలో గాని పొరపడలేదు అరబ్ మైత్రి విలువ వీరికి తెలుసును

అయితే అది దేనిపైన ఆధారపడి ఉంటుంది? ఇజ్రాయల్ స్వతంత్రంగా స్నేహంగా ఉండగలదని విశ్వసించగలదా, లేక ఉభయత్రా అన్యాయాక్రమణను నిరోధించలేక రష్యాతో మైత్రి చేస్తుందని అనుమానిస్తుందా అనే విషయాలపై ఆధారపడిఉంటుంది ఇంతవరకూ ఉభయవర్గాల మధ్య వైషమ్యాలను స్వప్రయోజనానికి తెచ్చుకుని ఇజ్రాయల్ ప్రభుత్వం సర్వస్వతంత్రంగా ఉండడం అమెరికాకుకూడా మేలేనని అమెరికా చూపగలిగింది కాని బెవిన్ విరోధంవల్లనూ తప్పుటడుగులవల్లనూ యూదులకు ఇంగ్లీషువారితో పొత్తు కుదరదని ప్రస్తుతపరిస్థితుల్ని బట్టి అనుకోవాలి కాబట్టి, బ్రిటిష్ తంత్రజ్ఞులు అమెరికన్ విదేశాంగశాఖవారితో చేసే వాదం ఏరీతిగా ఉంటుందో గ్రహించడం సులువే

బహుశా వారీవిధంగా అమెరికాతో వాదిస్తూ ఉండవచ్చును టర్కీకి వెళ్ళాలంటే మీరు పాలస్తీనాగుండా వెళ్ళాలి మీ దండయాత్ర ఆరంభించవలసినది "టర్కీ ప్రథమ దుర్గంనుంచే రష్యానుంచి, బాకూపెట్రోల్‌గనులు మినహా మిగిలినది ఇదొక్కటే మీరు పెట్రోల్ తెచ్చుకునే ప్రాంతంలోకి రష్యా ప్రవేశించకుండా చేయాలంటే మీరు టర్కీనుంచి మాత్రమే చేయగలరు మా మట చెప్పాలంటే, మేము ప్రాణాల్తో రక్షించుకోవలసిన ఆయువుపట్టు సూయజ్ కాలువవద్ద లేదు ఆఫ్రికాలో ఉంది పాలస్తీనాలో మీకే ప్రమాదం సంభవించకుండా ఎలా కాపాడుకోగలరు? ముందు జాగ్రత్త వహించవద్దా? విశ్వాసపాత్రులుగాని తీవ్రవాదులు యూదులకు కాదు, మీ సహాయం కావలసింది అరబ్బులకు మాత్రమే"

ఈ వాదమే బ్రిటిష్‌వారుకోరే రీతిని ఫలవంతమైతే, ఇది అరబ్బులకోసం కాదు, స్వలాభంకోసం బ్రిటన్ తిరిగి అరబ్ దేశంలో స్థావరం నెలకొల్పుకుంటుంది

చివరకు చాలావరకు భారతదేశంవంటి దేశాల వైఖరిపైన ఆధారపడిఉంటుంది ఆ దేశాలు తమ హితమేదో గుర్తించగలిగినట్లయితే తమ ప్రతిష్ఠ నుపయోగించి ఇజ్రాయల్‌ను బలపరిచి, ఆసియా ఖండానికి పశ్చిమ దిశలో బలీయమైన రక్షణ నేర్పరుచుకుంటారు యూదులు ఆసియాఖండంలో జన్మించారు బహుయాతనలనుభవించి ఈనాటికి స్వదేశం చేరుకుంటున్నారు



భారతప్రభుత్వ ఆహారశాఖామంత్రి జయరాందాస్ దౌలత్‌రాం మార్చి 5-న ఆలిండియా గోశాలల, పింజ్రాపోలుల మహాసభలో ఉపన్యసించినప్పటి దృశ్యము

కథానిక

ద్విజిహ్వ

"జయంత"

"కాలకంఠుని నాగుసర్పము
బుసబుస మూడ్చీ పడగ బుస్సంది
రెండునాల్కలు గండుమీసాలట్లు దూసింది
ఓహో చెవులు మోసింద"

ఎక్కడలేని ఉద్రేకం తెచ్చుకుని చదువుతున్నాడు రామారావు కవికొండలమహాకవి గీతాన్ని. కామయ్య శ్రద్ధగా వింటున్నాడు తాను చూచుకుంటూన్న ఖీలెక్కలు ప్రక్కన పెట్టి. అల్లుడు మామగారికి భావకవిత్వం అంటే చెప్పి ఈ గీతాన్ని పఠిస్తున్నాడు. సీత కూడా లోనుంచి వింటుం దనే రామారావు జోరుగా రాగం తీస్తున్నాడు.

"రెండు నాల్కలు గండు మీసాలట్లు దూసింది"

"రెండు నాలికలే?"

"ఔనండి ఈ పదం ఎంత ఉచితంగా వుందో చూచారా ఇక్కడ? ఈ రోజుల్లో మనుష్యులకి కూడా రెండు నాల్కలుంటున్నాయి"

కామయ్య పకపకా నవ్వాడు

"కొందరు ఎగట ఒకమాటా, వెనక ఇంకో మాటా ఆడతారు. కొందరు ఇప్పుడోమాట అప్పుడోమాట చెబుతారు. ఇదంతా సర్ప జాతే"

కామయ్య మౌనం వహించాడు తానా జాతిలో చేర నన్నట్లు.

"ఈనాడు బలహీనతని ఒట్టి మనిషి మారిపోతున్నాడు. లోభత్వం, అసూయ, దిగులు మనిషిని మంచిగా వుంచడం లేదు. ఏ పెట్టినో రాయినో చేసినా బాగుండును ఎవరికీ హానికరంగా లేకుండా. అలాకాక పెద్దమనుష్యులమని చెప్పుకుంటూ స్వార్థపరులై తమ శ్రేయస్సుకోసం ఇతరుల కీడుని కాంక్షిస్తున్నారు చాలామంది"

"ఏదో నాయనా, ప్రపంచం అంతా పల్లకీ ఎక్కితే మోసే దెవరు?"

"అదే మెట్టవేదాంతం. రోజులు మారాయి మారుతున్నాయి. పల్లకీలు పోయి విమానాలు వచ్చాయి. మోతగాళ్లు అవసరం లేదిక. అలాగే మనస్సులు, పాతపంథాలు మారాలి. ధనం యొక్క ఉపయోగం ప్రతీవాళ్లు అనుభవించాలి"

కామయ్య మనస్సు చివుక్కుమంది. అల్లుడు తననిగూర్చి మాట్లాడడం లేదుగదా!

రామారావు తనపెళ్లి జరిగినప్పటినుండీ కామయ్య లోభత్వాన్ని చవిచూచాడు. నూతన దృక్పథం గల మనిషిగనక లెక్క చేయక పోయినా మామగారు తనకి వాగ్దానాలు చేసిన వస్తువులే ఇవ్వకపోవడం మరచిపోలేదు. ఏమైతేనేం, సీతలో వుండే సుగుణాలు కామయ్య లోపాలన్నీ కప్పేస్తున్నాయి.

పాట మళ్లీ మొదలు

"వాడి ముమ్మొన వాలు, హుతభుక్
"

"అమ్మో, అమ్మో, పాము, పాము"

కామయ్య కంపించిపోయాడు. రామారావు పుస్తకం మూసేసేడు. ఆ కాలకంఠుని సర్పమే వచ్చిందా అనిపించింది. అల్లుడు మామలకి జారిపోతూన్న పమిటనేనా సర్దుకోకుండా పరుగెత్తుకువచ్చింది సీత. "నాన్నా, నాన్నా, వంటింట్లో కలుగులో పాము దూరింది. రా, వేగంగా"

ఇద్దరూ లేచారు. ఎలా పాకిందో ఈ సంగతి ఇరుగుపొరుగు వెంకన్నలో నలుగురు ప్రత్యక్షమయ్యారు క్షణంలో. వంటగదిలో కలుగు మాత్రం వుంది. కాని ఏమీ కనిపించదే! అయితేనేం సీతా, తల్లీ చూచారు పాము దూరడం. పాముల నాగన్నకు కబురు పోయింది.

* * * *

"కష్టం బాబూ కలుగు తవ్వి పట్టాలి. ఖర్చం అయిదేనా యిప్పించాలి"

"అదెల్లా నాగన్నా, మే మేం కుబేరులమా? ఒక్క రూపాయి తీసుకో—"

"క్షమించాలండి. తమ రియ్యకపోతే ఎవ రిస్తారు? మీ దాసుణ్ణి"

"అలా గనకు ఇంకో అర్ధ"

"కాదండి—నాయనగారు పిల్లలుగలవాణ్ణి. విషప్పురుగుతో పని"

"కాదు. ఆలస్యం చెయ్యకు. మళ్లీ ఆ సర్పం గోడలో మాయమవ్వచ్చు. రెండు రూపాయ లిస్తాను కానీ"

"కిట్టదండి బాబయ్యా. బరిమీదుంటే అలాగే అనొచ్చు. అయిదురూపాయలకి తక్కువయితే నావల్ల కాదండి"

ఈ బేరంలో గంట గడిచింది. చివరికి ఎలాగైతేనేం కామయ్య అయిదూ యివ్వడానికి వొప్పుకున్నాడు. నాగన్న నాగస్వరం ఆరంభించాడు.

* * * *

"నిక్కావలిస్తే పుచ్చుకో. లేకపోతే మానెయ్యి. ఈరూపాయిమీద కానీ యివ్వను"

"ప్రభువులు కరుణించాలి. అది నాగుబాము కాకపోడం నా తప్పుకాదు. అధమం మూడు రూపాయలేనా యిప్పించండి"

"ఒక్క దమ్మిడీ దొరకదు"

"అదేం న్యాయం బాబయ్యా. నే నేం కల గన్నానా?"

"న్యాయం లేదు గీయం లేదు. వెళ్లు నాకు పనుంది. పో, పో, అక్కర్లేకపోతే ఈ రూపాయికూడా దొరకదు. తీసేసెల్లాగ లేనేం విషం లేని ఈ గొడ్డుపాముని దయచెయ్యి"

సణుక్కుంటూ ఒక్కరూపాయితో నడచిపోయాడు నాగన్న. రామారావు నిర్ఘాంతపోయాడు మామగారి రెండు నాలుకలు చూచి. వెంకన్నలు బయటికి వచ్చి వెకిలిగా నవ్వుకున్నారు.

* * * *

టంగు టంగ్ టంగ్ టంగ్

చేతిలో చెంబు అక్కడే జారిపోయింది. ఆ చప్పుడు విని సీత పరుగెత్తుకొచ్చింది. పెరట్లోకి మూడడుగుల సర్పం పండుకుని వుంది. తండ్రి, కూతురూ లోపలికి పరుగెత్తుకుపోయారు. "నిన్నటినుంచీ సర్పమేదో తన్ని పగబట్టిందేమో" నని కామయ్య కంపించిపోయాడు.

"మీ నాన్న నిన్న పాములవాణ్ణి దగా చేశాడు. ఊరికే పోదు వాడి ఉసురు" అని రామారావు సీతచెవులో చెబుతున్నాడు. ఇరుగుపొరుగు వెంకన్నలు తిరిగి సిద్ధమయ్యారు. ఒక్కరికీ ధైర్యం లేదా పాముని సమీపించడానికి.

* * * *

"నాచేతకాదు బాబయ్యా, నిన్నటితో తేలిసింది"

"అలా గనకు నాగన్నా. ఇవిగో అయిదు రూపాయలు. మళ్లీ పాము పారిపోతుంది"

మామగారు చెబితే వినని నాగన్న రామారావు చెబితే వప్పుకున్నాడు. అయిదురూపాయలూ చేతిలో వేయించుకున్నాడు. నాగస్వరం మొదలుపెట్టాడు. ఆ పన్నగం పడగవిప్పి ఆడుతోంది. అంతా దూరంగా నుంచుని చూస్తున్నారు. నాగన్న పెట్టి పరిచాడు. ఆ సర్పం నాగన్నవైపే చూస్తోంది. చిరపరిచితునిలా. నాగస్వరం ఆగింది. ఆ పాము పెట్టిలో ప్రవేశించింది. పెట్టి చంకని పెట్టి నాగన్న శెలవు తీసుకుంటున్నాడు. వెంకన్న అతన్ని అడుగుతున్నాడు—"ఇంత సుళువుగా పట్టేవే! ఎప్పుడూ వినలేదు బరిమీద పాము ఇంత వేగం దొరుకుతుందని. నీ మంత్రం గొప్పది నాగన్నా!"

నాగన్న నిజం దాచలేకపోయినాడు.

"చిత్తం బాబూ, ఈ నాగరాజు మావాడే. ఉదయం తప్పిపోయాడు. మళ్లీ తన గూట్లో ప్రవేశించాడు. నా తండ్రి మా ధనం ఆయనే"

కామయ్య నిర్ఘాంతపోయాడు.

"అయితే, ఇదంతా నీ పన్నాగమే. నిన్న సొమ్ము దొరకలేదని నీ పామునే మా పెరట్లో వదలిపెట్టా వన్నమాట"

"చిత్తం బాబయ్యా, 'చేసిన పాపం చెబితే పోతుంది'" అని అమాయకంగా నవ్వుకుంటూ నాగన్న వెళ్లిపోయాడు.

రామారావు నాగన్న యుక్తిని మెచ్చుకున్నాడు. అంతేకాదు గోడవతల వెంకన్నలు మాట్లాడుకుంటూంటే ఇవతల మామగారిని పిలిచి వినమన్నాడు కూడా.

"రెండు నాలిక లున్న వాళ్లంతా యింతే. నిన్న మూడు రూపాయ లిస్తే తీరిపోయేదానికి కామయ్య మొత్తం ఆరు రూపాయలు సమర్పించుకున్నాడు" అని వాళ్లు నవ్వుకుంటున్నారు.

ఉరాషిమాటారో

మూలం
ఒక జపానుకధ

అనువాదం
తల్లాప్రగడ సూర్యగంగాధరరామారావు

పదునాల్గువందల సంవత్సరాలక్రితం సంగతి. ఉరాషిమా అనే బాలుడు చేపలవేటకి బయలుదేరాడు. మిట్టమధ్యాహ్నం. బాగా ఎండగా ఉంది. సుమినో తీరాన్ని విడిచి సముద్రం మధ్యకి వెళ్లాడు. చాలాదూరంలో ఆకాశం సముద్రాన్ని తాకుతోంది. కొన్ని తెల్లని మేఘాలు నీళ్లలోకి దూకుతున్నాయి. పర్వతశిఖరాలు కొన్ని ఆకాశంలో కలిసిపోయి సరిగా కనిపించటంలేదు. గాలి మందంగా వీస్తోంది.

ఉరాషిమా గాలంవేసి చాలాసేపు చూశాడు. గాలానికేదో తగిలినట్లయింది. పైకి తీసి చూశాడు. అదొక తాబేలు. జలదేవతకి ప్రియమయిన జంతువు. దానికి అపకారం చేయకూడదు. దేవుళ్లని ప్రార్థిస్తూ నీటిలోకి వదిలాడు.

అతనికి కింకేం దొరకలేదు. ఆరోజుని చాలా వేడిగా ఉంది—సముద్రం, గాలీ, అన్నీ నిశ్శబ్దంగా ఉన్నాయి. చల్లనిగాలి వీస్తూందేమో బోటులోనే నిద్రపోయాడు.

ఇంతలోకి నీళ్లల్లోంచి ఒక స్త్రీ పైకి వచ్చింది. నెమ్మదిగా అతన్ని తాకి లేపింది.

"నేను ఈ జలదేవుని కూతుర్ని. ఆశ్చర్యపడకు. నీ దయకి మెచ్చుకుని మా నాన్న నీ దగ్గరికి పంపాడు నన్ను. ఇవాళ నీవు ఒక తాబేలు ప్రాణాన్ని రక్షించావు. మా దీవికి పోదాం. నడు. అక్కడ ఎప్పుడూ వేసంకాలమే ఉంటుంది. సుఖంగా ఉందాం, రా"

ఉరాషిమా ఆమెకేసి ఆశ్చర్యంగా చూడ్డం మొదలెట్టాడు. ఇంతవరకు ఇంత అందమైన స్త్రీని తనెప్పుడూ చూడలేదు. కాని ఆమెని ప్రేమించక లేకపోయాడు. ఆ చల్లని సాయంకాలం ఇద్దరూ చెరో తెడ్డూ పుచ్చుకుని బోటుని నడుపుకొని పోయారు.

ఎప్పుడూ వేసంకాలమే ఉండే ఆ దీవికి బోటుని తీసికెళ్లారు. దూరంగా జలదేవుని భవనం కనిపిస్తోంది.

వరుణుని పరిచారకులు పెళ్లిదుస్తుల్తో వచ్చారు. తమ రాజుగారి అల్లునికి వందనాలర్పించారు.

వరుణకన్య ఇపుడు ఉరాషిమాకి భార్య. వివాహం అతివైభవంగా జరిగింది. రోజూ కొత్త వింతల్ని చూసి ఉరాషిమా సంతోషిస్తున్నాడు.

ఉరాషిమాకి ఎన్ని సౌఖ్యాలున్నా ఒక విషయానికి గుండెల్లో దిగులుగా ఉంది. తలిదండ్రులు తనకోసం ఎదురుచూస్తూంటారు. చివరకి భార్య నడిగాడు, ఓసారి తల్లినీ, తండ్రినీ చూసొస్తానని.

వరుణకన్య ఈ మాటలకి విచారపడి యిలా అంది "మీరు వెళ్లిపోతారంటే నాకు బాధగా ఉంది. మళ్లీ తిరిగి రారేమో నని భయం వేస్తోంది. నేను మీకో చిన్న పెట్టె యిస్తాను. మీరు మళ్లీ నా దగ్గరకి రావడానికది ఉపయోగిస్తుంది. నేను చెప్పినట్లు చేయండి. ఆ పెట్టెని ఎప్పుడూ తెరవవద్దు. అది తెరిస్తే మళ్లీ మీరు నన్ను కలుసుకోలేరు"

ఆమె ఒక చిన్న పెట్టె యిచ్చింది. దాన్ని సిల్కుతాళ్లచేత కట్టేశారు. ఈ పెట్టె, వరుణుని అంతఃపురంనుంచి తెచ్చిన కొన్ని ఆభరణాలు, ఉరాషిమా చేపలుపట్టేందుకు వెళ్లే దోవలో నున్న 'కెనగావా' అనే దేవాలయంలో ఇప్పటికీ ఉన్నాయి.

ఉరాషిమా భార్యని ఓదార్చాడు. ఎప్పటికీ ఆ పెట్టె తెరవననీ, అఖరికి తాళ్లనయినా వదులు చేయననీ వాగ్దానం చేశాడు. ఉరాషిమా పెట్టె తసకొని ప్రయాణం సాగించాడు.

అంతా నిశ్శబ్దంగా ఉంది. ఎప్పుడూ వేసంకాలమే ఉండే ఆ దీవియొక్క ఆకారము మనోవీథిలో ప్రత్యక్షమయింది. ఎదురుగా సముద్రం, ఆకాశం కలిసినచోట జపాన్ దేశపు నీలికొండలు కన్పిస్తున్నాయి. తీరాన్ని చేరుకున్నాడు. అతనికి ఆశ్చర్యం వేసింది. తన తండ్రిపూరిగుడిసె లేదు. అక్కడ యిళ్లున్నాయి. అదీ ఒక వూరే. కాని అన్నీ కొత్తగా ఉన్నాయి. నేలమీద తనకి జ్ఞాపకం ఉన్న చిహ్నాలేవీ లేవు. అందరిలోనూ, తనొక్క క్రొత్తవాడయ్యాడు. తండ్రి నివసించే చోటుకోసం వెతికి విసిగిపోయాడు. కొందరు జాలరులు ఇతన్ని చూసి ఆశ్చర్యపోయారు.

చేతితో కర్రపట్టుకుని ఒక ముసలివాడు అక్కడికి వచ్చాడు. "ఉరాషిమాకుటుంబం నివసించే యిల్లే"దని అడిగాడు ఉరాషిమా. ముసలివాడు ఆశ్చర్యపోయాడు.

"ఏవూరు మీది! నీకు అతని కథ తెలియదేమో. నాల్గువందల సంవత్సరాలక్రితం చేపలు పట్టడానికి ఉరాషిమా సముద్రంమధ్యకి వెళ్లి అక్కడ నీళ్లలో మునిగిపోయాడు. అతని జ్ఞాపకార్థం మేము ఇక్కడ ఒక సమాధి కట్టాము. అతని యిల్లెక్కడ అనడుగుతావేం? మూఢుడిలా ఉన్నావు" అతని అజ్ఞానానికి నవ్వుకుని ముసలివాడు వెళ్లిపోయాడు.

తన జ్ఞాపకార్థం కట్టబడిన ఆ సమాధివద్దకు వెళ్లాడు. తండ్రిదీ, తల్లిదీ, ఇంకా అనేకమందివీ గోరీలు అక్కడున్నాయి. పాచిపట్టి వాటిమీద పేర్లు చదవడం కష్టంగా ఉంది.

తనొక విచిత్రమయిన శక్తిచేతుల్లో కీలుబొమ్మనయినా నని తెలుసుకున్నాడు. వెంటనే సముద్రతీరానికి నడిచాడు—తన భార్య యిచ్చిన పెట్టె చేతిలో నుంచుకొని.

తన భార్యకిచ్చిన వాగ్దానం మరచి సిల్కుతాళ్లు విప్పి, నిర్లక్ష్యంగా పెట్టె తెరిచాడు!!

వెంటనే ఒక తెల్లని, చల్లని నీటియావిరి మేఘంలా నిశ్శబ్దంగా ఇవతలికొచ్చింది. నెమ్మదిగా దక్షిణాభిముఖంగా వరుణదేవుడిదీవి వైపుకు వెళ్లిపోయింది. అంతకంటె ఆ పెట్లో ఇంకేం లేదు!


తన సౌఖ్యం తనే నాశనం చేసుకున్నానని అప్పుడు తెలిసికొన్నాడు. తన భార్యవద్దకు ఈ జీవితంలో వెళ్లలేడు. నిరాశతో పెద్ద కేకవేసి గట్టిగా ఏడ్వడం మొదలెట్టాడు.

ఒక క్షణం గడిచింది. ఆశ్చర్యం!!! అతని ఆకారం పూర్తిగా మారిపోయింది. పళ్లన్నీ ఊడిపోయాయి. తల ముగ్గుబుట్టలా నెరసిపోయింది. ముఖం ముడతలుపడింది. వేళ్లు కొంకర్లు పోయాయి. బలం క్షీణించిపోయింది. నిర్జీవమైన ఆ శరీరము నాలుగువందల శీతాకాలాల్ని చూస్తూ ఇసుకలో పడి ఉంది.


వార్తా చి



చెన్నపట్నంలో ఈజిప్టు పత్రికారచయితల రాయబారవర్గం.




అలహాబాదువద్ద త్రివేణీ సంగమంలో శ్రీమతి స
జరుపుచున్న ఊ



అఖిలభారత వాణిజ్యసభాసమితి సమావేశం.





ఢిల్లీలో జరుగుతున్న వంగసాహిత్య సమ్మేళ
డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారు ఉపన్యసిస్తున్నా




నందలూరులో కడపజిల్లా రాయలసీమ అభివృద్ధి మహాసభ దృశ్యాలు.







రోజనీదేవి అస్థికలను నిమజ్జనము చేయుటకు
రేగింపు దృశ్యం.



ఢిల్లీలో లలితకళా ప్రదర్శనం ప్రారంభించినప్పుడు ఆహ్వానింపబడిన ఈజిప్టు పత్రికా రచయితలు.


...త్రాలు


చెన్నపట్నంలో ప్రదర్శించబడిన జట్ "వాంపైర్" విమానాలు.

కుడిప్రక్క చిత్రంలో పెట్రోల్ నింపుచున్న దృశ్యం.





ం:
రు.






దాదాపు శబ్దవేగంతో ప్రయాణం చెయ్యగల చిన్నవిమానాలు.
కాలిఫోర్నియాలో నిర్మించబడినవి.







"కాంతిమతి కథ"

శ్రీ నేమాని వీరభద్రరావు

పూర్వకాలంలో వుత్తర హిందూస్థానంలో ఒక రాజకుమారుడుండే వాడు. అతడు ఒకనాడు వేటకని, అడవికి బయలుదేరేడు. ఆరోజున సూర్యుడు చాలా తీక్ష్ణంగా వున్నాడు. ప్రొద్దెక్కిన కొలదీ ఎండ ఎక్కువై పోతూంది రాజకుమారుడు చాలా సుకుమారి అవటం మూలంగా ఆ ఎండ భరించలేక ఒక చెట్టుక్రింద పడుకున్నాడు.

నిద్రనుంచి లేచేక ఆ రాజకుమారునికి ఆకలేసింది. అమ్మ యిచ్చిన రొట్టెల మూట విప్పి ఒక రొట్టె తీశాడు. కాని అందులో ఒక చీమ వుంది. దాన్ని ప్రక్కకి పెట్టి రెండవదాన్ని తీశాడు. అందులో రెండు చీమలున్నాయి. యిలాగ తీసిన రొట్టె లన్నింటిలోను చీమల సంఖ్య ఎక్కువై పోతూంది రాజకుమారునికి ఆశ్చర్యం వేసింది. అతనిదగ్గర యిరవై రొట్టె లున్నాయి. యిరవయ్యో రొట్టెలో యిరవై చీమల మధ్యను ఒక పెద్ద చీమ ఉన్నది బహుశా యీ పెద్దచీమ చీమలన్నిటికీ రాజేమో అనుకున్నాడు పెద్ద చీమ రొట్టెలోనుండి వస్తూంటే రాజకుమారుడు "యీ చీమలకు అంతు లేదులా వుంది. యీ రొట్టెలన్నీ వాటినే తినమను" అని విసుక్కొని ఆ క్షణంలోనే "పాపం, వాటి కెవరు పెడతారు? తిన నియ్యి" అని జాలి పడి వదిలేసి తాను తిరిగి నిద్రపోయేడు.

అతనికి గాఢనిద్ర పట్టేసింది ఒక కలకూడా వచ్చింది కలలో చీమల రాజు కనపడి "ఓ రాజకుమారా, నీ రొట్టెలన్నీ మేము తిన్నాము. మేమందరమూ నీకు కృతజ్ఞులయుగా వుండవలసినదే నీవు ఏ పని చెప్తే దానిని చెయ్యటానికి సంసిద్ధులమై వున్నాము" అని అంది

అంత రాజకుమారుడు "నీవు నాకేం యివ్వగలవు? నేను నీ మంచి ఏమి కోరగలను? నాకు కావలసినవన్నీ వున్నాయి పైగా ఒకరికి యివ్వటానికి కూడా లోటు లేదు" అన్నాడు.

"నీకు కావలసినది, అదంటే విసుగు జనించని దొకటుంది అదే రాజకుమార్తె అయిన కాంతిమతి నువ్వు ఆమెను వివాహమాడాలి" అంది చీమల రాజు

"ఆమె ఎక్కడుంది? ఆమెఅందం గురించి యిదివరలో వింటూవచ్చేను గాని, ఆమెను ఎరుగును" అన్నాడు రాజకుమారుడు

"నాకూ అంతే తెలుసునుగాని, ఒక్క సంగతి నేను నొక్కి చెప్పగలను. ఆమే నీకు తగిన భార్య. నీకు వివిధమైన సహాయం కావలసినా, నన్ను తలచినంతమాత్రాన నా సైన్యంతో వచ్చి సహాయం చేస్తాను" అంది చీమలరాజు

రాజకుమారునికి మెలుకువ వచ్చింది చీమల రాజు అన్నముక్కలన్నీ జ్ఞాపకం వున్నాయి యింకా చీమలు 'అక్కడున్నాయేమో' అని చూసేసరికి అక్కడ ఒక్కటీ లేదు ఎలాగైనా కాంతిమతిని వెతకాలనుకున్నాడు

అడవి మార్గం వెంట ప్రయాణం చేసి కడకు ఒక దొరువు దగ్గర కొచ్చాడు అక్కడ ఒక పెద్ద పులికి కాలిలో ముల్లు గ్రుచ్చుకొని బాధ పడుతూండటం చూసేడు వెంటనే రాజకుమారుడు తన నోటితో ఆ ముల్లును లాగి, కాలు కడిగి, పుండును మాన్పే ఒక ఆకును కట్టేడు యింతలో ఆడపులి వచ్చి "మనకు చాలా ఆకలిగా వుంది యితన్ని ఆహారంగా చేసుకుందామా?" అని భర్తతో సంప్రదించింది.

"అలా ఎంత మాత్రం వీలుపడదు. యితడు మన కుపకారం చేశాడు మనం కృతజ్ఞత చూపాలి" అంది మొగపులి రాజకుమారుని వైపు తిరిగి "ఓ రాజా, మేము నీకు సహాయం చెయ్యటానికి సిద్ధంగా వున్నాం నీకేం కావాలో చెప్పు" అంది నాకేమీ అక్కర లేదు గాని "కాంతిమతిని వివాహమాడదామని కోరికగా వుంది ఆమె ఎక్కడ దొరుకుతుందో నాకు చెప్పాలి" అన్నాడు రాజకుమారుడు పెద్ద పులి రాజకుమార్తె వుండే దేశానికి మార్గం చూపెట్టింది అది అనేక అడవులు, కొండలు దాటి వెళ్లవలసిన మార్గం రాజకుమారునికి ఏమీ తోచింది కాదు. అతని నిరుత్సాహం చూసి పెద్దపులి "అయ్యా, నీకే భయం లేదు కొంత దూరం వెళ్లేక ఒక అడవి వుంటుంది అక్కడ ఒక పవిత్రమైన మనిషి వున్నాడు. అతని దగ్గర మూడు విచిత్రమైన వస్తువు లున్నాయి. అవి నీకు రాజ కుమార్తెను చేకూర్చ గలవు" అంది

రాజకుమారుడు కష్టపడి ఆ పవిత్రమైన మనిషిదగ్గరకు చేరుకున్నాడు అతడు ఒక చెట్టు క్రింద కూర్చున్నాడు. అతనిదగ్గర ఒక పాత్ర, ఒక తివాచీ, ఒక సంచి వున్నాయి పాత్ర నిండా ఎప్పుడూ నీరు వుంటుంది. తివాసీ ఎక్కడికి కావాలిస్తే అక్కడకు తీసుకు పోతుంది సంచి ఏమి కోరితే దానిని సమకూరుస్తుంది సన్యాస దగ్గర రాజకుమారుడు సాష్టాంగపడి, "స్వామీ, మీ సహాయం కావాలి నాకు" అన్నాడు. యోగి రాజకుమారుని దీవించి "నీ కేం గావాలి?" అన్నాడు తాను కాంతిమతి నివసించే దేశం వెళ్లాలనీ, అతనిదగ్గర వుండే మూడు విచిత్రమైన వస్తువులు యిచ్చినట్లయిన, తిరుగు ప్రయాణములో అతనికి అందజేయగల ననీ చెప్పాడు యోగి "ఎందు కామె నీకు?" అని అడిగాడు

"అయ్యా, ఆమెను ప్రేమించాను. ఆమెను వివాహం చేసుకోవాలి" అన్నాడు కాని యోగి అంత సులువుగా తన విచిత్రమైన వస్తువులను యియ్యలేదు. రాజకుమారుని కండ్లలోకి తేరిపార చూసి అతనిలో కార్యదీక్ష కనిపెట్టి, తన మూడు వస్తువులు రాజకుమారునికి ఎరువు యిచ్చేడు కాని రాజకుమారుని గుర్రాన్ని మాత్రం తన వద్ద వుంచుకుంటానన్నాడు. తివాసీ మీద పడుకొని కాంతిమతి దేశంలో వుండాలి అని అనుకుంటే వెంటనే ఆ దేశంలో వుంటావని చెప్పేడు రాజకుమారుడు సంచి, పాత్ర, తీసుకొని తివాసీ పరచి, దానిమీద పడుకున్నాడు రాజకుమారుడు కాంతిమతి దేశంలో వుండాలని తలుచుకొనేసరికి, అడవులు, పర్వతాలు దాటి కాంతిమతి దేశంలో వున్నాడు ఒక చిన్న గుడిశముందు దింపబడ్డాడు రాజకుమారుడు గుడిశ యొక్క తలుపు తట్టగానే ఒక ముసలమ్మ తలుపు తెరిచింది రాజకుమారుని చూడగానే "అయ్యా, యిక్కడ ఒక్క నిమిషమైనా వుండద్దు రాజభటులు చూసేరంటే నిన్ను బ్రతకనియరు" అంది "నన్ను బ్రతకనియ్యక పోవటానికి గల తప్పు నే నేం చేశాను" అన్నాడు రాజకుమారుడు "ఈ రాజ్యంలో ఎవరూ కూడా అతిథుల్ని తమ యిండ్లకు రానియ్య కూడదు ఎందరో ఆ విధంగా వచ్చి రాజకుమార్తె, నిమ్మని రాజుని వేధించారు అందుచేత రాజుకి విసుగెత్తి యిట్టి కఠిన ఆజ్ఞను విధించాడు కనుక నీకు ఆశ్రయం ఎంత మాత్రం యియ్యలేను" అంది.

"అమ్మా, యీ రాత్రికి ఆశ్రయం యియ్యక తప్పదు యీ చీకట్లో ఎక్కడికి పోగలను" అని బ్రతిమాలాడు. రాజకుమారుడు ఆమెను కొంచెం తినటానికి అడిగేసరికి "అయ్యా, నీకు ఆశ్రయం ఎలాగో యిస్తాను గాని, తినటానికి నాకే లేనప్పుడు నీ కెలా యివ్వగలను?" అంది ఆ పైని రాజకుమారుడు తన పాత్రను సంచిని క్రింద పెట్టి, భోజనం కావాలని స్మరించుకున్నాడు వెంటనే సంచి తెరుచుకుంది అందులో యిద్దరికి సరిపడిన భోజనం వుంది ముసలమ్మ నీరు తెద్దామని బయటికి వెళ్లబోతూంది. యింతలో రాజకుమారుడు "అమ్మా, వెళ్లవద్దు. యిక్కడే సరిపడిన నీరు వుంది" అని పాత్రని తట్టేసరికి, దానినిండా నీళ్లు వచ్చేసేయి.

ముసలమ్మ ఆశ్చర్యానికి మేర లేదు. రాజుగారి శాసనం వున్నప్పటికీ రాజకుమారుని తన యింట్లో వుండనిచ్చింది. రాజుగారు తన రాజ్యంలో ఎవ్వరూ దీపం కూడా వుంచుకోరా దని శాసించాడు. "రాజకుమార్తె యైన కాంతిమతి ప్రతిదినమూ రాత్రి కోటకిటికీ కూర్చుంటుంది ఆమెకాంతి, పట్టణం అంతా వెలుతురునిస్తుంది" అని ముసలమ్మ చెప్పింది యీ వార్త తెలియజేస్తూంటేనే గుడిశ అంతా వెలుతురుతో నిండిపోయింది రాజకుమారుడు ముసలమ్మా కూడా కాంతిమతిని చూదామని బయటికి వచ్చేరు. ఆమె కెంపులు వజ్రాలు, వచ్చలు మొదలగు విలువైన వాటిని ధరించింది ఆమె అందానికి సమానమైనది లేదనే చెప్పాలి పటణంలో అందరూ నిద్రపోయేక కాంతిమతికూడా లోపలికి పోయింది రాజకుమారుడు మేల్కొని, తివాసీమీద కూర్చొని "నన్ను రాజకుమార్తె వద్దకు తీసుకొనిపో" అన్నాడు వెంటనే కాంతిమతి నిద్రపోయే మంచందగ్గ రున్నాడు. సంచి తీసుకొని "నా కొక పెద్ద శాలువా కావాలి" అన్నాడు. వెంటనే శాలువా వచ్చింది దానిని కాంతిమతికి కప్పేడు. తిరిగి తాను తివాసీమీద కూర్చొని ముసలమ్మగుడిశె కొచ్చేడు

మరుచటి దినం రాజకుమారుడు ఆ మాదిరిగానే వెళ్లి రాజకుమార్తె నిద్రపోతూ వుంటే ఒక వుంగరం ఆమె చేతికి పెట్టేడు రాజకుమార్తె భయపడి లేచి, ఎవరో క్రొత్త వానిని చూసి "నువ్వెవరు?" అని అడిగింది నేను ఒక రాజకుమారుణ్ణి, నిన్ను ప్రేమించాను" అన్నాడు "వుంగరము శాలువ యిచ్చినది నేనే" అని కూడా చెప్పేడు. రాజకుమార్తె తన మనస్సులో అతని అందాన్ని మెచ్చుకుంది "మా తండ్రిని బ్రతిమాలుతాను—నన్ను నీకు వివాహం చెయ్యమని" అని అంది రాజకుమారుడు తిరిగి ముసలమ్మ గుడిశ దగ్గరకు వచ్చేడు

మరుచటి దినం రాజు మన రాజకుమారునికి కబురు పంపించి "నా కుమార్తెను నీకు భార్యగా చేయ నిశ్చయించాను. కాని నీవు నేను చెప్పిన మూడు పనులు సక్రమంగా చెయ్యాలి" అని షరతు పెట్టేడు.

రాజు మొదట ఎనిమిది ఆవాలు బస్తాలను యిచ్చి, వాటి నన్నింటినుండి నూనె తయారు చెయ్యమన్నాడు. రాజకుమారునికి తెలియ లేదు వెంటనే చీమలరాజు జ్ఞాపకం వచ్చేడు. వెంటనే చీమల రాజును స్మరించినంత

మూడు వరాలు

శ్రీ రాంపల్లి శ్రీరామచంద్రమూర్తి

ఒక గ్రామంలో ఒక బ్రాహ్మణుడు ఒక వర్తకుడూ నివసిస్తున్నారు బ్రాహ్మణుడు చాల బీదవాడు. అతి కష్టంతో జీవితం గడపుతున్నాడు కాని ఆయన చాలా ఉదారస్వభావుడు ఇంటికి వచ్చిన అతిథులను చాలా ఆదరించి తాను తినడం మాని మైనా భోజనం పెట్టేవాడు

వర్తకుడు చాలా ధనవంతుడు అతనిదగ్గర లక్షలకొద్దీ రూపాయలున్నాయి, ఒక పెద్ద మేడ వుంది కాని ప్రపంచంలోని ధనవంతులందరి వలెనే అతడు కూడా అతి లోభి, మహాలోభీను. తృప్తి అనేది నామమాత్రంగానైనా లేదతనికి ఎప్పుడూ ధనమో, ధనమో అని కలవరిస్తూ ఉండేవాడు బీదవాళ్ళకి ఎప్పుడూ ఒక్క గుప్పెడు బియ్యం కూడ వేసిన పాపాన పోలేదు. అతని భార్య చాలా ఉత్తమురాలు. ఎంతో ఉదారస్వభావం కలది. ఆమె తరచుగా భర్తతో చెప్పేది "మీకింత లోభత్వమేమిటి? మీకేమి లోటని ఎప్పుడూ అసంతృప్తిగా ఉంటారు? నాలుగు డబ్బులు బీదవారికిచ్చినంత మాత్రాన మీ ఐశ్వర్యమేమీ తరిగిపోదులెండి" అని కాని అంత మాత్రానికి ఎవరి మనసైనా మారుతుందికనకనా షాహుకారు మనస్సు మారడానికి?

ఒక రోజున విష్ణుమూర్తి వారిద్దర్నీ పరీక్ష చేయదలచి ఒక పేద బాటసారివేషం ధరించి ముందుగా ఆ వర్తకుని ఇంటికి వెళ్లినాడు. ఈ బాటసారిని చూడగానే వర్తకుడు చాల చిరాకుతో "ఫో ఫో" అని కసరికొట్టాడు అప్పుడు బాటసారి "అయ్యా! చీకటి పడి పోయింది పైన ఆకాశం చూస్తే పెద్ద వాన వచ్చేలా వుంది దయవుంచి ఈ పూటకు కొంచెం చోటిస్తే ప్రొద్దున్నే లేచి వెళ్లిపోతాను" అని ప్రార్థించాడు కాని వర్తకుడంగీకరించలేదు పాపం! బాటసారి నిరాశ చెంది అక్కడనుండి బయలుదేరి బ్రాహ్మణుని గుడిసె దగ్గరకు వెళ్ళాడు. ఈ బాటసారి రావడం చూచి ఆ బ్రాహ్మణుడు ఎదురుగా వెళ్ల బాటసారిని లోపలికి తీసుకువెళ్లి కుక్కినులకమంచం మీద కూర్చోపెట్టాడు ఆ రోజున ప్రొద్దటినుంచీ ఆ బ్రాహ్మణుడు ఏమీ తిన లేదు రాత్రికి రెండు రొట్టెలు మాత్రం సంపాదించాడు ఎన్నో తంటాలు పడి ఆ రెండు రొట్టెలు బాటసారికి పెట్టి తాను ఏమీ తినక ఆ పూట కూడ కడుపులో కాళ్లు పెట్టుకొని పడుకొన్నాడు బాటసారి ప్రొద్దున్నే లేచి బ్రాహ్మణునితో "నేను మామూలు బాటసారిని కాను నేను విష్ణుమూర్తిని నీ సేవకు చాలా మెచ్చాను. నీకు కావలసినది కోరుకో, ఇస్తాను" అన్నాడు. బ్రాహ్మణుడు విష్ణుమూర్తికి నమస్కరించి "మహాప్రభూ! నాకేమీ అక్కర లేదు. మీ యందు నిశ్చలమైన భక్తి ఉండేటట్లు అనుగ్రహించండి, చాలు" అన్నాడు "మంచిది" అని పలికి బాటసారి అక్కడ నుండి వెళ్లి పోయాడు బాటసారి రోడ్డు మళ్లగానే ఆ బ్రాహ్మణుని గుడిసె మాయమై పోయింది. పెద్ద మేడ అక్కడ వెలసింది.


వర్తకుడు ఆ విచిత్ర బాటసారి కథ విని పశ్చాత్తాపంతో "అయ్యో! తెలివి తక్కువవల్ల మంచి ఛాన్సు జారవిడుచుకొన్నాను" అని విచారించి బాటసారి పోయిన దిశగా పరుగెత్తి పోయాడు కొంత దూరం వెళ్లేటప్పటికి బాటసారి కనిపించాడు బాటసారిని చూడగానే వర్తకుడు కాళ్లమీద పడి "ఓ ప్రభూ! చాలా పొరపాటు జరిగింది మిమ్మల్ని గుర్తుపట్టలేక పోయాను బుద్ధి తక్కువ పని క్షమించి నాకు కూడ వరాలు ప్రసాదించండి ఈ సారి మీరు ఇంటికి వస్తే అఖండమైన సేవ చేస్తాను" అని వేడుకొన్నాడు అప్పుడు బాటసారి "నీ కేమి కావాలో కోరుకో" అన్నాడు పాపం, షాహుకారునకిప్పుడొక చిక్కు వచ్చింది ఏ వరం కోరితే అన్నిటికంటె ఎక్కువ లాభం వస్తుందో నిశ్చయం చేసికోలేకపోయాడు అందుచేత అతడు "నేను ఏమి కోరుకోవాలో నిశ్చయించుకొనలేక పోతున్నాను దయయుంచి ఇంటికి వెళ్లినాక నేను అనుకొన్నది అయేటట్లు ప్రసాదించండి" అన్నాడు విష్ణుమూర్తి నవ్వి "సరే, మూడు సార్లు నీవనుకొన్నది నెరవేరుతుంది అటు తరువాత నెరవేరదు" అని పలికి వెళ్లిపోయినాడు

వర్తకుడు సంతోషంతో ఇంటికి బయలుదేరినాడు త్రోవ పొడుగునా "ఏది కోరుకొంటే ఎక్కువ లాభం వస్తుందా" అని ఆలోచించాడు. కాని ఏమీ తోచలేదు నిరాశతో ఇంటికి వెళ్లి పోయాడు.

ఒక కాకి "కావు కావు" అని అరస్తూ వర్తకుని తలపైన ఎగురుతూ వెళ్లింది. కాకికూతకు కోపం వచ్చి "ఓసి వెధవ కాకి! నీవు ఎందుకు చచ్చి పోవు?" అని అరిచాడు తత్క్షణం కాకి చచ్చిపడిపోయింది ఇప్పుడు కోమటికి తన పొరపాటు తెలిసి, "అయ్యో! అనవసరంగా ఒక కాకి ప్రాణాలు తీసి ఒక వరం వ్యర్థం చేసికొన్నాను ఇక్కడ నుండి జాగ్రత్తగా ఉంటాను" అని నిశ్చయం చేసికొన్నాడు

తరువాత అతడు భోజనం చేసి తోటలోకి వెళ్ళి ఒక రాతి మీద కూర్చొని ఏమి కోరనా యని ఆలోచించసాగాడు కొంతసేపటికి సాయంకాలమైంది ఇంతలో వాని నౌకరు వచ్చి "అయ్యా! సాయంకాలమైంది, ఇంటికి రండి" అని పిలచాడు వర్తకుడు చిరాకుతో "నే నిక్కడే ఉండాలనుకొంటున్నాను ఇంటికి రాను, నీవు వెళ్ళు" అన్నాడు సేవకుడు ఇంటికి వెళ్ళి షాహుకారుభార్యతో "అమ్మా! అయ్యగారు తోటలో ఉన్నారండి. చీకటి పడుతోంది, ఇంటికి రమ్మంటే రానన్నారండి" అని చెప్పాడు. ఈ మాటలు విని భర్తకు కోపం వచ్చిందని అనుకొని తోటలోకి పరుగెత్తుకు వెళ్లింది భర్తను తీసికొని రావడానికి వెళ్లి భర్తచేతులు పట్టుకొని "ఇంత సేపటివరకూ ఏం చేస్తున్నారు? రండి ఇంటికి వెడదాం" అంది కాని ఆశ్చర్యం, వర్తకుడు రాతి నంటుకు పోయాడు! ఎంత ప్రయత్నం చేసినా ఊడి రాలేదు అప్పటికి తెలిసింది వర్తకుడికి "ఇది వరమహిమ" అని రెండవవరం కూడ ఈలా వ్యర్థం అయినందుకు వర్తకుడు ఎంతో విచారించి విషయం అంతా భార్యకు చెప్పాడు ఆవిడ అంతా విని 'మీరు అతిదురాశతో పని అంతా పాడుచేశారు. ఇప్పుడు విచారించి ఏమి ప్రయోజనం? ఇప్పుడు రాయినుండి విడివడ్డమే అన్నిటికంటె లాభం కనుక రాయి విడిపోవాలి అని కోరండి" అంది. మూడవ వరాన్ని కూడ ఇట్లా వ్యర్థం చెయ్యడం మనః వర్తకుడి కిష్టంలేదు కాని పాపం ఏం చేస్తాడు? "రాయి వదలిపోవాలి" అని కోరాడు కోరగానే అంటుకున్న రాయి వూడిపోయింది. చూశారా, దురాశ ఎంత చెడ్డదో!

(హిందినుండి)




శ్రీ కల్లూరు సుబ్బారావుగారి పుత్రిక చి॥ సౌ॥ భారతమ్మ, చి॥ శంకరము నారాయణరావుల వివాహము కల్లూరులో మార్చి 3-వ తేదికి జరిగినది

మాత్రాన సైన్యంతో వచ్చి అవనూనె తయారుచేయించేడు రాజకుమారుడు రాజువద్దకు పోయి తానా పని ముగించేనని చెప్పగా, రాజు, తాను ఖైదుచేసి వుంచిన యిద్దరు రాక్షసులను చంపాలని ఆజ్ఞాపించాడు. రాజకుమారుడు ఆ పనిచెయ్యలేనేమో అని భయపడ్డాడు కాని పెద్ద పులులు జ్ఞాపకం వచ్చి వాటిని స్మరించినంత మాత్రాన అవి సిద్ధమై రాక్షసులతో రాజు ఎదటనే దెబ్బలాడుటకు వాగ్దానము చేశాయి రాజు ఎదటనే ఆ రాక్షసులతో యుద్ధము చేసి చంపగలిగేయి రాజు మాత్రం "ఓ రాజకుమారా, యింకొక్క పని వుండిపోయిం" దనేసరికి, రాజకుమారుడు త్వరగా శలవియ్యమన్నాడు

"ఓ రాజకుమారా, ఆకాశంలో వ్రేలాడదీయబడిన ఒక కంచు ఢక్క వుంది. దాన్ని నీవు మ్రోగించాలి" అన్నాడు రాజు వెంటనే రాజకుమారుడు తివాసీని ఎక్కి ఆకాశంలోకి ఎగిరి కంచు ఢక్కను మ్రోగించగలిగేడు

రాజు సంతసించి కుమార్తెను వివాహం చేశాడు రాజకుమారుడు సన్యాసికి మూడు వింతవస్తువులు యిచ్చి, తన గుర్రమును తీసుకొని తన రాజ్యము పోయి, భార్యతో సుఖంగా వున్నాడు. కాని చీమలను, పెద్దపులులను, సన్యాసిని, ముసలమ్మను మాత్రం మరువ లేదు ఎందుచేత? అతనికి కష్ట సమయంలో వుపకారం చేశారు ఆ విధంగా వుపకారం చేసినవారిని మరువకూడదు.



తాళ్ళపాకవారి పదములు

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

౧౯

అన్నమాచార్యుల రచన (సంపు ౨, ప ౧౮౧)

భైరవిరాగం - జంపెతాళం

[పల్లవి]

(౧) , సరీ రిరిసనిస గరిగమా | , మపగారి సా , , ,
సడె బె ట్టె కటకటా సం సా ర ము

(౨) , సరి రి , నిస గరిగమప | ధపమా , ధపమ గారి సా , , ,
సడి బె ట్టె కటకటా సం సా ర ము

(౩) ,, గరిగమపధని | ధప ,,
కటకటా

(౪) , సగ రిరిసనిధధ నిసరిగమపధని సాం | , ప నిధప మగరిరిసా సాస
సడె బె ట్టె క ట క టా సం సా రము చూడ

(౧) , రిగామమా మగపమమపగారి | గారిగ మపధ పా , , మగ
జడ ధి లో ప లి యా త సం సా ర ము

(౨) రిస రిగామ పనిధప మగపమధపమగరీ | , పమ నీధ పా ధనిధపమగ
జడధి లో ప లి యా త సం సా ర ము

(౩) రిస రిగాప మగరిస నిసరిగమపధనిధప | మపధనిసనిరీసాం గరిసనిధపధపమగ
జడధి లో ప లి యా త సం సా ర ము
రిస (సడిబెట్టె)

[చరణం]

(౧) , మమ మాము మపగరిగ | మా నీధపా ధమప
జము నో రి లో బ్రదుకు సంసారము చూడ

(౨) , మమా మా , మ మపధపమగరీగా | రిగమపధనీ , ధపా ధమప
జము నో రి లో బ్రదుకు ం సా రము చూడ

, నినిని నిగనినిస సనిధా ప | , పధని పాధమా పా , , ,
చముర దీ సిన ది వ్వె సం సా ర ము

, మపధనీ , నిససససస | , సాం సనినిగరీ రిససని నిదా , ప
సమయిం చు పెనుదెవులు సం సా ర ము చూడ

, ధని సాం సని నిసనిరిసనిధా ప | మపధనిసరినీదప మపనినిధపధపమగ
సమ రం బు లో నునికి సం సా ర ము
రిస (సడబెట్టె)

ఇట్లే ఈ క్రింది చరణాలు

(౨) సంది గట్టిన త్రాడు - సంసారము, చూడ
సందిక్రంతల త్రోవ - సంసారము,
చందురుని జివనము - సంసారము, చూడ
చందమావలె నుండు - సంసారము (సడి)

(౩) చలువలోపలి వేడి - సంసారము, చూడ
జలపూతబంగారు - సంసారము,
ఇలలోన తిరువేంకటేశ - నీ దాసులకు
చలువలకు గడు జలువ - సంసారము (సడి)

లఘుటీక : సడి=కష్టము "అప్పుడు శిఖండి మరణము దప్పగ సడి కొండు ప్రతివిధానము సేయం జొప్పడమి దలచి" అని తిక్కన్న ప్రయోగము (ఉద్యో ౪ ౩౮౩) సందిగట్టినత్రాడు=పెడచేతులకు గట్టిన పగ్గము సందిక్రంతలు=సందులు అడ్డదారులు, క్రంతలు అంతకంటె చిన్నవి, దారులు కానివి చందురునిజివనము=వృద్ధిక్షయముల త్రిప్పులాట చందమావలెనుండు=సందిగ్ధపారము జలపూతబంగారు='గిలీటు' బంగారు మీదికి మెఱుగు చేతికి దొరకదు గీరితే ఇత్తడో ఇనుమో దొరకును

ముద్రిత పాఠములు సడిబెట్టె, జలధిలోపలి, పెనుదేవులు, సంటిగట్టిన సంటికంతల, చలువలోపలి వెండి

'ఇంటి' విషయం

'ఇంటి' గుట్టు లంకకు చేటనీ, 'ఇంటి' గుట్టు వ్యాధిరట్టు అనీ పెద్దలే మేమో సెల విస్తున్నా 'ఇంటెం'టూమంటిప్రాయ్యే అనేది ప్రతి 'ఇంటి' విషయం

'ఇంటి'లో పులి బయట పిల్లి ఒక రకం 'ఇంటి'లో పిల్లి బయట పులి యింకో రకం 'ఇంటి'లో ఈలకత్తి బయట బంగారుకత్తి మూడో రకం 'ఇంటి'కోసం మొదటిరకం 'యింటి' యజమాని ప్రాణత్యాగం చేయడాని క్కూడా వెనుకంజవేయడు 'ఇల్లే' కైలాసం ఆయనకు 'ఇంటి'లో సమస్తం 'ఇంటి' ఆయనదే 'ఇంటి'కంతా ఆయనే సర్వాధికారి

రెండో రకం 'ఇంటిలో' కేవలం తారుమారు 'ఇంటి' ఆవిడదే అధికారమంతా 'ఇంటి' యజమాని వంట'యింటి' కుందేలే 'ఇంటి'పని మనిషి మొదలు 'ఇంటి'యజమానివరకు 'ఇంటి'ల్లిపాది 'ఇంటి'ఆవిడకు దాసోహమ్మనాల్సిందే 'ఇంటి' పద్దు స్వయంగా రాసుకుంటుంది, 'ఇంటి' పెత్తనమంతా ఇంటిఆవిడదే 'ఇంట ఆవిడతో సంప్రతించాల్సిందే

ఇంకమూడోరకం 'యింటివిషయం' 'ఇంటి' గొడవ జొత్తిగా పట్టించుకోకుండా, వే'యింటి' క్కూడా 'ఇంటి' గడప తొక్కకుండా, కడకు 'ఇంటి' వూసైనా యెత్తకుండా 'ఇంటి'లో ముసలావిడే తన మనమ డెప్పుడు 'ఇంటి'వాడవుతాడా అని తహతహపడ్తుంటే 'ఇంటి'కన్నా గుడి భద్ర మని పరాయి'యింటి' లోనే జీవితం వెళ్లబుచ్చే పరోపకార పరాయణు లున్నారు వారిని గురించే ఆసామెత పుట్టి వుంటుంది ఇంతకూ పొరుగు 'ఇంటి' పుల్లకూర బహురుచి

మాటలు తేటలు మా'యింటి'లో, మాపటి భోజనం మీ'యింటి'లో అనేవాళ్ళు బుద్ధిమంతులు తిన్న 'యింటి' వాసాలు లెక్కపెడ్తూ అన్నంతిన్న 'యింటి'కే కన్నాలు వేసే మహానుభావు లెందరో! 'ఇంటి'లో ఈగలమోత, బయట పల్లకీమోత 'ఇంటి'పేరు కస్తూరివారు, 'ఇంటి'లో గబ్బిలాల కంపులాంటి కాపురాలెన్ని లేవు! 'ఇంటి' దొంగ నీశ్వరుడైనా పట్టలేడు 'ఇంటి'గెలిచి రచ్చగెలవాలిమరి

'ఇల్లు' - ఆలు - ఈరెండే ముఖ్యం మగవాడికి 'ఇల్లు' కట్టిచూడు - పెళ్లి చేసి చూడు అన్నారిందుకే 'ఇల్లు' చూడు ఇల్లాలిని చూడు అనే సామెత అందరికీ తెలిసేవుంటుంది 'ఇల్లు' ఇరకటం, ఆలు మర్కటం అని అనుభవజ్ఞులన్నారు 'ఇల్లు' అలుకంగానే పెళ్లికాలేదు ముందుంది ముసళ్లపండగ అని ప్రతి 'యింటి' లోనూ ముసలివాళ్ళు చెవిలో 'ఇల్లు' కట్టుకొని పోరుతూండేది తెలిసిందే పడకటింటి ముచ్చట్లు మజాప్రతి 'యింటి'వాడికీ తెలిసిన సమాచారం

ప్రతి'యింటి'ఆవిడకీ తనకూతురు కొంచెం ఉన్న 'యింటిలో' పడి పుట్టిన 'యింటి'కీ మెట్టిన 'యింటి'కీ కీర్తిప్రతిష్ఠలు తేవాలని కోర్కెవుంటుంది కాని కలిగినవారి 'ఇంటి కడపటికోడలికంటె పేదవారి 'యింటి'పెద్ద కోడలు నయం అని తెలుసుకుంటే మేలు

కథకంచికే మనం 'ఇంటి'కీ

జి సి వి రమణారావు

గ్రంథ స్వీకారము

హోమియోపతీ తత్వశాస్త్రము

గ్రంథకర్త వేమవరపు వెంకటరమణశర్మ కపిలేశ్వరపురము, తూర్పు గోదావరిజిల్లా వెల 5-0-0

బాపూజీ (కావ్యము)

జాషువా కవిచక్రవర్తి ప్రచురణ, గుంటూరు ప్రతులకు ఎరిచర్ల బ్రదర్సు పాతగుంటూరు, గుంటూరు వెల 1-4-0

తోకచుక్క

ఎ వి యస్ రామారావు ప్రతులకు శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి రెడ్లవీధి, కాకినాడ వెల 0-6-0

రాష్ట్రపతి పట్టాభి

'శతభిష' ఆంగ్లరచనకు 'సింగరాచార్య' అనువాదం జాతీయజ్ఞానమందిరము, మద్రాసు 14 వెల 1-0-0

అణు విజయము

శ్రీ వి. వెంకటరమణారావు

అణువులను భేదింపగలిగితిమి మఱియు ఆటంబాంబులచే (*atom bomb*) నగరములను సహా క్షణములో వినాశము చేయగలము అణువును భేదించిన కొలది సూక్ష్మాణువులే ఏర్పడుచున్నవి ఉష్ణము, తేజము విపరీతముగ కన్పించుచున్నవి అణువుపరమ కేంద్రమున ఏమున్నదో? విద్యుచ్ఛక్తిచే ఒక అణువును భేదించిన యొక జీవపరమాణువు (*nueleus*) కొన్ని విద్యుత్కణములు (*electrons*) అందుండును జీవపరమాణువు ధనావేశము (*Positive charge*) కలిగి అణువుయొక్క కేంద్రమందుండును. విద్యుత్కణములు ఋణావేశము (*Negative Charge*) కలిగి మధ్యనున్న జీవపరమాణువు చుట్టూ ఆక్రమించుకొనియుండును అన్నిరకముల అణువులయొక్క విద్యుత్కణములు ఒకటిని పోలి మఱియొకటుండును అయితే వాటి సంఖ్య హెచ్చుతగ్గుగ యుండును కాని వాటి జీవపరమాణువులు గుణభేదములు కలిగియుండును

ఈ భేదమే పలువస్తువుల రసాయనిక (*Chemical*) గుణభేదములకు కారణముగ నున్నది మఱియు జీవపరమాణువు క్లిష్టనిర్మాణము (*Composite structure*) కల్గియున్నది అట్టి దానినికూడ భేదింపవచ్చును సాధారణమైన యొక అణువుయొక్క జీవపరమాణువును ఆశ్రయించియుండు విద్యుత్కణముల సంఖ్య" అణుసంఖ్య" (*atomic number*) అనబడును. కొన్ని అధిక అణుసంఖ్యగల అణువులు సహజప్రసారశక్తిగల అణువులని పేర్కొనబడుచున్నవి అట్టి అణువుల జీవపరమాణువులు స్వాభావికముగ కణములను ప్రసరింపజేయుచున్నవి

ఈ సహజప్రసారశక్తిగల అణువులను (*Radio-active*) అత్యధికమైన విద్యుచ్ఛక్తి లేక బ్రహ్మాండకిరణములచే (*Cosmic Rays*) భేదించిన (1) ఆల్ఫా (*a-particles*) కణములు (2) బీటాకణములు (*B-particles*) వెలువడుచున్నవి ఆల్ఫాకణములు 'హెలియము' (*Helium*) అణువుల జీవపరమాణువులకు సరిసమానముగ (*identical*) యుండును బీటాకణములు సాధారణమైన విద్యుత్కణముల పోలియుండును.

ఇవిగాక యితరరకములైన కణములుగూడ నగపడుచున్నవి. వీటిలో ప్రోటాను (*Proton*) సాధారణమైనది. అది సాధారణమైన ఉదజని (*Hydrogen*) అణువుల జీవపరమాణువులతో సరిసమానముగ నుండి విద్యుదాకర్షణకు (*charge*) సమమైన ఆకర్షణ కల్గి వ్యతిరేక (*opposite*) విద్యుదాకర్షణ గుణము పొందియుండును.

న్యూట్రాను (*Neutron*) అనునది మఱియొక కణము. అది ప్రోటానుకు యించుమించుగ సమానమైన రాశి (*mass*) కల్గి విద్యుదాకర్షణము లేకయున్నది.

మఱి మూడవరకమైన కణముగూడ బయలు పడుచున్నది. దానిని ధనాత్మకమైన విద్యుత్కణము లేక పోసిట్రాను (*Positron*) అందురు. ప్రోటానుకున్న ధనవిద్యుచ్ఛక్తి కల్గి రాశిలో (*Mass*) మాత్రము ఋణవిద్యుత్కణమును పోలియుండును.

ఈ పోసిట్రానులు (*positrons*) జీవపరమాణువులనుండి వెలువడుచున్నవో, లేదో స్పష్టముగ తెలియదు. అవి జీవపరమాణువుల వెలుపలనుండి అణుభాగములనుండి వచ్చుచున్నట్లు గోచరించుచున్నది. అవి వెలుపల నుండు శాశ్వతమైన అణుభాగములకు సంబంధించినట్లు కనపడదు. అయితే అధికమైన విద్యుచ్ఛక్తిచే అణువును భేదించుటవలన తాత్కాలికముగ సృష్టి యగునట్లు తోచుచున్నది. అవి అణువు వెలుపల క్షణజీవితము మాత్రమే కల్గియున్నవి. తర్వాత అదృశ్యమగుచున్నవి. వీటి క్షణజీవితము జూడ జడములను (*material objects*) సృష్టించుట, నశింపజేయుట అను విషయములు సూచించుచున్నది జడగుణములు లేని ఒక వస్తువు క్షణములో అట్టి గుణములను పొంది, ఉత్పత్తియై ఉత్తరక్షణములో అదృశ్యమగుచున్నది ఈ విషయము శాస్త్రజ్ఞుల పరిశోధనలలో స్థిరపడి ఋజువైనచో! జడప్రకృతి యొక్క సహజమూలగుణములు ఏమైనప్పటికిన్ని నిత్యత్వము, అనుత్పాద్యత్వము, అవినాశత్వము, భౌషావాఙ్మయమునుండ తొలగించవలసి యుండును ఇట్లు సర్ జేమ్సు జీన్సు (*Sir Games Jeans*) తెల్పియున్నాడు.

పైవిమర్శలవలన ప్రపంచములో వస్తువులకు ద్వంద్వగుణము సహజమైనను అధికవిద్యుచ్ఛక్తివలన ఈ ద్వంద్వగుణమును రూపుమాపుటకు వీలగునని స్ఫురించుచున్నది కాన ప్రకృతి తత్వము (*Matter*) మార్పుచేసిన ఏకతత్వమైన పురుష (*Spirit*) తత్వము మాత్రము సృష్టిలో ఏర్పడుచున్నది శీతలము, ఉష్ణము, ఏకశక్తి (*Energy*) యొక్క ద్వంద్వరూపములైనట్లు ప్రతివస్తువుయొక్క ద్వంద్వస్థితి ఏకశక్తిరూపములు కదా?

ప్రపంచములో సమస్తమునందు ఒకటే నిర్మలమైన, నిత్యమైన, పరబ్రహ్మతత్వము నిండియున్నదని శ్రీశంకరాచార్యులవారు నిరూపించియున్నారు సృష్టిలోని పదార్థముల కున్న నానాత్వము సత్యము కాదు అట్టి బ్రహ్మమాయ చేతనే నానాత్వము స్ఫురించుచున్నది

పిమ్మట శ్రీశంకరాచార్యులవారి మాయామిథ్యాతత్వవాదమును, అద్వైతసిద్ధాంతమును, సత్యములు కావని, శ్రీరామానుజాచార్యులు ఖండించిరి జీవుడు (చిత్), జగత్తు (అసత్), ఈశ్వరుడు, అను నీ మూడు తత్వములు భిన్నములైనను, జీవుడు, జగత్తు అను నీ రెండు నొక ఈశ్వరుని శరీరముగ నుండుటచే ఈశ్వరుడు ఒక్కడే యని, వారు శ్రీశంకరుని వాదము ఖండించినారు

అటుతర్వాత శ్రీ మధ్వాచార్యులు బ్రహ్మమునూ, జీవుడునూ సర్వదా భిన్నములే యని తెల్పిరి ఇది ద్వైతసంప్రదాయము

వీరితదనంతరము శ్రీ వల్లభాచార్యులవారు శుద్ధజీవమును (మాయావిరహితము) పరబ్రహ్మయు నొక్కటి యని ఉపపాదించిరి కాన వీరు శుద్ధాద్వైతులు

మఱి భగవద్గీతలో (భ-గీ-18-66) "సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ" అని యున్నది అనగా 'సర్వధర్మములను వదలి న న్నొక్కనినే శరణుపొందుము'—అని శ్రీ కృష్ణుడు అర్జునునకు ఆఖరున ఉపదేశించిరి అనగా తాను పంచభూతాత్మక శరీరుడయ్యును, తన శరీరము క్షరస్వభావము కలదైనను (ప్రకృతి) తన ఆత్మ (పురుష) అక్షరమై నిత్యమైన వస్తువుగాన అక్షరపురుషుడైన తనను శరణుపొందమని చెప్పెను కాన ప్రకృతి పురుషస్వభావము గల ప్రపంచము ఏక శక్తి పూరితమై యున్నదని తెలియుచున్నది ఈశ్వరుడు, జీవుడు, జగత్తు వీటి సంబంధాసంబంధములు సాధారణముగ ఒకే ముఖ్యతత్వమును కల్గిన వనుటకు సంశయము లేదు ఇతరవిషయములలో భేదము లుండవచ్చును కాని సృష్టిలో యావద్వస్తువులు ఏక శక్తి మిళితమైనవని చెప్పుటకు చాల అవకాశమున్నది పై అణు విచారణలో కూడ అణువును అధికవిద్యుచ్ఛక్తిచే తరుచుగ భేదించిన ఏకశక్తియైన తేజస్సు వెలువడుచున్నది ఈ కారణముచేతనే శ్రీ శంకరాచార్యులు "ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ" అని ఏకతత్వవాదము స్థిరపరచిరి

"బ్రహ్మమయంజగత్" అను సూత్రము ప్రకారము జగము బ్రహ్మమయము బ్రహ్మతత్వము వ్యక్తముగను, అవ్యక్తముగను ఉన్నది వ్యక్తం కానిది నిర్గుణబ్రహ్మము, వ్యక్తమైనది సగుణబ్రహ్మము అవ్యక్తముగ నుండునది సదావ్యక్తగతి గలిగి సృష్టివ్యాపకము జేయుచున్నది ఇదియే సృష్టిధర్మము ఈశ్వరుని ఇచ్ఛామాత్ర సృష్టి శక్తి ఇట్లు యిచ్ఛాస్పందనము కలిగి వెలువడు శక్తి నాదబ్రహ్మస్వరూప మనబడును ఈ నాదమునే గోళగతగాన మని (*Music of the Spheres*) ప్లేటో మున్నగు వారు పేర్కొనియున్నారు కాబోలు


అవ్యక్తమైన బ్రహ్మతత్వము వ్యక్తమగునపుడు తేజముగను, నాదముగను, రూపముగను పరిణమించును రేడియో (*Radio*) వలన తేజో, నాద, రూపములను సమ్మేళనము చేసి ఎంత దూరమునందైనను మనకు ఉత్తరక్షణములో భేదము లేకుండా ఆ తేజో, నాద, రూపములను వ్యక్తీకరించుచున్నది ఇపుడు రూపములను సహజ వర్ణములతో కూడ పరిప్రేషణము (*Televise*) చేయవచ్చునని శాస్త్రజ్ఞులు తెల్పియున్నారు

అవ్యక్తముగను, నిర్గుణముగను ఉన్న 'బ్రహ్మ' సమ్మేళనమునకు తగినంత విద్యుచ్ఛక్తిని సంపాదించిన "బ్రహ్మమును" తేజో, నాద, రూపములతో సహా పొందవచ్చునని చెప్పుటకు అవకాశమున్నది రేడియోమూలమున తేజో, నాద, రూప, వర్ణములను మేళనము చేయుచున్నాము ఇట్టి రూపమునకు తగుమైన సూక్ష్మాణుసంధానము చేసిన స్థూలరూప మేర్పడును సూక్ష్మాణువులు క్షరత్వము లేక, నిత్యతత్వము గలవి గనుక నిత్యమైన రూప మేర్పడును ఈ నిత్యరూపమునకు ప్రాణ మొక్కటియే యుండదు సాధారణముగ జీవము (ప్రాణము) స్థూలశరీరములో ప్రవేశించిన తర్వాత ఏకారణమువల్లనైనా ప్రకృతి శరీరమునకు భంగము కల్గిన యా జీవము వెడలిపోవుచున్నది కాన స్థూలశరీరలోపమువలన జీవమునకు స్థూలశరీరమునకు ఎడబాటు కల్గుచున్న దనుటకు సంశయము లేదు ప్రకృతిశరీరమునకు క్షరత్వము లేకుండిన శాశ్వతముగ నుండును గదా?

అట్టి సూక్ష్మాణువులను తయారుచేయు టెట్లు? ప్రకృతిలో మాతృగర్భమునందు పిండోత్పత్తి అగునంతవరకు అట్టి శరీరమును క్షరత్వము నంటియే యుండును కాన ఈ సూక్ష్మాణునిర్మాణము గర్భ బాహ్యమునందు కావలెను ఈ సూక్ష్మాణువులు పంచభూతముల తత్వము కలిగినవి సృష్టిలో ప్రతివస్తువు పంచభూతతత్వము కల్గియేయుండును

అణుశక్తి శాస్త్రజ్ఞులకు వారి పరిశోధనలలో ఈ విజ్ఞానము కలుగవచ్చును లేనిచో మఱియొక మార్గమున్నది ప్రకృతి, పురుష, సంయోగము వలన సృష్టి వెలుచున్నది యోగసాధనవలన కూడ ఈ ప్రకృతి, పురుష సృష్టివిజ్ఞానమును పొందగలము ప్రకృతి, పురుషసమత్వమే యోగము యోగసాధనచే జన్యమైన యోగాగ్నిచే ఇట్టి సూక్ష్మాణువులను తయారు చేయవచ్చును యోగశక్తిచే నిర్మాణమైన సూక్ష్మాణుశరీరము అక్షరమై శుద్ధమై, నిత్యముగా నుండును జరామరణ రహితమై యుండును అట్టి శరీరము గల మానవుడు అమృతత్వము కల్గియుండును "మృత్యోర్మా అమృతం గమయ" అను ఉపనిషద్వాక్యము ఎన్నడు మనకు అట్టి శక్తి లభించి సఫలము కానున్నదో?

సృష్టిపరిణామముయొక్క పరమాదర్శము మానవుడు సంపూర్ణత్వము పొందుటయే సంపూర్ణత్వ మనగా జరామరణరహితుడై, నిత్యుడై, భోగభాగ్యములు గల్గి యేవిధమైన కొఱతలు, లోపములు లేక వర్ధిల్లుటయే ఇదియే మానవుని 'ముక్తి' 'జీవన్ముక్తి' యనగా నిదియే!



బడిపిల్లలతో భారత గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారి

ఆచార్య వినోబాభావే

(7 వ పేజీ తరువాయి)

సమయమంతా ఆధ్యాత్మికసాధనలో గడిచిపో సాగింది ప్రతిరోజు ఉదయం గంగానదిలో స్నానం చేయడం, అక్కడే నదిఒడ్డున కూర్చో వడం, భజనగీతం వ్రాయడం, గంగలోనే ఆ గీతాన్ని దుపడం నిత్యకార్యక్రమమైపోయింది షుమారు ఆరు మాసాలు కాశీలో గడిచాయి ఆ రోజుల్లోనే గాంధీజి కాశీ రావడం జరిగింది అహింసనుగురించి గాంధీజీ ఉపన్యసించారు ఆ ఉపన్యాసంలో కొన్ని విషయాలు వినోబాకు అర్థంకాలేదు సాబర్మతి ఆశ్రమానికి తన సందేహాలు తెలుపుతూ గాంధీజీపేర జాబు వ్రాశాడు గాంధీజీ సమాధానం పంపారు కాని వినోబాసందేహం నివృత్తికాలేదు వినోబాను ఆశ్రమం వచ్చి పదిహేనురోజులు ఉండ మని గాంధీజీ కోరారు వినోబా ఆశ్రమం చేరాడు ఆశ్రమంలో వినోబాకు గాంధీజీ సాహచర్యం లభించింది తరువాత గాంధీజి అనుమతితో వినోబా ఆశ్రమంలో చిరస్థాయిగా ఉండిపోయేందుకు నిర్ణయం చేసుకొన్నాడు గాంధీజీకి అమితభక్తుడుగ మారిపోయాడు వినోబా మొదటి పేరు వినాయక్ గాంధీజి వినాయక్‌ను వినోబాగా మార్చివేశారు యింత వరకు వినోబా ఎక్కడ ఉన్నదీ ఏమి చేస్తూ ఉన్నదీ ఆయన తల్లిదండ్రికి తెలియదు 1917లో ఆశ్రమాన్నుండి మొదటి జాబు తన తండ్రికి వ్రాశాడు వినోబా హైస్కూలులో చదువుకుంటూ ఉన్నపుడు ఇంటినుండి ఒక జాబు అందింది అందులో వినోబా వివాహాన్ని గురించి వ్రాయబడి ఉన్నది జాబు చూచుకొని తల్లికి ఈవిధంగా సమధానం వెంటనే వ్రాసి పంపాడు "నాకు వివాహం వద్దు మీకు నేను కావాలి అంటే వివాహప్రయత్నం మాని వేయండి" ఈ సమాధానం చూచుకొని వినోబా తల్లి ఇంటికి వచ్చిన పెండ్లిసంబంధం తిరిగి పంపి వేసింది

1914లో వినోబా మిత్రులతో బాటు విద్యార్థిసంఘం స్థాపించాడు ప్రతివారం సమావేశం జరుగుతూ ఉండేది ఆరు నెలల వరకు వినోబా ఆ సంఘానికి సెక్రెటరిగా పని చేశాడు ఆ సంఘంతరఫున గ్రంథాలయం నడుస్తూ ఉండేది గోపాలరావుకాళే, బాపాజీ మోఘే, రఘునాథధోత్రే మొదలైన మిత్రులతోబాటు వినోబా ఆశ్రమంలో చేరి గ్రంథాలయంలోని గ్రంథాలు ఆశ్రమానికి ఇచ్చివేశారు

సాబర్మతి ఆశ్రమంలో ప్రతిరోజు ఆరు గంటలు శరీరపరిశ్రమ చేస్తూ ఉండేవాడు షుమారు నాలుగు నెలలు చెట్లకు, మొక్కలకు నీరుపోస్తూ ఉన్నాడు ఆరు నెలలు వంటపని చేస్తూ ఉన్నాడు ఆశ్రమంలో అందరికంటె ముందు పాకీదొడ్లను శుభ్రంచేసేందుకు సాహసించి ముందుకు వచ్చినవారు వినోబా, బాలకోబాలే అంతకుముందు ఆశ్రమంలోని పాకీదొడ్లు బైటనుండి భంగీలు వచ్చి శుభ్రపరిచి వెళుతూ ఉండేవారు కొంతకాలం ఆశ్రమంలో భాగంగా ఉన్న గుజరాత్ విద్యాపీఠంలో బోధకుడుగా పనిచేశాడు ఆశ్రమభోజనశాలకు మేనేజరుగా కొంతకాలం పనిచేశాడు వల్లభ్‌స్వామి, ప్రభుదాస్‌గాంధీ, కృష్ణదాస్‌గాంధీ వగైరాలు వినోబా శిష్యులే ఇప్పుడు వారంతా యోగ్యకార్యకర్తలై మహత్తరమైన సేవా కార్యం చేస్తూఉన్నారు

1917లో ఒక సంవత్సరం సెలవు తీసుకొని మహారాష్ట్రమంతా పర్యటనం చేశాడు మహారాష్ట్రంలోని గొప్ప నాయకుల్ని కలుసుకోవడం, సాధుపుంగవుల పరిచయం పొందడం, భగవద్గీత, ఉపనిషత్తులమీద ఉపన్యాసాలివ్వడం—ఇదే ఆ తీర్థయాత్ర ముఖ్యోద్దేశ్యం తరువాత ఆశ్రమం చేరుకొన్నాడు అక్కడ నుండి సేఠ్ జమ్నాలాల్‌బజాజ్ ఒత్తిడి వల్ల వినోబాను వర్ధా పంపక తప్పలేదు సత్యాగ్రహసమరానికి వ్యవస్థాపకుడుగ గాంధీజీ వినోబాను వర్ధా పంపారు 1929లో ఆశ్రమస్థాపన జరిగింది ఈ ఆశ్రమం, సాబర్మతి ఆశ్రమానికి శాఖగా స్వతంత్రంగా పనిచేయడం ప్రారంభించింది అయితే రెండుచోట్లా పనిచేసేవారు మాత్రం ఒక్కరే "జన్మించి ఉన్నంతవరకు దేశసేవాశిక్షణ పొందడం, దేశసేవ చేయడం" ఆశ్రమలక్ష్యం ఈ లక్ష్యపూర్తికి పదకొండు వ్రతాలు అనుష్ఠించడం అవసరం ఆ వ్రతాల్ని మరాఠీలో వినోబా శ్లోకరూపంగా వ్రాశాడు

అహింసా సత్య అస్తేయ
బ్రహ్మచర్య అసంగ్రహ
శరీరశ్రమ అస్వాద్య
సర్వత్ర భయవర్జన।
సర్వ ధర్మ సమానత్వ
స్వదేశీ స్పర్శభావనా
హీ ఏకాదశ సేవావీం
నమ్రత్వే వ్రతనిశ్చయే॥

ఆశ్రమం స్థాపించిన ఎనిమిది సంవత్సరాల వరకు ఆశ్రమాభివృద్ధిమీదనే దృష్టి ఉంచవలసి వచ్చింది 1929నుండి ఆశ్రమవాసులు సమీపంలో ఉన్న గ్రామాలతో సంబంధం ఏర్పరచుకోవడం ప్రారంభించారు కొన్ని గ్రామాల్లో ఆశ్రమశాఖలు ప్రారంభింపబడ్డాయి నాలవాడి, పావనార్, సురగాంవ్ మొదలైనవి ఆనాడు నిర్ణయింపబడిన కేంద్రాలే వర్ధా తాలూకాలో జరిగే కార్యక్రమమంతా గ్రామసేవామండలి తరఫున జరుగుతూ ఉంటుంది 1935లో వినోబా గ్రామసేవామండలిని స్థాపించాడు ఆశ్రమంలో ఉంటూ వినోబా అనేక ప్రయోగాలు చేశాడు గ్రామంలో తయారైన వస్తువుల్నే వాడటం ఆయనకు అలవాటయిపోయింది ఒక సంవత్సరంవరకు వనస్పతినూనెను రాత్రులయందు దీపానికి ఉపయోగించాడు ఒక పర్యాయం ఏడు రోజులు, ఇంకొక పర్యాయం 21 రోజు, ఉపవాసం చేయవలసివచ్చింది ఈ పెద్ద ఉపవాసం వెల్లూరు జైల్లో ఉంటూ ఉండగా 1943లో జరిగింది

వినోబా పవనార్ గ్రామంలో ఉంటూఉంటారు వర్ధాకు ఆరుమైళ్లు దూరాన, వర్ధా-నాగపూర్ రోడ్డు దగ్గర పవనార్‌ధామ్‌నది సంగమందగ్గర ఈ గ్రామం ఉన్నది ధామ్ నది ఒడ్డున ఉండటంవలన ఆ ఆశ్రమం పేరు "పరంధామ్" అని పెట్టబడింది దూరాన్నుండి కాషాయరంగు వేయబడిన ఆశ్రమగృహం కనబడుతూ ఉంటుంది దీనిమీద గాలిలో రెపరెపలాడుతూ ఉండే జండా ఆశ్రమధ్యేయాన్ని ఉద్ఘోషిస్తూ ఉంటుంది

జాతీయసంగ్రామంలో మొత్తం నాలుగు సార్లు వినోబా జైలుకు వెళ్లాడు 1921లో నాగపూర్ జండా సత్యాగ్రహంలో మొదటిసారి 1932 లో రెండవసారి, 1940 లో వ్యక్తి సత్యాగ్రహంలో మూడవసారి, 1942 ఆగష్టు సమరంలో నాల్గవసారి జైలుకు వెళ్లాడు వ్యక్తి సత్యాగ్రహంలో మూడు మార్లు వినోబాకు శిక్ష విధించబడింది ఆగష్టు సమరంలో మూడు సంవత్సరాలు కారాగారశిక్ష విధించబడింది రెండు సంవత్సరాలు మద్రాసు రాష్ట్రంలోని వెల్లూరు జైల్లో గడిచాయి ఇక్కడ వున్నప్పుడు దక్షిణ భారత దేశంలోని ప్రాతీయభాషల్ని వినోబా అభ్యసించాడు

గీతాప్రవచనం, విచార్ పోథీ, ఉపనిషత్ అభ్యాసాలు, గీతాయి (భగవద్గీతకు మరాఠీ భాషలో సమానమైన శ్లోకానువాదం), మధుకర్, ఈశావాస్యోపనిషత్తు, స్వరాజ్య శాస్త్రం, స్థితప్రజ్ఞదర్శన్, గాంధీజీకి శ్రద్ధాంజలి వగైరా చాలా గ్రంథాలు వినోబా రచించాడు మితభాషణ, చింతన, సంయమము తీక్ష్ణమైన వైరాగ్యం, తత్వనిష్ఠ ఆయన వ్రాసిన ప్రతిపుస్తకంలోను ప్రస్ఫుటిత మవుతూ ఉంటాయి దేవనాగరిలిపిలో కొన్ని మార్పులు చేసి దానిని లోకనాగరిలిపిగా మార్చారు కూడా ఖాదీ శాస్త్రంలో నిష్ణాత

వినోబా మేధావి సహృదయుడు సజ్జనుడు వినోబాను గురించి, బాపూజీకి ఆంతరంగిక కార్యదర్శిగ పనిచేసిన కీ మహదేవదేశాయి ఒక చోట ఈ విధంగా వ్రాశాడు

"వినోబా నివురుగప్పిన నిప్పు ఆయనవ్యక్తిత్వం ఆయన జీవితప్రభావం అనేక సంవత్సరాల తరువాత అందరికీ తెలుస్తుంది తాను నిశ్చయం చేసుకొన్న విషయాన్ని గ్రహించిన తత్వాన్ని వెంటనే, ఆ క్షణంలోనే ఆచరణలో పెట్టడం ఆయనలోని విశిష్టలక్షణం 'నేను ప్రతిక్షణం వికాసం పొందుతూ ఉన్నా' నని మనలో ఎవ్వడూకూడా చెప్పలేడు కాని వినోబా నిరంతరము వికాసం పొందుతూ ఉన్న మహాపురుషుడు గాంధీజీని మినహాయించితే ఈ విశిష్టత ఒక్క వినోబాలోనే నేను చూస్తూ ఉన్నాను 45 సంవత్సరాల వయస్సులో అరబ్బీలాంటి కఠిన భాషను అభ్యసించి, కురాన్‌షరీఫ్‌ను అరబ్బిభాషలోనే క్షుణ్ణంగా పరిశోధించి, ఆ విషయాల్ని ఆచరణలో ఉంచి పోషించగా మరిపోయిన మహావ్యక్తి వినోబా ప్రార్థనల్ని మంత్రముగ్ధుల్నిగా చేసే బాపూజీ అను ... ఉన్నారు కాని వినోబా ... సత్య, అహింసల ... నిజమైన ... పూజారి బాపూజీ అనుచరుల్లో ... "యోగః కర్మసు కౌశలమ్" ప్రకారం వినోబా నిజమైన యోగి ఆయనలోని చింతన, గంభీరవాక్కు, ... జీవితం ... బడుతాయి ... వినోబా జీవితం మధురసంగీతమయం "సంచార్ కరో సకలకర్మ ... తోమార ఛంద" మహాకవి ... వ్రాసిన ఈ ప్రార్థనను బహుశ వినోబా పూర్వజన్మనుండి చేస్తూ ఉన్నట్లు తోస్తుంది వినోబాలాంటి అనుచరులు గాంధీజీకి, గాంధీజీచే ప్రారంభింపబడిన సత్యాగ్రహసమరానికి అలంకారం, శోభ!"

గ్రంధ స్వీకారము

మణిమాల

(ఖండకావ్యసంపుటి) వానమామలై వరదాచార్యులు మణిగిరి చెన్నూరు P O ఆదిలాబాద్ జిల్లా వెల 2-0-0

"సంఘం" వారపత్రిక

సంపుటి 1 సంచిక 5 సంపాదకులు గోపరాజు రామచంద్రరావు సంఘం కార్యాలయము, పటమట విజయవాడ ప్రతి ఆదివారం వెలువడు నాస్తికవార పత్రిక విడి ప్రతి 0-2-0 సం॥ చందా 6-8-0

మశూచికము - హోమియో ఔషధములు

విశాల ఆంధ్రరాష్ట్ర హోమియోవైద్యుల సమ్మేళనము కార్యదర్శి ముత్తేవి శ్రీరంగాచార్యులుగారు తెనాలినుంచి ఈవిధంగా ప్రకటిస్తూన్నారు

మశూచికమునకు ఇక్ అభ్యులేపను తప్ప వేరే చికిత్సావిధానం లేకపోయి, అందువల్ల వ్యాధిని తగ్గించలేకపోయినా విద్యాధికులు కూడా దాన్నే పట్టుకు ప్రాకులాడి మిగిలిన వైద్యములకు ప్రాధాన్య మివ్వనందుననే విజయవాడలో నేడు ఈ మశూచికము ఇంత ప్రబలంగా వ్యాపించినది పేదసాదలకు కూడా అందుబాటులో నుండి ఏకైకశాశ్వతనివారణ విధానమగు హోమియోవైద్యంద్వారా నేను కొన్నివందల కేసులు నివారణజేసియున్న నా యనుభవపూర్వచికిత్స తెలియజేయుచున్నాను ఆ మందులు వాడి వ్యాధి నుండి నివారణ చేసుకొనవలసిందని విన్నవించుచున్నాను

"వెరియోలినమ్ 30 జ్వరము తగిలినపిమ్మట గాని పూర్వకముగాని రోజుకు రెండుసార్లు చొ॥ దినము విడచి దినము వాడుచూ మధ్యలో సల్ఫర్ 30 ఒక దినము వాడవలెను ఈవిధంగా జ్వరము తగిలినవారు తగ్గేవరకున్నూ జ్వరము లేనివారు అయిదురోజులకు మించి వాడరాదు వ్యాధి సోకినవారు వెరియోలినమ్ అను పైమందే రోజుకు 4 లేక 5 మారులు వాడి మరునాడు సల్ఫరు 200 ఒక మోతదు ఇచ్చి పిమ్మట 6 గంటలు ఆగి మరల వెరియోలినమ్ 4 లేక 5 మార్లు ఇస్తూ వ్యాధి తగ్గేవరకు చేయాలి పై పూతకు, రూస్టాక్స్ అను పై పూతమందు 10 చుక్కలుకు, ఒక ఔన్సు కొబ్బరినూనెలో కలిపి వాడాలి రోగికి పరిచర్య చేసేవారు ఆదిలో నేను తెల్పినట్లు వాడితే చాలును

డా. ముత్తేవి శ్రీరంగాచార్యులు.

బడ్జెట్టు

శ్రీ యద్దనపూడి వెంకటరత్నం

బడ్జెట్టు అనునది ఆంగ్ల పదము దీనికి మాతృక పాశ్చాత్యసాంప్రదాయము బ్రిటిషువారి కీ దేశమందు పరిపాలనాధికారము సంక్రమించిన నాటనుండి మనకీ విధానము అన్వయింపజేయబడినది బ్రిటిషువారు ఒక సూత్రము, నిలువ ద్రవ్యమునుబట్టి ఖర్చును అర్థంచుకోవడం రోజూ రానున్న ఆదాయమును పూహించి అంచనా వేసి, కొనన్న ఖర్చుకు సరిపుచ్చడమనేది, బ్రిటిషువారు తెచ్చిపెట్టినదే ఈ విధానము పారిశ్రామికాభ్యుదయము నందుచున్న దేశములకు శ్రేయోదాయకమైనదే కావచ్చును గాని, కేవలము వ్యవసాయమే ముఖ్యాధారముగా వుండే భారతదేశమునకు పనికిరాదని, మహాత్ముడియమతేస్వతంత్రకర్తయగు అయూహా నిపానొక్కి వక్కాణించియున్నాడు ఏల యనగా, వ్యవసాయ మవ్యాఘాతముగా కొనసాగాలంటే ప్రకృతిసౌకర్యాలనుకూలముగా నుండాలి పరిశ్రమల కట్లుగాక రాజాదరణ వుంటేచాలు వ్యవసాయమే ముఖ్యజీవనవృత్తిగా నుండు దేశములలోని ప్రజలు, పరిశ్రమలు కొనసాగించుట కవసరమగు పరిజ్ఞానము పెంపొందించుకొనగల సావకాశములు బహుసకృత్తుగా వుంటాయి దీనికితోడు అట్టి దేశము పరాధీనమైనచో దాని త్రిప్పలు వేరుగ చెప్పనక్కరయే లేదు వ్యవసాయమునకు అదను పదను రావాలి అదను దాటితే దుక్కి రాదు పదను దాటితే మొక్క మొలవదు పరిశ్రమలకు అదన, పదను ఎక్కరలేదు కాలనియమముతో నిమిత్తం లేకుండా నిర్విఘ్నముగా కార్యక్రమము కొనసాగింపవచ్చును వ్యవసాయము వలన రానున్న ఆదాయమును నిర్ధారణ చెప్ప గలుగుట కష్టసాధ్యము పరిశ్రమలందట్లు గాక, ఏ రోజున, యేగంట యెంత సరకు తయారగునో నిశ్చయముగా చెప్పవచ్చును కాలము గతించినకొలది వ్యవసాయమువలన భూసారము తగ్గుతుంది అనుభవ మెక్కువైనకొలది పారిశ్రామికుల నిపుణత హెచ్చి, తక్కువ ఖర్చుతో, హెచ్చుగా, అదివరకుకంటె నాణ్యముగా నుండునట్లు సరకు తయారుచేయు వికాస మబ్బుతుంది వ్యవసాయము కొద్దిమందికిమాత్రమే పని కల్పిస్తుంది పరిశ్రమ బహుజనజీవనోపాధికి తోడ్పడుతుంది వ్యవసాయము మానవుని మానసికమునకు పవిత్రత నలవరుస్తుంది పరిశ్రమ యిస్తుంది, జీతములు నేర్పుతుంది వ్యవసాయము వలన జ్ఞానము స్వాధీనము పరిశ్రమవలని లాభము కరతలామలకము మానవునియందు మానవత్వమును మూర్తీభవింపజేస్తుంది వ్యవసాయవృత్తి మానవుని మానవత్వమును మరుగుపరచి, మంచి పనివానితన మబ్బజేస్తుంది పారిశ్రామికవృత్తి ఈ రెండింటియందు యిట్టి పరస్పర వ్యత్యాసము లనేకము లున్నవి కాబట్టి ఒకదాని కనుగుణ్యమగు విధానమును మరొకదాని కన్వయింపజేయుటవలన, యిబ్బందులు పాటుపడక మానవు

పాశ్చాత్యుల బడ్జెట్టు అంచనా విధానము

పాశ్చాత్యదేశములందు నూతనసంవత్సరము రాబోతుందనగా, ప్రభుత్వమునందలి వివిధశాఖల వారున్నూ, తమ తమ ఆధిపత్యాన నిర్వహింపబడుచున్న వివిధశాఖలకును అయ్యే సాలీనాఖర్చును అంచనా వేసి, ఆ యస్టిమేట్లను ఆర్థికశాఖామంత్రికి అందజేస్తారు ఆయన వీటి నన్నిటిని సుదిగ్రుచ్చి, అందలి మొత్తములకు సరిపడు ఆదాయమును అంచనావేసి, ఒక ఆదాయవ్యయపట్టికను, తయారుచేసి, దానిని ప్రజాప్రతినిధి సభవారి సముఖమునందుంచుతాడు అందలి మొత్తములను అయిటంవారీగా గుత్తి తీసి, వాటి ఉచితానుచితములను తీవ్రముగా విమర్శించి, అవసరమగు మార్పులు, సవరణలు చేసి వాటిని ఆమోదిస్తారు సభవారు ఆ సంవత్సరపు ఖర్చు, తదనుగుణ్యముగా వ్యయపర్చాలి ఇట్టి వ్యయమును పరిచూచుటకు, కన్సాలిడేటెడ్ ఫండ్సుచట్టము, పైనాన్సుచట్టము, అప్రాప్రియేషన్ చట్టము అను మూడు చట్టాలునిగా జెట్టి యుంచుతాయి కన్సాలిడేటెడ్ ఫండ్సు చట్టము అనగా, ప్రభుత్వమువారు సాధారణముగా ఋణములు చేస్తూయుంటారు సదరు ఋణముల అర్మానము నిమిత్తము, సాలీనా దేశీయాదాయములోనుండి కొంత మొత్తము ప్రత్యేకించి, దానికి, "ఫండు" అని పేరు పెట్టుతారు ఆవిధముగా ప్రతిఋణానికి ఒక ఫండు అంటూ యేర్పాటై యుండేది 19వ శతాబ్దాంతమందు యీ విధానానికి స్వస్తిజెప్పి, అటనన్నిటిని కలిపి, ఆ దేశపుబ్యాంకులో "కన్సాలిడేటెడ్ ఫండ్సు అక్కవుంటు" అంటూ ఒక కాతా పెట్టి, అందులో యీ మొత్తమును జమకట్టడం, ఆ కాతాలోనే, దేశీయాదాయముతో బాటు యితర సొమ్ములు జమకట్టుతూ, యిందులోనుంచే ఋణములు, వాటి వడ్డీలు, ప్రభుత్వమునందలి వివిధశాఖల కయ్యే ఖర్చులు, ప్రవ్రాసియిస్తూయుంటా రన్నారు ఎప్పుడైనా అవసరము వచ్చినప్పుడు, హుండీలు వ్రాసి సొమ్ములు ప్రోగుజేయుటకు, యీ కాతా వున్న బ్యాంకుకు అధికారమిచ్చారు ఇది కన్సాలిడేటెడ్ ఫండ్సు చట్టముయొక్క సంక్షిప్తచరిత్ర ప్రభుత్వవ్యయమునకు ఆదాయము చాలనప్పుడు, అదనపు ఆదాయము రాబట్టుటకు నూతనములగు పన్నులను విధించుట కవసరమగు చట్టములను ప్రవేశపెట్టుటకు అవసరమగు అధికారమును సంక్రమింపజేస్తుంది పైనాన్సుచట్టము సభవారిచేత అంగీకరింపబడిన ఆదాయవ్యయపట్టికలోని, మొత్తములను వినియోగించుటలోని ఉచితానుచితములను కనుపెట్టుతూ యుంటుంది అప్రాప్రియేషన్ చట్టము ఇవన్నీ పాశ్చాత్యసాంప్రదాయములు భారతదేశమందివి యెంతవరకూ పాటింపబడుచూయున్నవో, ఆయా శాఖలందు నిమగ్నులైనవారికేగాని, సామాన్యులు తెలుసుకొనుటకు సులభసాధ్యము కాదు

భారతదేశపు బడ్జెట్టు

ఈ దేశపు బడ్జెట్టు విధానమునందున తలా తోకా, కనుపించదు ఇందలి ఆదాయము ప్రపోర్షనల్ టాక్సేషన్ పద్ధతిని అనుసరించి రాబట్టబడుచున్నదో, ప్రోగ్రెసివుపద్ధతి ననుసరించి వసూలు చేయబడుచున్నదో తెలియదు సింగిల్ టాక్సు విధానమో, లేక మల్టిపిల్ టాక్సేషన్ పద్ధతియో, లేక ప్లూరల్ టాక్సేషను విధానము అనుసరింపబడుచున్నదో, అదీ అగమ్యగోచరమే డైరెక్టు టాక్సేషనో, ఇండైరక్టు టాక్సేషనో అదీ తెలియదు ఇవి గాక, డ్యూటీలు, సెస్సులు, ఫీజులు, రుసుములు మొదలగు తరహాలనేకము లున్నవి ఇవి యే విధానము క్రిందకు వస్తాయో, వాటినిగురించి ఆరితేరిన అర్థశాస్త్రజ్ఞులు వివరించాలి కాని, యీ దేశమందు పన్ను విధించుటకు ప్రభుత్వ మవలంబించు విధానమేదో తెలియదుకాని, ప్రపంచమందలి వివిధదేశములలోని వివిధవిధానములు అమలులో నున్నవని చెప్పనొప్పును సరికదా, యితరదేశములలో లేని, వింతవింత పద్ధతులు కొన్ని యీ దేశమునందనముగా నున్నవని చెప్పనొప్పును శక్తి (Ability,) యోగ్యత (Faculty) లనుబట్టి యీ నూతన విధానము లుత్పన్నములైనవో, లేక ఆర్థికశాస్త్రనిపుణుల బుద్ధికుశలత ననుసరించి ప్రవేశపెట్టబడినవో గ్రహింపగలుగుట కష్టసాధ్యము

ఇట్టి బడ్జెట్టును సాలీనా ప్రవేశపెట్టుతూ యుంటారు కాలక్రమేణా ప్రజాసముదాయమభివృద్ధి నొందుచున్నది ఆదాయమునకు వనరులు తగ్గుచున్నవి తినుబండారపు పదార్థములకు సమకూర్చు భూమి యెప్పటియంతే వుంటూయున్నది నాగరికత వ్యాప్తి చెందుచున్నకొలది, నానావుల విషవస్తుస్వీకరణేచ్ఛ మితిమీరి ఆదాయమునకు మించిన వ్యయ మగుచున్నది ఈ మొదలు సందర్భములలో, సాలీనా ఆదాయము వ్యయమునకు సరిపోదనుటలో ఆశ్చర్యముండదు అట్టితరి ప్రతిసంవత్సరం, లోటుపన్నాయింతే క్రొత్తపన్నులు విధించి లోటు పూడ్చుకొనవలెనా? లేక, 'Cut your Coat According to Cloth' అన్నట్లు, ఆదాయము ననుసరించి ఖర్చు సరిపుచ్చుకుంటూ యుండవలెనా అనునది విమర్శనీయాంశము

బ్రిటిషువారు మనదేశాన్ని కింకా విడాకులివ్వలేదు పెద్దపత్రిక పుట్టకలేదు వారికీ మనకూ వుంది, రాజకీయార్థికసంబంధబాంధవ్యాలు పూర్తిగా తెగతెంపులూ కాలేదు ప్రభుత్వయంత్రం మారలేదు ప్రభుత్వాధికారులు తత్వాదులు మారలేదు డొమినియన్ స్టేటసులో వున్నాము ప్రొఫెసర్ హారాల్డ్ లాస్కీ అన్నట్లు "పాతయుగముయొక్క అవసానదశలోను, నవీనయుగముయొక్క శైశవావస్థలో నుండే పుయ్యాల లతోట్టిలో పొర్లాడుచున్నాము" వ్యక్తిగత స్వాతంత్ర్యేచ్ఛయొక్క సరిహద్దు దాటి విశ్వమానవసౌభ్రాతృత్వ గృహాంగణముయొక్క గుంటలి కిటికీలో అడుగిడబోవుచున్నాము మహాత్ముడు యింతవరకు మనకు బోధించిన బ్రహ్మోపదేశముయొక్క సారము విశ్వమానవసౌభ్రాతృత్వమే ఇప్పుడు మనకు కావలసిన సాధన సంపత్తి రాజకీయ యెత్తులు జిత్తులు కావు ప్రజానురంజకత్వము ఇది ప్రస్తుతబడ్జెట్టు విధానము వలన సమకూరగు పండించేవాడు గోలెత్తినప్పుడు ధాన్యం బ 1½- లకు పెంచి, తినేవాడు వచ్చినప్పుడు దానినే రు 4/- లకు తగ్గించే Shifting విధానము అంటారు ఈవిధముగ బుజాలుమార్చుకునే పద్ధతి పనికిరాదు ఎలిజిబెత్ మహారాణీ అంతటి ఆమె—"ప్రేమచేత నా పాలితులను విధేయులుగా జేసికొనజూచుటగే నా అభిమతము న్యాయమును పరిపాలన, సామ్యమగు న్యాయప్రతిపాదన వలన సమకూరగ నదేనిజమగు క్షేమ-" అన్నదట

ప్రత్యేకటివు బడ్జెట్టు విధాన మీ దేశమునందు ప్రవేశపెట్టినది ఆంగ్లేయులు బ్రతుకుతెరువు కోసమేగాని భారతీయులు బాగుకొరకుకాదు వ్యక్తిగతస్వాతంత్ర్యేచ్ఛకు స్వస్తిజెప్పి, జాతీయైక్యతి సమకూర్పవలసిన యీ సమయములో ఇంగ్లా బడ్జెట్టువిధానము విప్పరాని చిక్కులను దెచ్చిపెట్టకమానదు ఖర్చునుబట్టి, ఆదాయము సరిపుచ్చుటలో లోటు రాకతప్పదు లోటును వర్తిచేసి మాపెంచుట ప్రభుత్వపు విధి లోటును పూడ్చుటకు అదనపు పన్నులను విధించుట తప్పనిసరి యగును భారతదేశమందు అమలులోనున్న యే విధానాన్నిబట్టి పన్నువిధించినా, చిట్టచివరకు తినేవానికి (Consumer)కు తగులకమానదు, ఇట్టితరుణంలో అలజడి రాకుండ కూలి, జీతాలు హెచ్చించి, సరిపెట్టజూస్తే, నేడుజరిగాళ్ళకుఎక్కువజీతములుఇచ్చుకొంటూ ఉండంటే, ప్రభుత్వము చాలా కృతక ఆర్థికస్థితిలో నున్నదన్నమాట" అనే లియోన్ ట్రాట్స్కీ ఆరోపణవంటి ఆరోపణ కెరగాకలసి వుంటుందేమో అనే సంకోచము నూతనముగా కొత్తచట్టములను నిర్మించి, లోటు వర్తిచేయాలన్నా జార్జి బెర్నార్డుషా మహాకవి అన్నట్లు-"శాసనం మార్చడం తే నూటిగా ఒకళ్ల జేబులో డబ్బు తీసి మరొకళ్ల జేబులో పడేయటమే" అనే తంతులోకి దిగుతుందేమో!

ఆదాయమునకు తెరువులు లేక అదనపు పన్నులు విధిస్తే, దరిద్రులును, అన్నాతురులగు బీదవారును, చాలీచాలని ఆదాయముతో, బట్టకు పట్టుకొని, సంసారాలు వెళ్లబుచ్చుకుంటూయున్న సామాన్యులున్నూ బాధపడి అలజడి నొందకమానరు కోయవారు బెదరినా, కొండగొర్రె బెదరినా వాటిని బెదరుతీర్చి కుదరగట్టుట కష్టసాధ్యమంటారు పెద్దలు పామరప్రజాసముదాయము గచ్చినదంతా అదుపులోనికి తెచ్చుట కెంతటి కఠినశాసనములైనను సమర్థములు కాజాలవు ఇట్టి పరిస్థితులే సంభవించినయెడల, పెరవారితో పోరుపాటు, సరివారితో వైరము కోరి తెచ్చుకొన్నట్లగును

మహాత్ముడు మనకు సంపాదించియిచ్చిన స్వాతంత్ర్యము, కురుపాండవయుద్ధములోని విజయమువలన సమకూరిన స్వాతంత్ర్యమువంటిది కాదు ఇరుపక్షముల చర్చలు మహాశయుని విజయము వంటిది కాదు అనేకదేశములు నాశన మగుటవల్లను, అనేకమంది ప్రాణలు హతమారుటవల్లను కలిగిన విజయము నిజమగు విజయము కాదు" అని ఆయన విశ్వాసము పోనీ రాజీ అంటారా? రాజీ కాదు, ఏలనంటారా? ఉభయపక్షాలవారికి సంతోషముగా పరిణమించేది రాజీగాని, ఒకడు నష్టపోయి, రెండవవాడు గర్వపడేటాని కవకాశమిచ్చేది నిజమగు రాజీకాదు కాని, వామనమూర్తి బలిచక్రవర్తిన పొందిన విజయము వంటిదంటారా? కొన్ని లక్షణాలట్టివి యున్నవి కాని పూర్తిగా అదే విధానమనుటకు వీలులేదు పోనీ ఇటీవల నైజాము విషయములో భారతప్రభుత్వమువా రవలంబించిన రాజనీతిచాతుర్యమువంటిదంటారా? దానికీ దీనికీ హస్తిమశకాంతరమున్నది బ్రిటిషువారు అనుకున్న గాయదాకుముందుగానే యీ దేశమును విడిచి వెళ్లడములోను, వారట్లు అనటతోడే, అడిగినదే తడవుగా వారి సలహా కియ్యకొనుటలోను గల అభిప్రాయంలో అంతరార్థము భారతదేశమును పరిత్యజించుటకు తీర్మానించిన రాజ్యతంత్రజ్ఞులకును, మహాత్మ గాంధీగారికే తెలియాలిగాని, తదితరులకగమ్యగోచరమనుటలో అతిశయోక్తి గొంతమాత్రము వుండదు మహాత్ముల అంతరంగికము లవేద్యములు వారి అంతరంగికాభిప్రాయములు దురూహ్యములు

కాబట్టి ఈ తరుణములో, కావలసినది - జాతియైక్యత దానికి కావలసినది ప్రజానురంజకమగు ప్రభుత్వము దానిని సిద్ధింపజేసుకొనవలెనన్న, విలియం పిట్టు మహాశయుడు ఆదాని రాబడిపన్ను చట్టమును అమలులో పెట్టబోవునపుడు దానివలన రానైయున్న అంజనకెరగా కుండుటకుగాను, దరిద్రులకును, మధ్యతరగతివారికిన్ని బాధాకరముగా వుండే కొన్ని పన్నులను రద్దుచేసి, వారి మన్ననలకుపాత్రుడై మరీ, భాగ్యవంతులపై ఆదాయపుపన్ను విధింపనెంచెకట్టినాడు అందువల్ల చట్టమును అరచేయబడినవారి వలన జ్వలితమైన ద్వేషానలము, సామాన్యప్రజల ఆశీర్వాదములముంగుటపడి చల్లారినది అలాంటి కాపదాలేనినాడు, లార్డ్ బూలింగు బ్రూకు మహాశయుడన్నట్లు "ప్రభుత్వ యంత్రమును, మరియొక అలజడులను పూర్తిగా మార్పొదవి వేసే తప్ప మనము సంపాదించిన దానిని కాపాడుకొనలేము"

అదనపు పన్నులు వేటిని విధించినా అందువల్ల సమకూరే మొత్తము దేశక్షేమమునకొరకే వినియోగింపబడుచున్నది గదా? ఆదాయవ్యయపట్టిక ప్రజాప్రతినిధులవలన అంగీకరింపబడుచున్నదిగదా? ఇందులో మాయ, మర్మము లుండవు గదా? మీకెందుకీ యాందోళన, అనే ప్రశ్నకు తావులేకపోలేదు సభాసభ్యులు ప్రజలెన్నుకొనబడిన వారనుమాట యదార్థమే పార్టీబలముపై నిర్ణయింపబడి, పార్టీ డెసిప్లినకు కట్టుబడి యుండవలెననే నియమమునకు బద్ధులై యుండే సభ్యులవలన యేర్పడుటకవకాశముండే మంత్రివర్గమునకు సామాన్యప్రజాభిప్రాయమును కోసిపుచ్చుటనునది తృణప్రాయము గాని! కావలసినది పార్టీబలము ప్రజలవలన యెన్నుకొబడిన సభ్యులు, వారెన్నుకొనబడేవరకే ప్రజాప్రతినిధులు గాని, చోడా సంక్రమించి పార్టీ నియమములకు బద్ధులైన తరువాత తమ్మెన్నుకున్న ప్రజాభిప్రాయమునకు వ్యతిరేకమైనా సరే, పార్టీ నియమమునకు అండగ నుండవలసినదే కొన్నిదేశాలలో హృదయము గలవారు అట్టి పరిస్థితులు తటపించిన యెడల, తమ హోదాకు రాజీనామాయిచ్చి బయటపడతారుగాని, యీ దేశమందిదిట్టి బహుసకృత్తు ఇక్కడనే కాదు, ఇంగ్లాండునందు కామన్సుసభలో కూడ యిట్టి యీతిబాధలప్పుడప్పుడు తటసించుట కలదు రెండవజార్జి రాజు, తన ముఖ్యమంత్రియగు ఎరల్ ఛాదామునెత్తిపొడుస్తూ ఒక సందర్భములో- "కామన్సుసభయందలి ప్రజాప్రతినిధుల నినాదములకంటె, దేశమందలి యితర ప్రాంతములందుండు నా ప్రజల ధ్వనులను కనిపెట్ట చూస్తూ యుండవలసిన దని నీవు నేర్పినదే" అని అన్నాడు

ఇట్టి సందిగ్ధతరుణములో, బడ్జెట్టును గురించిన వాదోపవాదములు అదను కాదు ప్రజలయందు భిన్నత్వమును లేకత్రించుట కుపకరిస్తుం

(20 వ పేజీ చూడుడు)

అట్లాంటిక్ సంధినిబంధన

(8 వ పేజీ తరువాయి)

(5) ఐక్యరాజ్యసమితి ప్రణాళికలోని 51 వ నిబంధనకు అపవాదు రాని విధముగా, ఏదేని దేశముపైగాని దురాక్రమణ జరిగినప్పుడు సంయుక్త ప్రతిఘటన గావింతురు. అట్టి దండ యాత్ర విషయములో తీసుకొనబడిన ప్రతిచర్యల విషయమును వెంటనే ఐక్యరాజ్యసమితికి తెలియజేతురు.

(6) సాయుధ దండయాత్ర యనగా, ఆయా సభ్యప్రభుత్వముల ఆధిపత్యములోని మహాదేశములపై గాని, ఆయా దేశముల ఆక్రమణ సేనల ఆధిపత్యములోని ప్రాంతములపైగాని, మధ్యధరా లోని ఫ్రెంచి ఆల్జీరియాకు ఉత్తరముననున్న అట్లాంటిక్‌లో ఆయా ప్రభుత్వముల ఆధిపత్యములోని ద్వీపములపైగాని, విమానబలములపైగాని సైనిక చర్యలు జరుపుట యైయున్నదని నిర్ణయించుచున్నారు.

(7) అంతర్జాతీయ శాంతిభద్రతల పరిరక్షణకు ఐక్యరాజ్యసమితియొక్క ప్రాథమిక బాధ్యతలనుగాని, అందలి సభ్యులుగా నున్న ఈ కూటమి సభ్యులయొక్క హక్కులకూ బాధ్యతలకూగాని ఈ ఒడంబడికవల్ల యెట్టి ప్రతిబంధకాలూ యేర్పడవు.

8 ప్రస్తుతము తమకు అంతర్జాతీయముగా నున్న యితర ఒడంబడికలుగాని, ఇక ముందు చేసుకొనవలసినవిగాని, ఈ ఒడంబడికకు ప్రతిబంధకముగా నుండబోవని ఇందలి ప్రతి సభ్యుడునూ, ఇందుమూలముగా విస్పష్టము చేయుచున్నాడు.

9 ఇందలి సభ్యులన్నిటికినీ ప్రాతినిధ్యములుగల ఒక కార్యవర్గమండలి నేర్పాటు చేయుటకు నిశ్చయించడమైనది. దానికి అనుబంధశాఖగా రక్షణ సంఘము ఏర్పడి రక్షణకార్యక్రమమును వెంటనే ఏర్పాటు చేయగలదు.

10 ఈ సభవారియొక్క ఏకగ్రీవాభిప్రాయము కలదని ఇతర యూరపియన్ దేశములలో ఇందు పాల్గొనటకు ఆహ్వానించవచ్చును. అట్లు చేయదలచిన దేశము అంగీకారపత్రముపై చేవ్రాలుచేసి అమెరికా ప్రభుత్వమునకు పంపవచ్చును. అమెరికా తక్కిన దేశములకు తెలియపర్చగలదు.

ఆయా ప్రభుత్వముల రాజ్యాంగ శాసనముల ప్రకారమున ఈ ఒడంబడికకు అధికారయుతములైన అంగీకారములు అమెరికాకు పంపవలెను. ఈ కూటమిలో సగముకంటె పైగా అంగీకార పత్రములు దాఖలు చేయబడును వెంటనే, ఈ ఒడంబడిక అమలులోనికి వచ్చును.

12 పదిసంవత్సరములు ఈ ఒడంబడిక అమలులో నున్న తరువాత ఏ సభ్యుడైననూ ఎట్టి మార్పులైననూ సూచింపవచ్చును.

13 ఇరవై సంవత్సరముల తరువాత, సంవత్సరం ముందుగా తెలియజేసి యేదేశమైననూ తన సభ్యత్వమును వదులుకొనవచ్చును. ఈ ఒడంబడిక తాలూకు ఫ్రెంచి, ఇంగ్లీషు ప్రతులు అమెరికా ప్రభుత్వ పత్రములతోపాటు జాగ్రత్తచేయబడి, అధికారయుతములైన నకళ్లు ఆయా దేశములకు జారీచేయబడును.

కొత్త కాంగ్రెసు ప్రజాసంస్థ కావలెను

(9వ పేజీ తరువాయి)

దాటి సాధ్యం కాదు. అందుచేత, అట్లాంటి జీవితం గడిపే వ్యక్తులతో సాహచర్యం గాని, అట్లాంటి జీవితం విధించే సంస్థలో సభ్యత్వంగాని వాళ్లకు చాలా అవసరము. కాంగ్రెస్ నూత్న ప్రణాళికను త్రికరణశుద్ధిగా ఆచరణలోకి తెచ్చినట్లయితే, కాంగ్రెసు అట్లాంటిసంస్థగా పరిణతి నొందగల పరిపూర్ణావకాశం ఉంది. అప్పుడది అధికారము-సేవ-పరస్పరసంఘర్షణ ఉన్న రెంటినీకూడా అతిచక్కగా సామరస్యంతో కూడకట్టుకొని రాగల అత్యుత్తమ విధాన మవుతుంది.

కాని, ఇక్కడ, భవిష్యత్తులో రాగల మరో ప్రమాదాన్నిగూర్చికూడా, నా దేశప్రజలను హెచ్చరించవలసిఉంది. ఈ వ్యాసంలో ఇంతకు ముందే మన ప్రజలలో ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికమైన ధార్మిక తత్త్వం జీర్ణించిఉండలేదని చెప్పాను. అదే కాదు. నిర్మాణాత్మకపరమైన నైతికతత్వంకూడా ఒకటి ఉందని ఇక్కడ కలుపుతున్నాను. కొత్తకాంగ్రెసును నిర్మించుకోటంలో, మనం అతిజాగ్రత్తగా ఆ నీతిని అవలంబించవలసిఉంటుంది. కాంగ్రెసు ప్రణాళికలోని సూత్రాలను నిబంధనలను అక్షరం అక్షరమూ జాగ్రత్తగా పాటించి కాంగ్రెసు విధానాన్ని కార్యక్రమాన్ని త్రికరణశుద్ధిగా అవలంబించాలి. ఏకారణంచేతనైనా, కాంగ్రెస్ విధానాన్ని కార్యక్రమాన్ని, సక్రమంగా మనం పాటించలేకపోయినట్లయితే, కాంగ్రెసులో ఉండాలనే ఆశ, ఉబలాటమూ, ఎవరికి ఉండకూడదని. కించిన్మాత్రమూ విలువ లేదు. మనని మనమే కాకుండా ఇతరులను కూడా మోసపుచ్చటం తగదు. కాంగ్రెసు సంస్థను, స్వలాభాలకోసమని, స్వప్రయోజనాలు ఆశయాలకోసరమనీ, వాడుకొనడానికి వీలులేదు. అట్లా కాకుండా, కాంగ్రెసు, తన ఆదర్శాలను, ప్రణాళికను సాధించుకొనేందుకు మన ప్రయోజనాన్ని ఎంతవరకూ వినియోగించుకోగలుగుతుందో అంతవరకూ వినియోగించుకోనియ్యాలి.

కాంగ్రెస్ మనుష్యులం, ఆత్మపరీక్షలు చేసుకోవలసిన అవసరం వచ్చింది. అతిగా ఆత్మనిరసన మొనర్చుకొంటే, కీర్తిపథంనుంచి జారిపోతామని అనవచ్చును. కాని సరిగా, ఆత్మపరీక్ష చేసుకొని నిలవడంవల్ల ఆత్మాభివృద్ధికి దోహద మొనర్చుకోగలుగుతాము.

మనలో చాలామంది, బుజుసభ్యత్వపత్రాలమీద సంతకాలుపెట్టాము. ఆ పత్రంలో ఉన్న షరతులేమిటో, వాట్లలో అంతరార్థ మేమిటో, అవి మనం అనుసరించ నున్నామో, లేదో తెల్సుకోకుండానే ఆ పత్రాలమీద సంతకాలు పెట్టాము. కార్యనిర్వాహకవర్గాలలో ఉండి, ఖద్దరు కట్టని కాంగ్రెసువారూ ఉన్నారు. నిర్మాణకార్యక్రమమంటే ఏమిటో, ఎట్లా చేయాలో తెలియని బుజుసభ్యులూ (*Effective members*) ఉన్నారు. మన దేశ భవిష్యత్తు మనపై ఆధారపడిఉంది. మన కాంగ్రెసు పూర్వచరిత్రను స్మరించి అయినా అందుకు మనం అర్హత సంపాదించుకోవాలి—మనకోసం కాకపోయినా మన తరువాతి తరాలవారికోసం!

ప్రజలుకూడా బహుజాగ్రత్తతో కనిపెట్టుతూ ఉండాలి. అవినీతిని, మోసాన్ని, బాహిరపరచి, రూపుమాపడానికి పూనుకోకపోతే, చివరికి తత్ఫలితాలు అనుభవించవలసినవారు తామే! జాతి, అర్హతనుబట్టే, ఆ ప్రభుత్వం ఒనగూడుతుందంటారు—గంతకు తగ్గ బొంత అన్నట్లు—అలాగే, భారత ప్రజలు, తాము సంపాదించుకొన్న అర్హతకు తగ్గ నాయకులనే సంపాదించుకోగల్గుతారు.

(కాపీరైటు N S P)

భారతదేశ విషయాలు

(6 పేజీ తరువాయి)

ఈగతి ఒక్క తెలుగు జిల్లాలకే సంభవిస్తోంది. తమిళ్నాడులో చిన్న ఇరిగేషన్ స్కీములో అవి చురుగ్గా సాగిపోతున్నాయి. ఈవిషయాల్ని గమనించికూడా తెలుగు మంత్రులూ, శాసనసభ్యులూ ఒక్కమాటైనా పలుక్కుండా ఉన్నారు.

అధికాహారోత్పత్తికి నూతన కార్యక్రమం

భారతదేశంలో ఆహారపరిస్థితిపైనా, అధికాహారోత్పత్తి కార్యక్రమంపైనా కేంద్ర పార్లమెంట్‌లో ఇదివరలోవచ్చిన తీవ్రవిమర్శలకు ఫలితంగా ఇప్పుడు రిక్లమేషన్ కార్యక్రమం ఒకటి తయారైంది. మంత్రి జయరాందాస్ దౌలత్‌రాం గారు 1951 నుంచీ మనం విదేశాలనుంచీ ఆహారం దిగుమతి చేసుకోకూడదన్నారు.

మనదేశంలో ఆహారం కొరత నూరింట పదివంతులు. 1948 లో రెండు కోట్ల 84 లక్షల టన్నుల ఆహారాన్ని మనప్రభుత్వం ఆస్ట్రేలియా, పాకిస్తాన్, సయాం, రష్యా, యుగోస్లేవియా దేశాలనుంచి దిగుమతి చేసింది. రు 130 కోట్లకు ఈ ఆహారాన్ని కొన్నది. ఇందులో పదోవంతు ఖర్చుపెడితే మన లోటు తీరిపోయేదని నిపుణులు చెబుతున్నారు. అయితే అధికాహారోత్పత్తి కార్యక్రమంకింద వెచ్చించినదంతా వ్యర్థమైపోయింది. ఇప్పుడు మంత్రిగారు రాష్ట్ర ఆహారశాఖామంత్రులతో సంప్రదించి కొత్త కార్యక్రమం తలపెట్టుతున్నారు. సంస్థానాలు కూడా ఈ కార్యక్రమాన్నే అమలు జరుపుతాయి. నేటి పొరుదు స్థిరంగాగల భూముల్లో ట్రాక్టర్లు ఉపయోగింప చేస్తారు. ఎరువులు అధికంగా ఉపయోగిస్తారు. ఎనిమిదిలక్షల ఎకరాల బీడుభూమిని ట్రాక్టర్ల సహాయంతో సాగుచేస్తారు. నీటి వసతికొరకు నిమిత్తం గొట్టపు బావులు త్రవ్వుతారు. పొగాకు మొదలైన వ్యాపారపంటలు పండించే భూమిలో కొంత భాగాన్ని ఆహార ధాన్యపంటకు నిర్బంధంగా మార్పిస్తారు.

ఈ పంటవృద్ధి కార్యక్రమాన్నీ, రిక్లమేషన్ కార్యక్రమాన్నీ నిర్వహించడానికి కేంద్రంలో ఒక అభివృద్ధిసంఘం, వివిధరాష్ట్రాలలో రాష్ట్ర అభివృద్ధి సంఘాలు నిర్మిస్తారు.

ఈ కార్యక్రమాన్ని అమలు జరపడంలో కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలు పరస్పరం సహకరిస్తాయి. బావులు త్రవ్వడానికీ, వ్యవసాయ పరికరాలు సప్లై చెయ్యడానికీ సిమెంటు, ఉక్కు మొదలైన వస్తువుల కోటాలను నిర్ణయించడంలో ఇకనుంచి కేంద్ర ప్రభుత్వం పాతపద్ధతులు మార్చుకుంటుంది. రైతులకు ఇవి సులభంగా లభ్యమయ్యే విధంగా రాష్ట్రాలు పంపకవిధానాన్ని మార్చుకుంటాయి. ఇంతవరకూ ఉక్కు సిమెంటు మొదలైనవాటి కోటాలు నిర్ణయించడంలో పరిశ్రమల అవసరాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తూ వచ్చారు. ఇకనుంచి ఆహారోత్పత్తి ప్రధానంగా పెట్టుకుంటారు.

ఆహారోత్పత్తిపైనే దేశం ఆర్థిక స్థితి ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. కాబట్టి, ఈ స్కీము జయవంతమైతే, వాస్తవంగా ఇతరవస్తువుల ధరలు తగ్గి ఆర్థిక స్థితి తప్పక చక్కబడుతుంది. దేశంలో వస్తూత్పత్తివృద్ధివిషయంలో పరిశ్రమలకంటె వ్యవసాయం ముఖ్యం. ఆహారంలో స్వయంసమృద్ధం గాఉంటే ధరలపెరుగుదల బాధ అనేది ఉండదని ఆర్థికశాస్త్రవేత్త లంటారు.

మంత్రి డా॥ మత్తయ్‌గారు ఏప్రిల్ మాసాంతానికి ఆహారపదార్థాల ధరలు, ఆరుమాసాల్లో ఇతరవస్తువుల ధరలు తగ్గగలవని పార్లమెంట్‌లో చెప్పారు. ఇది వస్తూత్పత్తివృద్ధి కావడంవల్ల సాధ్యపడిందన్నారు. ఈ రీతిగా ఆర్థికపరిస్థితి కొంత చక్కబడితే వచ్చే సంవత్సరం కొన్ని వస్తువులు తగ్గిస్తారని వాగ్దానమిచ్చారు.

బడ్జెట్టు

(19 వ పేజీ తరువాయి)

దిగాని, ఏకత్వ మొనరించి, వికలత్వమువలన రానున్న ముప్పు నెదుర్కొనశక్తివంతము చేయజాలదు. నేటివరకు మన దేశమును పాలించిన బ్రిటిషువారీ దేశము నొక శేరీగాను, తమ దేశము నొక కర్మాగారముగాను తయారుచేసినారు. వాళ్లు పాలించినంతకాలము దంచినమ్మకు బొక్కినదే కూడన్నట్లయినది మన గతి. ఆబాపతు మనదేశమునందు మిగులలేదు. వారు తమదేశమునకు చేర్చిన వెండి బంగారములు తిరిగి రాలేదు. ఈ విధానానికి దోహదమిచ్చేవే ఆంగ్లేయుల అర్థశాస్త్రసూత్రాలు. ఈ విధానమునకు అనుగుణ్యముగా నుండులాగున అమర్చబడినదే - యిప్పటి స్పెక్యులేటివు బడ్జెటు సిద్ధాంతము. ఇప్పుడాంగ్లేయులు వెడలిపోయినారు. వాండ్లకు మడిపదార్థములు సప్లయి కొరత మనకు పరిశ్రమలకు అవసరమగు యంత్రముల లోటు మన అవస్థ యిట్లాంటి పరిస్థితి. ఇకముందు వాళ్లను మనము ఏరించలేము. మనలను వాళ్లు అదుపులో నుంచలేరు.

ఇప్పుడు బడ్జెట్టు వాదోపవాదాలు ప్రకృతి మార్గాలు చూస్తూయుంటే ఒక చిత్రంగా కనబడుతుంది. రాజుగారిదేవిగారి తెల్లచాకి వాలించదంటే, యే మాటకు పోయిందని, కన్ను తెరగకుట్టే సరుకువుత్తమే కాని, పల్లకాకంటే వుండే సంస్కరణ అంటదని అనే వారియొక్క విచక్షణాశక్తి యెంతమాత్రము కనబడ్డది. ఏ సిద్ధాంతంపైన యీ పన్నులు రాబట్టుతూ యున్నారు? ప్రజలకొరకు ప్రజలచే నిర్వహింపబడు ప్రభుత్వ మన్నాము కదా? అట్టి నిర్వచనమునకే విధాన మెంతవరకు వుత్తరవాది అవుతుంది? కాంగ్రెసు మాండేటులోని విధముగ నిర్వహించడం ప్రభుత్వ కర్తవ్య మనిగదా, జమీందారీలరద్దు చట్టము కుద్యమించినది. బీదలను, దరిద్రులను ఉద్ధరించుట ప్రథమకర్తవ్యముకాదా? అనే విచక్షణ యెక్కడా కనుపించదు. సరికదా, పరిశ్రమలకు చేయూత యివ్వాలంటారు కొందరు నాయకులు. పరిశ్రమలు జాతీయం చేయాలంటారు మరికొందరు. పరిశ్రమలకు చేయూతయిస్తే పెట్టుబడిదారులను బలపర్చినట్లయి, లాభం యే కొలదిమందికో ముట్టుతుంది. కాబట్టి జాతీయం చేస్తే సామాన్యప్రజలకా లాభాలు సంక్రమించి సుఖపడతారంటారు మరికొందరు. పరిశ్రమలను జాతీయం చేస్తే దేశంలో కోటీశ్వరులవద్ద మూలుగుతూయున్న ధనరాసులు బయటికి వచ్చే సాధన మేమిటంటారు రాజ్యతంత్రజ్ఞులు. వ్యవసాయదారులకు కావలసిన సహాయసంపత్తులను వారికి సులభమగు అందుబాటులోబెట్టి, విస్తారము పంటలను పండిస్తారనిన్ని, వారు పండించిన పంటలకు హెచ్చుధరలు వచ్చే మార్కెటింగు సౌకర్యాలు సమకూరిస్తే దేశమునకు సౌభాగ్య మొనగూరుతుందంటాడు ఇంకొక మహానాయకుడు. హెచ్చు పంటపండితేమాత్రము లాభ మేమిటి - విడుదల లేనప్పుడంటాడింకొక వాణిజ్యశాఖాభిమాని యగు నాయకుడు. రాజ్యాంగ యంత్రం పూర్తిగా మారితేనేగాని గత్యంతరము లేదంటాడు మరియొక అగ్రరాజకీయవేత్త. ఈ విధముగా, యీ సంస్థ బడ్జెటు వాదోపవాదములవలన, బహుముఖములు దాల్చినట్లు తోచకమానదు.

ఏది యెట్లున్నను, 'విజయం, విద్వేషాన్ని సృజిస్తుంది' అను లోకోక్తి కాంగ్రెసును వెంటాడిస్తూయుంటుంది. దేశములో జాతీయతను ప్రతిష్ఠిత మొనరించాలంటే, వాల్పోలు మహాశయుడు చెప్పినట్లు "జీవితావసరముల తిను బండారములను, పరిశ్రమలకు పనికివచ్చు ముడి పదార్థములు, పన్నుల కెరగానీయకూడదు."

కాబట్టి, విజ్ఞానసంపన్నులగు మంత్రి పుంగవులను, కాంగ్రెసుమహానాయకులను, స్పెక్యులేటివు బడ్జెటునందలి సాధకబాధకములను సమగ్రముగా విచక్షించి, ప్రజానురంజకత్వముగా నుండునట్లు ప్రభుత్వ యంత్రమును సంస్కరించి, ప్రజలయందైక్యత పెంపొందించి, విశ్వమానవ సౌభ్రాతృత్వ మొనగూరు సాధనములపైకి తమ దృక్కులను మరల్చి, మహాత్ముడు సంపాదించి యిచ్చిన స్వాతంత్ర్యమునకు స్థాయీభావ మొనగూర్చుట కనువగు స్వరాజ్యమును బలమగు పునాదులపైన నెలకొల్పి చరితార్థులగుదురని ప్రార్థించుచున్నాను.

నేటి ప్రపంచం

చరిత్రాత్మకమైన అట్లాంటిక్ సంధి: రష్యా ప్రతిసన్నాహాలు

పశ్చిమ యూరప్

చరిత్రాత్మకమైన అట్లాంటిక్ సంధి దీర్ఘకాలం సంప్రదింపులనంతరం ప్రకటించబడింది కమ్యూనిస్టు దురాక్రమణనుంచి కాపాడుకోడానికి పరస్పర సహాయంపై ఆధారపడాలనే ఉద్దేశంతో అమెరికా (యునైటెడ్ స్టేట్సు), కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, హాలండ్, బెల్జియం, లగ్జెంబర్గ్ దేశాలు ఈ సంధి చేసుకుంటున్నాయి సంధినిబంధనలు ఏడు దేశాల ప్రధాన నగరాలలోను ప్రకటించబడినాయి సంధిపత్రంపై వాషింగ్టన్‌లో ఏప్రిల్ 4 వ తేదిని సంతకాలవుతాయి ఈసంధిలో పాల్గొనవలసిందని ఈ ఏడు దేశాలు నార్వే, డెన్మార్క్, ఇటలీ, పోర్చుగల్, ఐస్లాండ్ దేశాలనుకూడా ఆహ్వానించాయి

పై దేశాల అధీనంలోగాని, సైనికాక్రమణలోనూ ఉన్న ప్రాంతాలపైగాని, ఆదేశాలపైగాని దురాక్రమణ జరిగితే, ఆదేశాన్ని రక్షించడానికి అట్లాంటిక్ సంధిదేశాలన్నీ సహాయపడాలనేది సంధిలో ముఖ్య నిబంధన

(నిబంధనలు వేరే పుటలో విడిగా ప్రచురించబడినవి)

సంధి 20 సంవత్సరాలు అమలులో ఉంటుంది అట్లాంటిక్ సంధి దేశాలన్నీ శాశ్వతమైన అట్లాంటిక్ దేశరక్షణ సలహా సంఘా నొకదాన్ని స్థాపించి, దేశరక్షణ కార్యక్రమాల్ని సమిష్టిగా నిర్ణయించుకొని, సమిష్టి నిర్వహణ సంఘ ద్వారా నిర్వహిస్తాయి ఈ దేశాల ఆర్థిక సమస్యల్నికూడా సహకారంతో పరిష్కరించుకొంటాయి

అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి సైన్యాల ఆక్రమణలోఉన్న బెర్లిన్ నగర ప్రాంతాలపై దిగ్బంధం విధించినందువల్ల ఆ సైన్య ప్రభుత్వాలు అవసరవస్తువుల్ని విమానాల ద్వారా సరఫరా చేసుకొంటున్నవి విమానాల ద్వారా జరుగుతున్న సరఫరాను అరికట్టడానికి రష్యా నానా విధాల ప్రయత్నించింది ఇప్పుడు ఈ విమానాలపైన రష్యన్ మిలిటరీ అధికారులు ఎటువంటి చర్య తీసుకున్నప్పటికీ, దానిని దురాక్రమణక్రింద పరిగణించి అట్లాంటిక్ సంధిదేశాలు తగు చర్య తీసుకోగలవని అమెరికన్ విదేశాంగ శాఖామంత్రి డీన్ ఆఖిసన్ ప్రకటించాడు

రష్యాకూడా ఇదేరీతిగా తూర్పు యూరప్ దేశాల్ని సిద్ధపరుస్తూన్నదని వార్తలు చేరుతున్నాయి మాలటావ్‌ను విదేశాంగ మంత్రి పదవినుంచి తొలగించి ఈ కార్యక్రమంనిమిత్తమే నియోగించినట్లు చెప్పుతున్నారు తూర్పుయూరప్‌దేశాలైన పోలండ్, జెకోస్లావేకియా, బల్గేరియా, రుమేనియా, హంగేరీ ప్రభుత్వాల సైనిక నిర్వహణ శాఖలన్నిటితోనూ కలిసి రష్యా అంతర్జాతీయ కమ్యూనిస్టు సమాచార సంస్థ ఆధ్వర్యంక్రింద ఒక సమిష్టి సైనిక కార్యనిర్వాహక సంస్థ నొకదానిని స్థాపించడానికి యత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి యుగోస్లావియా అంతర్జాతీయ కమ్యూనిస్టు సమాచారసంస్థలో చేర్చబడలేదు టిటో భవితవ్యం ఇంకా నిర్ణయం కాలేదు వర్తక వ్యాపారాదుల్లో ఇటీవల పశ్చిమ దేశాలతో కొద్దిగా మైత్రి నెరపుచున్న యుగోస్లావియాను రష్యా ఏమి చేయదలచిందో తెలియదుగాని, అంతర్జాతీయ రాజకీయ తంత్రాలలో టిటో రష్యాపక్షమే వహిస్తాడని అందరినమ్మకం

మొత్తానికి యూరప్ దేశాల సైన్యాలన్నీ రెండు శత్రుపక్ష సంస్థలుగా సమీకరించబడుతున్నాయి

ఐక్యరాజ్య సమితి పత్రాలలో లభ్యమైనంత వరకూ ఉభయపక్ష బలాల వివరాలనూ ఈ క్రింద రీతిగా ఒక వాషింగ్టన్ పత్రికావిలేఖరి తెలిపాడు

జనాభాలో పశ్చిమదేశాలకి తూర్పు దేశాలకంటె నూటికి 15 వంతులు అధికంగా ఉంది యుద్ధపరికరాలకి అవసరమైన ఉక్కు పశ్చిమ దేశాలకి తూర్పు దేశాలకంటె మూడురెట్లుంది పెట్రోల్ మొదలు నూనెల్లో ఎనిమిదిరెట్లుంది [illegible] 30 రెట్లుంది అయితే సైనిక బలం రష్యన్ వర్గానికి ఆంగ్లో అమెరికన్ వర్గంకంటె నూటికి 25 వంతులు అధికంగా ఉంది

అట్లాంటిక్ సంధి మాదిరిగా పసిఫిక్ తీర దేశాలుకూడా ఒక సంధి చేసుకోడానికి సంప్రతింపులు జరుపుతున్నాయి అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, న్యూగినీ దేశాలు ముఖ్యంగా చేరతాయి ఇవిగాక మెక్సికో, మధ్య అమెరికా దేశాలు, దక్షిణ అమెరికా దేశాలు కూడా చేరవచ్చునని కొందరు సూచిస్తున్నారు

అమెరికా దేశాలలో ఏదేశంపైనైనా అన్యఖండాలు దాడిచేస్తే మిగతా అమెరికా దేశాలన్నీ, అనగా ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా ఖండాలలోని దేశాలన్నీ దాడును అరికట్టడానికి ఏకమై సహాయపడాలని విధించే పాన్-అమెరికన్ ఒడంబడిక ఒకటి అమలులో ఉంది ఈ రీతిగా కమ్యూనిస్టు దాడుల నరికట్టడానికిగాను అమెరికా కెనడాదేశాలు రెండు రంగాలలో ఇప్పటికే సిద్ధమే, మూడోరంగంలో సిద్ధమవుతున్నాయి అమెరికా కెనడాలు కూడా సంఘాలలో ప్రధాన సభ్యులుగా ఉన్నందువల్ల పశ్చిమయూరప్‌లోగాని, అమెరికా ఖండాలలోగాని పసిఫిక్‌లోని బ్రిటిష్ అమెరికన్ పాలనగానికి చెందిన దీవులలోగాని ఏదేశం దురాక్రమణ జరిగినా ప్రపంచంలోని సగం దేశాలు కత్తి కట్టగలవన్న మాట

ద్వితీయప్రపంచ సంగ్రామంలో జర్మనీ జపాన్ ఇటలీ దేశాలపై యుద్ధం ప్రకటించి మిత్రరాజ్యకూటమిగా చేరిన రాజ్యాలన్నీ శాన్‌ఫ్రాన్సిస్కోలో 1945 ఏప్రెల్‌లో సమావేశమై ఐక్యరాజ్యసమితికి పునాది వేశాయి కాని అప్పటికే అమెరికన్ రష్యన్ వైమనస్యం స్పష్టంగా కనిపిస్తూ వచ్చాయి అమెరికన్ నౌకాదళం జపాన్‌పై విజృంభించే సమయంలో, అమెరికాకు విజయం తప్పదని గ్రహించిన రష్యా వెంటనే జపాన్‌పై యుద్ధం ప్రకటించింది రష్యా యుద్ధం ప్రకటించిన వారంరోజుల్లోనే రష్యా మంచూరియాలో ప్రవేశించి అత్యధిక భాగం ఆక్రమించింది రష్యా ఇంకా ముందుకు పోకుండానే యుద్ధం విరమింపచేయాలనే ఉద్దేశంతో అమెరికా రెండు జపాన్ నగరాలను ఏటంబాంబులతో ధ్వంసంచేసివేసింది వెంటనే జపాన్ లొంగిపోయింది రష్యన్ అమెరికన్ సైన్యాలు మంచూరియా, కొరియా దేశాల ఆక్రమణలో పోటీ చేసి ఒకరికంటె మరొకరు వేగంగా సైన్యాలు నడిపారు

బెర్లిన్ నగరాన్ని రష్యా ఆక్రమించినా బ్రిటిషు, అమెరికన్, ఫ్రెంచి సైన్యాలుకూడా బెర్లిన్ ఆక్రమణలో పాలు తీసుకోవచ్చని రష్యా అనుమతించింది

ఇప్పుడు బెర్లిన్‌నుంచి ఆ సైన్యాలను వెళ్ళగొట్టాలని రష్యా యత్నం తూర్పు యూరప్ దేశాలలో యుద్ధానంతరం అరాచకాన్ని ఆధారంగా తీసుకుని క్రమక్రమంగా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని నెలకొల్పింది

ఐక్యరాజ్యసమితికి పునాది పడేనప్పుడే అమెరికా బ్రిటన్‌లకూ, రష్యాకూ మధ్య తగాదాలు అధికంగా ఉన్నాయి ఇంతవరకూ ఐక్యరాజ్య సమితి ఏదేశంలోనూ శాంతిని సాధించలేకపోయిందంటే రష్యా, అమెరికాల విరోధమే ముఖ్యకారణం

ఐక్యరాజ్య సమితి ఇంతవరకూ సాధించినది ఒక్కటి మాత్రమే ఉన్నది సమితిలో చేరిన వివిధ దేశాల్ని తమతమ వర్గాల్లో చేర్చుకోడానికి రష్యా, అమెరికాలు ప్రచారం చేసుకోడానికి మాత్రమే ఉపయోగపడింది ఈ నాటికి ఐక్యరాజ్య సమితి భగ్నమయిందని చెప్పడం పొరపాటవుతుంది రష్యా అమెరికాలు ఐక్యరాజ్య సమితి ఏ ప్రయోజనం నిమిత్తం వినియోగించుకోడానికి యత్నించాయో అది ఇప్పుడు నెరవేరింది కొన్ని ఆసియాదేశాలు, ఆఫ్రికా దేశాలు, యూరప్‌లో స్విట్జర్లండు స్వీడన్ దేశాలూ తప్ప మిగతవన్నీ క్రమక్రమంగా ఇటో అటో చేరడం నిశ్చయమైపోయింది ఐక్యరాజ్యసమితి శాంతిని సాధిస్తుందని చిన్నచిన్న దేశాలు ఆశించినట్లయితే అవి భ్రమలోపడినా యన్నమాట

ఇప్పుడీ ఉభయవర్గాలు తృతీయ ప్రపంచ సంగ్రామానికి సిద్ధమవుతున్నాయి

ఈ ప్రపంచ రాజకీయ తంత్రాలలో భారత దేశం స్థితేమిటి?

రష్యా క్రమక్రమంగా కమ్యూనిజం ప్రచారం ద్వారా, కమ్యూనిస్టు పార్టీలకు సలహా ఇచ్చి ఆసియా దేశాల్లో వ్యాపిస్తోంది తూర్పుఆసియా అంతటా అరాచకం ప్రబలింది

అరబ్ రాజ్య ప్రపంచంలో బ్రిటన్ కుతంత్రాలవల్ల సఖ్యత అసంభవమయింది అక్కడి పెట్రోల్ బ్రిటన్ అమెరికాలు దోచుకుంటూనే ఉన్నాయి కాని అరబ్ ఇస్లాం జాతీయమత తత్వం అక్కడి ప్రజల్లో బలంగా ఉన్నంతకాలం కమ్యూనిజం వ్యాప్తి చెందే అవకాశం లేదు ఇజ్రాయల్ మైత్రిని రష్యా అమెరికాలలో ఏ దేశం సాధించగలదో ఆ దేశం పరపతే ఈ మధ్యఆసియా దేశాల్లో స్థిరపడుతుంది

చీనా, బర్మా, మొ॥ దేశాల్లో కమ్యూనిస్టులు జాతీయ ప్రభుత్వాల బలాల్ని సన్నగిల చేయగలిగాయి ఇండోనీషియాలో డచివారు వాస్తవంగా అధికారాన్ని రిపబ్లికన్లకి ఒప్పచెప్పక తప్పని పరిస్థితి వచ్చిందని కొంత తలుస్తున్నారు ఆంగ్లో-అమెరికన్ వర్గదేశాలు ఇంక ఆసియా దేశాల్ని విడిచిపోతున్నాయని కొందరు భావిస్తున్నారు విడిచిపోవడం అంటే ఈ దేశాల్లో జాతీయవాదులకే కమ్యూనిస్టులకే సంఘర్షణ తప్పదని వారికి తెలుసును భారతదేశంవంటి బలమైన జాతీయ ప్రభుత్వాలు కమ్యూనిజాన్ని అరికట్టగలవు కాని మట్టూ కమ్యూనిస్టు ప్రభుత్వాలుండగా పరిస్థితి ఏ రీతిగా ఉంటుందో ఇప్పుడు చెప్పడం కష్టం ఏమైనా భారతదేశంవంటివి ఆంగ్లో అమెరికన్ దేశాలతో దేశరక్షణ కార్యక్రమాల్లో సహకరించడం కష్టం సహకరించడానికి అంగీకరించినట్లయితే, రష్యా అమెరికాల మధ్య యుద్ధం ప్రారంభమైన వెంటనే పోరాటు కమ్యూనిస్టు దండయాత్రకు గురికావడం తథ్యం

ఆసియాదేశాల్లో కమ్యూనిజాన్ని అరికట్టగల ఆశ అమెరికాకు అంతరించినట్లుంది అందువల్ల భారతదేశంతో వ్యవహారాల్లో తమ వర్తకానికి మాత్రమే శ్రద్ధ చూపుతున్నది ఆర్థికాభివృద్ధికి శ్రద్ధ వహించడంలేదు బ్రిటన్ మాత్రం మలయాను విడిచిపెట్టలేకనూ, ఆస్ట్రేలియా స్వదేశరక్షణ తాపత్రయంతోనూ ఇంకా భారతదేశం, పాకిస్తాన్, సింహళాలను కామన్వెల్తు దేశరక్షణ అనే బంధంలో చేర్చాలని యత్నిస్తున్నాయి ఈ ఉద్దేశంతో కామన్వెల్తు దేశాలలో కమ్యూనిస్టు పరిస్థితినిగురించీ, భారతదేశం భవిష్యత్తుగురించీ చర్చించే మిషతో కామన్వెల్తు ప్రధానుల సమావేశం జరపాలని యత్నిస్తున్నాయి

ఈ సమావేశం బహుశా కెనడా ముఖ్యపట్టణమైన ఒటావాలో జరుగుతుందని కొందరు చెప్తున్నారు

అమెరికాకు వ్యాపార దృష్టి తప్ప యేదీ భారతదేశంగురించి ఇతర పరమార్థం లేదని స్పష్టంగా తెలుస్తూనే ఉంది తమదేశంలో నిరుద్యోగసమస్యను నివారించుకోడానికి ఆసియా దేశాలకు విజ్ఞానశాస్త్రనిపుణుల్ని, పెట్టుబడిదారుల్ని పంపడానికి సిద్ధమౌతున్నదే కాని, ఆదేశాల ఆర్థికాభివృద్ధి కట్టి ఆలోచన చెయ్యడంలేదు భారతదేశంలో కావలసిన యంత్రపరికరాల్ని సప్లై చెయ్యడం లేదు ఉపయోగకరమైన వస్తువులు పది ఇస్తే అనవసర విలాసవస్తువులు నూరు కూడా తీసుకోవాలని నిర్బంధిస్తోంది పశ్చిమ యూరప్ దేశాల్లో జాతీయార్థిక పరిశ్రమాభివృద్ధికి తోడ్పడానికి కోట్లకొద్దీ డాలర్లు వెచ్చించి ఆ దేశాల మైత్రిని సంపాదించింది రష్యాతో యుద్ధానికి చక్కని రణరంగాలు సంపాదించింది ఇప్పటి అట్లాంటిక్ సంధికి పునాది ద్వితీయ ప్రపంచసంగ్రామం సమాప్తమైన వెంటనే ప్రారంభమయింది ఆరంభంలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంక్రింద ఆర్థిక పునరావాస కార్యక్రమం నడిపింది ఆ పునరావాస కార్యక్రమం ఐక్యరాజ్యసమితిఆధ్వర్యంక్రింద నడిచినా, సమితిసభ్యులైన ఆసియా దేశాల్ని నిరాదరణ చేసింది పునరావాసానికి నిర్ణయించబడిన ధనంలో చాలాభాగం పశ్చిమ యూరప్ దేశాల్లోనే ధారపోసింది అమెరికా తన వ్యాపారాన్ని సాగించడానికి ఐక్యరాజ్యసమితిని పరికరంగా వినియోగించుకున్నదని అప్పుడు రష్యా నిందించింది ఆ కార్యక్రమం [illegible] ముగిసిపోగానే స్వయంగా ఆ దేశాలకు ఆర్థిక సహాయమిచ్చి, వానిని బలపరిచి రష్యాపై యుద్ధానికి వానిని రణరంగాలు చెయ్యాలనే ఉద్దేశంతోనే మార్షల్ ప్రణాళిక ప్రారంభించబడింది అది ఫలించి ఈనాడు అట్లాంటిక్ సంధిగా పరిణమించింది అమెరికా తన ఉద్దేశ్యాల్ని అప్పుడు బహిరంగపరచలేదు ఇప్పుడు బహిరంగపరిచింది

అమెరికా పశ్చిమ యూరప్ దేశాలను తయారుచేస్తున్నందువల్ల దానికి ప్రతిగా రష్యా తూర్పు యూరప్ దేశాల్లో కమ్యూనిజం వ్యాపింపచేసి ఆ దేశాలను తన వైపున దుర్గాలుగా నిర్మించడం ఆరంభించింది తత్ఫలితంగా అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ (కమింటర్న్) స్థానే అంతర్జాతీయ కమ్యూనిస్టు సమాచారం (కొమిన్ఫారమ్), తూర్పు యూరప్ ఆర్థిక సలహాసంఘం (ఈస్టర్న్ యూరోపియన్ ఎకనామిక్ కౌన్సిల్) వెలిశాయి

ఈ ఉభయవర్గాల యత్నాలు ఆసియాదేశాల్లో అంతర్యుద్ధాలు తెచ్చిపెట్టాయి గ్రీస్, చీనా దేశాల్లో అంతర్యుద్ధాలు ఒకవైపున రష్యా ప్రేరేపణపై కమ్యూనిస్టులకీ, మరొక పక్షన అమెరికా ఆర్థికసహాయంతో జాతీయవాదులకీ మధ్య చెలరేగినాయి దేశహితంతో నిమిత్తంలేని వ్యాపారం అరాచకాన్ని ఆధారంగా తీసుకున్న కమ్యూనిజంతో పోటీ వెయ్యలేకపోయింది అరాచకాన్ని ఆర్థికబలంతో నివారించగలిగిన మార్షల్ ప్రణాళిక పశ్చిమయూరప్ దేశాల్లో కమ్యూనిజాన్ని ఇంతవరకూ అరికట్టగలిగింది అయితే అట్లాంటిక్ సంధి దృష్ట్యా రష్యా పశ్చిమయూరప్ దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలకి ఎటువంటి కార్యక్రమం ఇస్తుందో ఇంక చూడాలి మాలటావ్ ముఖ్యకర్తవ్యం ప్రస్తుతం ఇదే కావచ్చును

అట్లాంటిక్ సంధి పశ్చిమయూరప్ దేశాలకు ఎంతవరకూ ఉపకరించగలదో ఇప్పుడు తెలియడం కష్టం దురాక్రమణను ప్రతిఘటించడానికి మాత్రమే ఈ సంధి ఉపయోగపడుతుంది ఆయా దేశాలలో కమ్యూనిస్టు పార్టీలే అరాచకం తెచ్చి తిరుగుబాటు చేసినట్లయితే అది దురాక్రమణగానూ దండయాత్రగానూ పరిగణింపబోరు పొరుగుదేశాలనుంచి కమ్యూనిస్టు బలాలు దాడిచేసి వచ్చి, స్థానిక కమ్యూనిస్టు పార్టీకి సహాయపడినప్పుడు మాత్రమే ఆదేశ ప్రభుత్వానికి ఇతర అట్లాంటిక్ దేశాలు సహాయపడతాయి ద్వితీయసంగ్రామం సమాప్తమకాగానే రష్యా ఇంతవరకూ ఏదేశంపైనా దాడి జరపలేదు స్థానిక విప్లవాల ద్వారానే, రహస్యంగా రష్యా సలహాపైనైనప్పటికీ, కమ్యూనిస్టులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు

ఇప్పటికి స్విట్జర్లెండ్, స్వీడన్ దేశాలుతప్ప ఇతర యూరప్ దేశాలన్నీ ఉభయపక్షాలలో ఏదో ఒక పక్షంలో చేరిపోయినాయి ఈ దేశాలన్నీ ఆయుధసమీకరణలో నిమగ్నమవుతున్నాయి రష్యా అమెరికాలు బలసమీకరణకు యూరప్‌పైన మాత్రమే ఇప్పటికి దృష్టిని కేంద్రీకరించాయి దీనితో ఉభయవర్గాలమధ్యనూ సఖ్యతావకాశం పూర్తిగా అంతరించింది ఐక్యరాజ్యసమితి నిర్జీవసంస్థగా లీగ్ ఆఫ్ నేషన్స్ దారినే పడిపోయినట్లు స్పష్టమైపోయింది

రామపాదసాగర్ ప్రాజెక్ట్

(6 వ పేజీ తరువాయి)

ఉంటుంది ఈ విధంగా చెయ్యడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించే సూచనలు కానవస్తున్నాయి

కేంద్రమంత్రివర్గం చేసిన ఈ క్రింది నిర్ణయాన్ని బట్టి ఈ విధంగా సహాయం చెయ్యడానికి అంగీకరించినట్లు తెలుస్తోంది

భారత ప్రభుత్వం మంజూరు చేసినప్పుడు

"మద్రాసుమంత్రికి, హైదరాబాదుకు అప్పుడు ప్రధానిగా ఉన్న సర్ మిర్జాఇస్మాయిల్ గారికి మధ్య జరిగిన ఒడంబడికపై అధికార రీత్యా మంజూరు జరగనందువల్ల రామపాద సాగరంపైన పని నిలిచిపోయిం దని ప్రధాన మంత్రి మంత్రివర్గానికి తెలియచేశారు ఆ ఒడంబడిక రెండు ప్రభుత్వాలున్నూ అంగీకరించ బడినందువల్లనూ, సంతకాలుకూడా చేయ బడినందువల్లనూ, దానిని అమలు జరిపే బాధ్యత ఉభయులకూ ఉన్నది ఇప్పుడా ప్రాజెక్టును నిలిపివేయవలసిన అగత్యం లేదు

"మంత్రివర్గం ప్రధానమంత్రిగారు చెప్పిన వాదాన్ని అంగీకరిస్తూ, ఆ స్కీమును అమలు జరుపుటకు ప్రాజెక్టులు, గనులు, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి అంటనే చర్యలు తీసుకోవలెను"

ఇప్పుడు

కాని ఇప్పుడు ప్రశ్న తిరిగి మొదటి కొచ్చింది ద్రవ్యపరిస్థితి (ధరల పెరుగుదల, చలామణి పెరుగుదల-లేక ఇన్‌ఫ్లేషన్) విషమించు చున్నందువల్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల దృష్ట్యా మొదటి కొచ్చింది

రామపాదసాగరం ప్రాజెక్టువలన ప్రజలకు ఫలితం కలిగేది ప్రాజెక్టునిర్మాణం పూర్తి అయిన 17 సంవత్సరాల తర్వాతనే మొదటి 12 సంవత్సరాలు ఇన్‌ఫ్లేషన్ పరిస్థితే ఉంటుంది ఎందువల్లనంటే ఇంతకాలం ఉత్పత్తి ఏమీ జరగదు ఇన్‌ఫ్లేషన్ నిరోధించే లక్షణంకొంత మాత్రమే ఆరంభసంవత్సరాలలో కనిపిస్తుంది అది అమెరికన్లు తమ యంత్రాల్ని నిపుణుల్ని దిగుమతి చేసి ప్రతిఫలంగా వారిదేశం తీసుకుపోయే కోట్లకొద్దీ ధనం మన చేతులలో తగ్గిపోవడమే అయితే ఇన్‌ఫ్లేషన్ నిరోధించే ఆర్తులలో బహువిధప్రయోజన కార్యాలైన ప్రాజెక్టుల్ని మాన వలసి వస్తున్నది

ఎందువల్ల నంటే, దేశం ఆర్థికహైన్యతను నివారించి ఆర్థికసమస్యలన్నిటినీ పరిష్కరించడానికి దీర్ఘకాలిక కార్యక్రమాలైన బహుకార్య నిమిత్తాలైన ప్రాజెక్టులే సాధనాలన్ని వారు క్రమముగా గ్రహిస్తున్నట్లుంది మనకు ఋణాలు ఇప్పించాలంటే భారత ప్రభుత్వం నిరాకరించ లేదు అంతగా అయితే పని మెల్లిగా సాగనివ్వమని మనకు వారు సలహా ఇవ్వవచ్చును ఇటువంటి పెద్ద ప్రాజెక్టుల్ని నిర్మించడానికి అప్పుడే చాలాసార్లు మాట ఇచ్చి ఉన్నారు ఇప్పుడు వెనుతిరగలేరు ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ఋణాలు తెచ్చుకోవడంలో వారి సహాయం తప్పక ఉంటుందని మనం ఆశించ వచ్చును

ఋణాలు

మార్కెట్‌లో ఎంత ఋణం తీసుకోగలమో లెక్కగట్టేముందు ప్రభుత్వం ఇంతంత పెద్ద ధనమొత్తాల్ని ఈ ప్రాజెక్టుపై ఖర్చుపెట్టడంవల్ల ద్రవ్యవ్యాపారంలో ఎటువంటి పరిస్థితులు ఏర్పడతాయో మనం గమనించాలి విదేశాలనుంచి దిగుమతి చేసుకొనే యంత్రాలకి, నిపుణులకి ఖర్చుపెట్టగా, కంట్రాక్టర్లు ప్రాజెక్టునిమిత్తం విదేశాల్లో ఖర్చుపెట్టేది పోగా మిగతా ధనమంతా మన దేశంలో ఖర్చుపెట్టాలి దీనివల్ల మనదేశంలో వివిధతరగతులవారు భాగ్యవంతులౌతారు భారత దేశంలోని కంట్రాక్టర్లు తమ ఆదాయాలను పెట్టుబడి పెట్టాలి

యుద్ధకాలంలో ప్రభుత్వం ఋణంచేసి కోట్లకొద్దీ రూపాయిలు, తత్పూర్వం ప్రజలు ఆర్జనలో నిలవచేసికొన్న ధనం కాదు. యుద్ధ కార్యాల నిమిత్తం ప్రభుత్వం అపారధనాన్ని వెచ్చించినప్పుడు ప్రజలుగుప్పిన అప్పైన కోట్ల కట్టలనే ఋణంగా తీసుకున్నారు ప్రభుత్వం ఖర్చు పెట్టే ధనం దేశానికి లోపం కాదు అది ప్రజల చేతికే చేరుతూ ఉంటుంది పన్నుల ద్వారా విధించి అవసరమైతే శాసనసహాయంతో ప్రజలు ధనం ఖర్చుపెట్టకుండా నిర్బంధ పొదుపు చేసి ఋణరూపంలో కొంత భాగాన్ని తిరిగి ప్రభుత్వం తెచ్చుకుని ఖర్చుపెట్టుకో వచ్చును ఈ రీతిగా ధనాన్ని తిప్పవచ్చును

రామపాదసాగర బాండ్లు

యుద్ధకాలపు బాండ్లు దొరసపడదు ధ్వంసం చేసేవి కాని రామపాదసాగరనిర్మాణానికి బాండ్లు ఇస్తే అవి కొంతకాలానికి వాస్తవంగా ఫలితాన్ని చేస్తేవిగా ఉంటాయి సంపద్వృద్ధికర మైనవి కాగలవు మద్యనిషేధంనిమిత్తం రు 17 కోట్లు కొలదన్ని కూడా ఆర్థికంగా నిలబడిన రాష్ట్రం, ఆపాటి ధనాన్ని పన్నురూపంగా కాకుండా ఋణాలుగా తీసుకోవడం పెద్ద నష్ట మేమీ కాదు

ప్రతిఫలం

ఇంత పెద్ద ఖర్చుభారాన్ని ఈ రాష్ట్రం భరించగలదో లేదో, ఈ ప్రాజెక్టువల్ల ముముందు రాబోయే రెవిన్యూపైన ఆధారపడి ఉంటుంది స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఈ ప్రాజెక్టువల్ల రాగల రెవిన్యూ ఆదాయపు అంచనాలు తయారు చేసారు అవి రెవిన్యూ బోర్డువద్ద ఉన్నాయి ఈ అంచనాలలో ముఖ్యమైన విశేషాలు

1 ప్రాజెక్టువల్ల లబ్ధి పొందే ఎగువప్రాంతాల్లో మెట్టభూమికి నీటి సుంకం రు 12-8-0 చొ॥ విధించడానికి ప్రతిపాదించబడింది

2 ఈ ప్రాంతంలో పల్లపు భూముల్ని మొదటి తరగతివానిగా ఎంచి నీటి సుంకం రు 9 చొ॥ హెచ్చిస్తారు

3 ఎగువ ప్రాంతంలో కొత్తగా రెండోపంట పండించే భూములపైనా, ఇదివరకె రెండోపంట పండిస్తున్న డెల్టా భూములపైనా నీటి సుంకం రు 6-4-0 చొ॥ విధిస్తారు

4 పంట సాగుకి ఇతర ప్రాంతాలకంటె ముందుగానూ స్థిరంగానూ నీటిని సప్లయిచేసుకొనే గోదావరి, కృష్ణాడెల్టా భూముల్లో ఒక పంట మాత్రమే పండించేవానికి ఇప్పుడున్న రు 6-4-0 కాక అదనంగా రు 6-4-0 నీటి సుంకం విధిస్తారు

5 గోదావరి డెల్టాలో రెండో పంట పండించే ప్రాంతాలలో స్థిరంగా నీరు సప్లయి అవుతుంది కొబట్టి ఇప్పుడు చెల్లిస్తున్న రు 8-2-0 చొ॥ కాక అదనంగా రు 3-2-0 చొ॥ చెల్లించవలసిఉంటుంది

6 ప్రాజెక్టు రెండు కొలువలవల్లనూ ఇరిగేషన్‌లోకి వచ్చే ఎగువప్రాంతభూముల్లో ఆరంభంలో పల్లపుభూము లక్ష ఎకరానికి రు 100 చొ॥ మెట్టభూములకు ఎకరానికి రు 150 చొ॥ కట్టవలసి ఉంటుంది గుంటూరు కాలువవల్ల ఇరిగేషన్‌లోకి వచ్చే ప్రాంతంలో మెట్ట భూములకు ఎకరానికి రు 100 చొ॥ పల్లపు భూములకు రు 50 చొ॥ చెల్లించవలసిఉంటుంది

7 కృష్ణాగోదావరి డెల్టా భూముల్లో కొత్తగా రెండో పంట పండించడానికి వీలయ్యే భూములకు ఎకరానికి రు 50 చొ॥ చెల్లించవలసిఉంటుంది ఈరీతిగానే గోదావరి డెల్టాలో రెండేసి సంవత్సరాలకి, మూడేసి సంవత్సరాలకి ఒకసారి రెండోపంట పండించే భూములకికూడా చెల్లించవలసిఉంటుంది

ప్రాజెక్టు నిర్మాణం పూర్తిఅయిన 17 సంవత్సరాలకి అభివృద్ధి వీలవుతుం దని భావించి పై అంచనాల ప్రకారం ఆయవ్యయాలు లెక్కవేశారు.

ఇదే రీతిగా ప్రాజెక్టునిర్మాణం పూర్తి అయిన 17 సంవత్సరాలకి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చెయ్యడానికి వీలవుతుం దని భావించుకుని విద్యుచ్ఛక్తి శాఖ ఛీఫ్ ఇంజనీరు అంచనాలు వేసి కిలోవాట్‌కు రు 60 చొ॥ మొత్తం విద్యుచ్ఛక్తి శక్తికింతనీ ప్రభుత్వ పట్టికలలో కనుపరచ్చు న్నారు

సామాన్యకడ్డీ నాటికి 3¼ చొ॥ బాకీలకు కట్టగా ప్రాజెక్టువల్ల 10 సంవత్సరాల తరవాత నాటికి 2¾% వంతునా, 17 సంవత్సరముల తరవాత నాటికి 3 46 వంతునా ప్రతిఫలం వస్తుం దని అంచనా వెయ్యబడింది

స్పెషల్ ఆఫీసర్ ప్రతిపాదించిన నీటి సుంకాలు చాలా భారవంతమైనవి ఇతరత్రా అనవసరాన్ని బట్టి, రైతులు క్రొత్తగా రెండు పంటలు పండించగల భూముల్ని ఎకరానికి రు 18-12-0 చొ॥ క్రొత్తగా రెండో పంట వెయ్యగల భూముల్లో ఎకరానికి రు 6-4-0 అదనంగా చెల్లించడానికి అంగీకరిస్తారా అనేది సందేహాంగా ఉంది నీటి సప్లయి త్వరగానూ స్థిరంగానూ ఇస్తున్నారని చెప్పి గోదావరి కృష్ణాడెల్టాలలో ఒక పంట వేసే భూములకు ఎకరానికి రు 6-4-0 అదనంగా (ప్రస్తుతం చెల్లిస్తున్నది రు 6-4-0 చొ॥) చెల్లించమని నిర్బంధించడం కష్టం విద్యుచ్ఛక్తి చేరవరకు తీగలు వెయ్యడం ఖర్చు అధికంగా ఉన్న ఈ రోజుల్లో, రామపాదసాగరప్రాజెక్టువల్ల విద్యుచ్ఛక్తి అపారంగా సరఫరా చెయ్యడానికి వీలున్నప్పటికీ కిలోవాట్‌కు రు 60 చొ॥ చెల్లించమంటే పరిశ్రమలవారు అంగీకరిస్తారో లేదో సందేహం

అయితే రెవిన్యూ అంచనాలు వేసేటప్పుడు మనం విధించబోయే రేట్లపైనే ఆధారం పడకూడదు పెట్టూరు ప్రాజెక్టుకింద ఎకరానికి రు 5 చొ॥ విధిస్తున్నాంకాని ఈ రోజుల్లో నిజానికి అధికంగా విధించడం న్యాయం ప్రభుత్వం విధించకుండా విడిచిపెట్టేది ధనం ప్రజలవద్దనే ఉండిపోతుంది ప్రభుత్వం ఉదార బుద్ధివల్లనైతేనేం దుర్బలంవల్లనైతేనేం వనరుల్ని పూర్తిగా చెయ్యలేక పోయినంతమాత్రాన ప్రాజెక్టు ఫలితం లేనిదని చెప్పడం తప్పు రెండు పంటలు పండుతున్న డెల్టాప్రాంతంలో భూములపైన ఎకరానికి రు 18-12-0 విధించినా అది చెప్పుకోవలసినంత భారం కాదు చలామణి పెరిగిపోయి ధనంవిలువ తగ్గిపోయినందువల్ల ప్రాజెక్టు నిర్మాణం ఖర్చు ఇంతగా అధికమౌతే సరయిందే గాని, తరవాత ఆ భారం తగ్గిపోతుంది డిప్యూటీ కలెక్టర్ సూచించిన రేట్ల ప్రకారం ప్రభుత్వం వసూలు చేయ్యడం వీలుకాకపోవచ్చునుగాని వచ్చే ప్రతిఫలాన్ని బట్టి చూస్తే ఇరిగేషన్ నిమిత్తం ఇది అధికం అనుకోవానికి వీలేదు

అందువల్ల ఈ అంచనాలనుబట్టి ముందు నిర్ణయాలు చేసుకోవడం న్యాయ మైనదే రెవిన్యూబోర్డు అంచనాలనుగురించి ఏమి చెప్తుందో ఇంకా చూడాలి

రెవిన్యూ

డిప్యూటీ కలెక్టర్ అంచనాల ప్రకారం రెవిన్యూ వివరాలు గమనించదగినవి

కొత్తగా సాగులోకి తెచ్చి రెండు పంటలు పండించే భూములవల్ల రు 1,76,60,000 కృష్ణా గోదావరీ డెల్టాలలో కొత్తగా రెండో పంట వేసినందువల్లనూ, గోదావరిడెల్టాలో రెండో పంటకు స్థిరంగా నీరు సప్లైచేసినందువల్లనూ వచ్చే ఆదాయం రు 98,28,000 కొల్లేరుపరన్ను ప్రాంతంలో భూముల్ని కొత్తగా సాగుతెచ్చి నందువల్ల వచ్చే ఆదాయం రు 9,30,000 కృష్ణాగోదావరిడెల్టాలలో మొదటిపంటకు అదనంగా విధించే నీటిసుంకంవల్ల రు 1,12,53,000 విద్యుచ్ఛక్తి సరఫరావల్ల రు 90 లక్షలు గోదావరిలో పడవల ప్రయాణానికి వీలవుతుందికొబట్టి తద్వారా వచ్చే ఆదాయం, చేపలు పట్టకోవడం వల్ల వచ్చే ఆదాయం రు 120,000 పోరంబోకు భూములు అమ్మినందువల్లనూ రైతులవద్ద ఆరంభంలో వసూలుచేసేదానివల్ల వచ్చే ఆదాయం రు 84,35,000 మొత్తం రు 5 కోట్ల 65 లక్షల 26 వేలు

ఇందులో వసూలు ఛార్జీలకి రు 8 లక్షల 87 వేలు, ఇరిగేషన్ అజమాయిషీ ఖర్చులు రు 28 లక్షలు, మొత్తం రు 36 లక్షల 87 వేలు మినహాయించగా నికరాదాయం రు 5 కోట్ల 28 లక్షల 39 వేలు

ప్రాజెక్టు పూర్తిఅయిన పదిసంవత్సరాల అనంతరం మొత్తం ఖర్చులు వడ్డీతోసహా రు 157 కోట్ల 45 లక్షలు, 17 సంవత్సరాల తరవాత రు 152 కోట్ల 79½ లక్షలు అవుతుంది

నికరాదాయం పదిసంవత్సరాల అనంతరం రు 4,32,98 వేలు 17 సంవత్సరాల అనంతరం రు 52,839 వేలు

అంటే పదిసంవత్సరాల అనంతరం ఖర్చుపైన ఆదాయం 2 75%, 17 సంవత్సరాల అనంతరం 3 46%

ప్రయోజనాలు

రామపాదసాగర ప్రాజెక్టువల్ల మొత్తం 25 లక్షల ఎకరాల భూమి (పాత డెల్టాలలో రెండో పంటకిందికి వచ్చేదికూడా కలిపి) సాగులోకి రాగలదని అంచనా వేశారు ఇప్పుడున్న డెల్టా ప్రాంతంలో సకాలానికి స్థిరంగా నీరు ఇవ్వడానికి వీలవుతుంది


కనీసం లక్షన్నర కిలోవాట్ల విద్యుచ్ఛక్తి పరిశ్రమల అభివృద్ధి కెంతైనా సరఫరా చెయ్యవచ్చును

విశాఖపట్నం రేవునుంచి హైదరాబాద్, మధ్యపరగణాల వరకుపులనూ, రిజర్వాయర్ నుంచి, కుడివైపు పెద్దకాలువనుండా గుంటూరు నీరు మధ్యవరకూ పడవల ప్రయాణానికి సదుపాయం ఏర్పడుతుంది


సాలీనా రు 30 కోట్లు విలువగల 10 లక్షల టన్నుల బియ్యం పండుతుంది దీనితో మన ఆహారకొరత పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుంది పాతిక సంవత్సరాల్లో సర్కారు జిల్లాల పారిశ్రామిక వ్యావసాయిక పరిస్థితి పోల్చలేనంతగా మారిపోతుంది

రామపాదసాగరం వల్ల ఇతర ప్రయోజనాల్ని ఇప్పటికే పదేపదే చెప్పనక్కరలేదు అన్నీ అనుకున్నట్లు జరిగితే పెట్టుబడిపైన ప్రాజెక్టులు పూర్తి అయిన 15 సంవత్సరాలకి ఆదాయం నికరంగా వస్తుంది

ఈ ప్రాజెక్టు సర్వవిధాలా ప్రయోజనకరమైనదనడంలో సందేహం లేదు



కాళ్లులేనివాళ్లు మోటారు కారు [illegible] చక్రాలకుర్చీలో [illegible], ఇతరుల సహాయం లేకుండా [illegible] కారులో చేరవచ్చును.




బంగాళాదుంపల కోతలయంత్రం. [illegible]



[illegible] పిల్లల తోపుడుబండి [illegible]


వింతలు విశేషాలు



కొత్తరకం స్ప్రేయింగ్ యంత్రం. [illegible] గంటకు [illegible] వేగంగల తుపానుగాలివంటి [illegible] కల్పించ[illegible] నవి[illegible].



[illegible] ప్రధాని సంగీతసాహిత్య సమ్మేళనంలో డా. [illegible] సుందరం గారు [illegible] ప్రసంగిస్తున్న దృశ్యం.



[illegible] మద్రాసు ప్రధాని [illegible] శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం.

Regd. M. No. 4479

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press. 7, Thambu Chetty St., G. T. Madras.